# సమాచార యోగి
మాసపత్రిక

# SAMACHARA YOGI
**Telugu Monthly**

సంపుటి : 2 సంచిక : 10 అక్టోబర్ : 2025 వెల : రూ.25/-

Volume:2 Issue : 10 October: 2025 Cost : Rs. 25/-

ఎడిటర్ :
**డా॥ పోలోజు కృష్ణమాచారి**

సబ్‌ఎడిటర్ : **విష్ణుమూర్తి**

స్టాఫ్ రిపోర్టర్స్ :

**ఇ. కిరణ్ కుమార్**

**పి. సుధీర్ కుమార్**

డి.టి.పి. : **అప్పం శ్రీనివాస్**

**అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ :**

H.No. 6-3-1373, B-1373
NGO's Colony, Vanasthalipuram
Hyderabad - 500070
Cell : 9390222472

Edited,Printed, Published and Owned by:
**POLOJU KRISHNAMACHARY,**
Printed At : MANI RAGHAVA PRINTERS,
#A-20, VAMBAY COLONY,
HYDERGUDA, RAJENDRAGANAR,
RANGAREDDY TELANGANA,
PUBLISHED FROM: B-1373, NGOS
COLONY, VANASTHALIPURAM,
HAYATH NAGAR MAN DAL,
DISTRICT, RANGA REDDY
TELANGANA - 500070.
EDITOR : **POLOJU KRISHNAMACHARY,**
Ce11:9390222472,
pkrishnamachary1979@gmail.com
RNI TEL TEL NO.2024/89286


## లోపలి పేజీలలో..




యువతీ యువకుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే తమ లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి | 3





నక్సలైట్లతో సీజ్ ఫైర్ ఉండదు ఆయుధాలు వదిలితే వారిపై ఒక్క బుల్లెట్ కూడా పేలదు | 5






స్వదేశీ 4జీ నెట్వర్క్... బీఎస్ఎన్ఎల్ కొత్త అవతారం మోదీ | 7





గిన్నిస్ బుక్ లోకి మన బతుకమ్మ 63 అడుగుల ఎత్తు, 11 అడుగుల వెడల్పు | 10

**ఎడిటోరియల్**

# ప్రజాస్వామిక వెలుగుబాటలు

లార్డ్ రిప్పన్ (ఆధునిక భారతీయ స్థానిక ప్రభుత్వాల పితామహుడు) నుంచి భారత రాజ్యాంగ సభ (1946) వరకు, ప్రాచీన గ్రామీణ పంచాయతీ వ్యవస్థ పునరుద్ధరణకు ఉద్దేశించిన 40వ ఆదేశిక సూత్రం నుంచి 73, 74వ రాజ్యాంగ సవరణల దాకా స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ పరిణామ చరిత్ర స్ఫూర్తిదాయకమైనది. ప్రజాస్వామిక నాగరీకంలో ప్రజలను సుశిక్షితులను చేస్తున్న ప్రాథమిక పాఠశాల స్థానిక ఎన్నికల వ్యవస్థ. తెలంగాణ రాష్ట్రం మరోసారి ఈ ఎన్నికలకు సంసిద్ధమవుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలతో పాటు జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకూ రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పించడంతో ఈ స్థానిక ఎన్నికలు మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. తొలుత పాలనా వ్యవస్థలో, దరిమిలా రాజకీయ రంగంలో కొత్త యువ నాయకత్వం ప్రభవించేందుకు ఈ ప్రజాస్వామ్య పోరు దోహదం చేయనున్నది. సుదూర గతంలో ప్రతి గ్రామమూ ఒక గణతంత్ర రాజ్యంగా విలసిల్లుతుండేది. గ్రామస్తులు సమష్టిగా నిర్ణయాలు తీసుకునేవారు. స్థానిక పాలనకు బాధ్యత వహించే గ్రామ పెద్దలను 'గ్రామిక'లుగా కౌటిల్యుని 'అర్థశాస్త్రం' పేర్కొంది. రాచరికాలు ప్రబలి, సామ్రాజ్యాలు విస్తరిల్లిన తరువాత, ముఖ్యంగా బ్రిటిష్ వలసపాలనలో ఆ గ్రామీణ అధికార వికేంద్రీకరణ వ్యవస్థ పూర్తిగా ఛిద్రమైపోయింది. 1992లో 73, 74 రాజ్యాంగ సవరణలతో స్థానిక ప్రభుత్వాలకు వినూత్న ప్రజాస్వామిక స్వరూప స్వభావాలు సమకూరాయి. అణగారిన సామాజిక వర్గాల వారు రాజకీయ అధికారంలో భాగస్వాములు అయ్యారు. మరీ ముఖ్యంగా మహిళా సాధికారితకు ఇతోధిక దోహదం చేకూరింది. పలువురు మహిళలు పంచాయత్ సభ్యులుగా ప్రారంభమై శాసనసభ, పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావించి తీరాలి. 1997లో ఒడిషాలో ఒక ఆదివాసీ గ్రామ పంచాయత్ వార్డు సభ్యురాలుగా ఎన్నికైన ముర్మ ఆ రాష్ట్ర శాసనసభకు రెండుసార్లు ఎన్నికై ఆ తరువాత జార్ఖండ్ గవర్నర్‌గా పనిచేసి ఇప్పుడు భారత గణతంత్ర రాజ్య సార్వభౌమాధినేతగా ఉన్నారు. ఈ స్ఫూర్తిదాయక ఆదివాసీ విజయగాథ 73వ రాజ్యాంగ సవరణతోనే సుసాధ్యమయింది.

ఇదలా ఉంచితే ప్రభుత్వాలు ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవడం ఎంత ముఖ్యమో వాటి అమలులో చిత్తశుద్ధి పాటించడం అంతకంటే ముఖ్యం. గత సార్వత్రక, తదనంతర అసెంబ్లీ ఎన్నికలలో నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, ప్రజాస్వామ్య నైతిక సూత్రమైన ఓటు హక్కు లక్షలాది ప్రజలకు లేకుండా చేస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహూల్‌గాంధీ. ఆ విషయమై ఎన్నికల సంఘంకు వ్యతిరేకంగా పెద్ద పోరాటమే చేస్తున్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు ఎన్నికలలో పోటీ చేసేందుకు అనర్హులన్న నిబంధనను కొనసాగిండం ముదావహం. అయితే సర్పంచ్, ఇతర వార్డు సభ్యులను ఏకాభిప్రాయంతో ఎన్నుకోవడాన్ని నగదు బహుమానాలతో ప్రోత్సహించే పద్ధతికి స్వస్తి చెప్పితీరాలి. ఎందుకంటే అది ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలహీనపరుస్తుంది. 'ప్రతి గ్రామం స్వావలంబనతో తన వ్యవహారాలను తానే నడుపుకోగలగాలి. ప్రపంచం మొత్తం ప్రతి కూలమయినా తననుతాను సంరక్షించుకోగలగాలి' అని గాంధీజీ పంచాయత్ వ్యవస్థకు ఆశయ నిర్దేశం చేశారు. ఈ ఆశయ సాధనకు మన 11వ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం ఒక ఆచరణాత్మక మార్గాన్ని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామాలకు అభివృద్ధి సామర్థ్యం కలిగించడమే ఆ నిర్మాణాత్మక బాట. ఆధునికీకరణకు ప్రగతిశీల రాజకీయాలే ప్రాతిపదిక కావడమనేది స్వతంత్ర భారతదేశ చరిత్ర విశిష్టత. ఈ దృష్ట్యా దళితులు, గిరిజనులు, మహిళలు, వెనుకబడిన వర్గాల వారికి పాలనావ్యవస్థల్లోనూ రాజకీయ అధికారంలోనూ గణనీయమైన భాగస్వామ్యం కల్పించేందుకు దోహదం చేస్తూ ఈ స్థానిక ఎన్నికలు తెలంగాణ ఔన్నత్యానికి వెలుగు బాటలు వేయాలి.

**- ఎడిటర్**

# యువతీ యువకుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే తమ లక్ష్యం

## మల్లేపల్లి ఐటీఐ కేంద్రంలో రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీలను విర్చువల్ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి




తెలంగాణ లోని యువత తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవడానికి వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవడానికి ప్రణాళికలు చేసుకోవాలని ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు, నైపుణ్యత కలిగిన తకు ఉద్యోగ కపాలి అవకాశాల కల్పనతో పాటు విదేశాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను అందిచకోవటానికి సహాయకారిగా ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఎర్పాటు చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని ఐటిఐ లను అత్యధిక సాంకేతిక పరిణామలతో అడ్వాన్స్ డ్ టెక్నాలజీగా కేంద్రాలుగా మార్చిన నేపథ్యంలో మల్లేపల్లి ఐటిఐ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం నుండి ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏ ఐ టీ లను వర్చువల్ గా ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్న ప్రభాకర్, ప్రభుత్వం సలహాదారులు వి. నరేందర్ రెడ్డితో పాటు, కొంత మంది ప్రజాప్రతినిధుల తో పాటు ముఖ్యమంత్రి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపు దిద్దు కున్న మల్లేపల్లి లోని ఏ టి సి ని పరిశీలించారు. అనంతరం



ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నైపుణ్య పెంచుకోవటానికి ప్రభుత్వం అన్ని అవకాశాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకోవాలని యువత కు పిలుపునిచ్చారు.ఐ టీ సి ల్లో చదువుకొనే ప్రతి విద్యార్థి కి ప్రతి నెల ?:2000/-స్టైపండ్ అందిస్తాం అని వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ స్టైపిండ్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఇది ఖర్చు కాదు , భవిష్కత్తు పెట్టుంది. పని చేయాలను సంకల్పం కావాలి. ఉద్యోగావకాశాలు పాస్పోర్ట్ తదితర సర్వీసును అందించడానికి ప్రబుత్వంలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం. మీ భవిష్యుత్తుకు పునాధులు చేస్తాం. ఐ టీ సి లో శిక్షణ పొందిన తమ్ముల్లు, చెల్లమ్మ లకు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలి. 2047 తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడంతో మీ వంతు కృషి చేయాలి. యువతలో సాంకేతిక నైపుణ్యాన్ని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. రాష్ట్రంలో ఈ ఐ టీ ఐ లు 1956లో ప్రారంభమైన గత ప్రభుత్వం పట్టించు కోకపోవడం వల్లే ఈ స్థితి వచ్చిందని అన్నారు.

మారిన కాలానికి ఈ కేంద్రాలు ఏ మాత్రం సంబంధం లేకుండా పాత కాలపు ఓరియాడిలో నడిపాయి,వాటిని సమూలంగా మార్చి నేటి పరిస్థితులకు అనుగుణంగా నూతన విద్యా విధానం అందించాలన్న దృఢ సంకల్పం తో ముందుకు వెళ్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు డాక్టర్ మల్లు రవి గారు, ఎమ్మెల్యేలు, నగర మేయర్ విజయలక్ష్మి తో పాటు ఉన్నతాధి కారులు, టాటా టెక్నాలజీ ప్రతినిధులు,ఏటీసి విద్యార్థులు పాల్గొన్నారు. విదేశీ పర్యటన లో ఉన్న మంత్రి వివేక్ వీడియో కొంపరెన్స్ ద్వారా తన సందేశాన్ని వినిపించారు.

# పంచాయతీ కార్యదర్శులకు రూ.104 కోట్ల బకాయిల విడుదల

## మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్, : రాష్ట్రం లోని పంచాయతీ కార్యదర్శుల కు రావాల్సిన రూ.104కోట్ల పెండింగ్ బకాయిలను రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క తెలిపారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య చర్యలు, నీటి సరఫరా మోటార్ల మరమ్మతులకు, ఇతర పనులకు సొంతంగా ఖర్చు చేసినట్లు పంచాయతీ కార్య దర్శులు ఇటీవలే మంత్రి సీతక్క దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ప్రభుత్వం ఈ బకాయిలను విడుదల చేసిందని మంత్రి పేర్కొ న్నారు. రూ.104కోట్ల విడుదలతో పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ అయ్యాయని సీతక్క తెలిపారు.

**300 కోట్లయినా విడుదల చేస్తాం** : ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల్లో మంగళవారం రూ.300 కోట్లయినా విడుదల చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల సంఘం ప్రతినిధులు భట్టిని కలిశారు. దీనిపై స్పందించిన ఆయన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయిస్తామని చెప్పారు. అంతకుముందు సంఘం ప్రతినిధులు మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను కలిశారు.

# నక్సలైట్లతో సీజ్ ఫైర్ ఉండదు

- ఆయుధాలు వదిలితే వారిపై ఒక్క బుల్లెట్ కూడా పేలదు
- లొంగిపోతే మంచి ప్యాకేజీతో పునరావాసం
- గందరగోళం సృష్టించాలనే మావోయిస్టుల సీజ్ ఫైర్ లేఖ
- నక్సలిజాన్ని అర్థం చేసుకునేవరకు సమస్య తీరదు
- మావోయిస్టులకు సీపీఐ, సీపీఎం పార్టీల మద్దతు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా




మావోయిస్టులు సీజ్ ఫైర్ ప్రకటించారనే వార్తలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. మావోయిస్టులతో సీజై ఫైర్ చేసుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. చేశారు. 'నక్సల్ రహిత భారత్' పేరిట ని ర్వహించిన భారత్ మంథన్ 2025 కార్య క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గందరగోళం సృష్టించేందుకే ఇటీవల మావోయిస్టుల పేరుతో సీజ్ ఫైర్ కోరుతూ లేఖ విడుదలైందన్నారు. శాంతి కావాలను కునే వారు వెంటనే ఆయుధాలు వదిలి లొంగిపోవాలని, దానికి సీజ్ ఫైర్ అవసరం లేదని అన్నారు. ఇప్పటి వరకు జరిగిం దంతా పొరపాటేనని, లొంగిపోవడానికి కాల్పులు విరమించాలని మావోయిస్టులు కోరుతున్నట్లు ఒక లేఖ బయటకొచ్చింది. వారితో సీజై ఫైర్ జరగదు. లొంగిపోవాలను కుంటే... నేరుగా లొంగిపోండి. మీరు ఆయుధాలు వదిలేస్తే మీపై పోలీసులు ఒక్క తూటా కూడా కాల్చరు' అని మావోయిస్టులకు అమిత్ షా స్పష్టంచేశారు. లొంగిపోయిన వారికి మంచి లాభదాయక మైన రిహాబిలేషన్ పాలసీతో సమాజంలోకి ఆహ్వానిస్తామని తెలిపారు.

**నక్సలిజం ఎలా ఎదిగిందో. అర్థం చేసుకోవాలి** : ఈ సందర్భంగా లెఫ్ట్ పార్టీలపై కూడా కేంద్రమంత్రి మండిపడ్డారు.. ఈ పార్టీలే నక్సలిజానికి సైద్ధాంతిక మద్దతిస్తూ వచ్చా యని, మార్పులేని వారి వాదనల వల్లనే మావోయిస్టు హింన మొదలైందని ఆరోపిం చారు. ఈ రెడ్ టెర్రర్ వల్ల దేశంలోని ఎన్నో ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు చేర లేదన్నారు. నక్సలైట్లు ఎవర్స్ చంపకుండా అడ్డుకుంటే వారిని అడ్డుకున్నట్లే అని చాలామంది పొరబడుతున్నారని, కానీ ప్రజల మద్దతు వల్లనే నక్సలిజం ఎడిగిందని ఆయన చెప్పారు. "అసలు నక్సలిజం సమ స్య ఎందుకు వచ్చింది? వాళ్లకు సైద్ధాంతిక సహకారం ఎవరు అందిస్తున్నారు? వంటి సమస్యలను భారతీయ సమాజం అర్థం చేసుకోవాలి. ఇప్పటికీ ఇప్పటికీ మావోయిస్టులకు సహకరించే వారిని గుర్తించి, ఆ భావజాలానికి మద్దతిస్తున్నవారని అమీద్ షా వివరించారు.

**మావోయిస్టులకు లెఫ్ట్ పార్టీల మద్దతు**

తుపాకీ పట్టుకున్న వారికి ఆదివాసీల సమస్యలు పట్టవని, ప్రపంచం అంతా వ్యతిరేకించిన బెఫ్టిస్టు సిద్ధాంతాల కోసమే వారు పోరాడుతున్నారని ఆరోపిం చారు. అపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ను ఆపేయా లంటూ సీపీఐ, సీపీఐ (ఎం) వంటి పార్టీలు లేఖలు రాస్తాయని, కానీ ట్రైబల్ బాధితుల మానవ హక్కుల గురించి మాత్రం ఈ నక్సల్ సానుభూతిపరులు పట్టించుకోరని మండిపడ్డారు. నక్సతిస్టులు చేసే హింసపై లెఫ్ట్ పార్టీలు మౌనం వహిస్తాయని ఆరో పించారు. పశ్చిమ బెంగాల్లో లెఫ్ట్ పార్టీలు అధికారంలో లేనప్పుడు నక్సలిజం పెడ్చిమీరిందని, వాళ్ల

అధికారంలోకి రాగానే తగ్గిందని గుర్తుచేశారు. ఇటీవలే కామ్రేడ్ అభయ్ పేరుతో విడుదలైన లేఖలో కేంద్రంతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు పేర్కొన్నారు. తమ సాయుధ పోరాటం ఆగదని, కొందరు కావాలనే ఇలాంటి లేఖ విడుదల చేశారని ముందు లేఖను మావోయిస్టు పార్టీ ఖండించింది.

**ఛత్తీస్ గఢ్ ఎన్కౌంటర్.. ముగ్గురు మావోయిస్టులు మృతి** : ఛత్తీస్గఢ్ లోని కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టు లకు మధ్య ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు మృతి చెందారు. కాంకేర్, గదియా బంద్ జిల్లాల సరిహద్దులో ఉన్న చిందఖడక్ గ్రామ సమీపంలోని అడవుల్లో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. ఇందులో ఓ మహిళా మావోయిస్టు సహా ముగ్గురు మరణించారు. మావోయిస్టుల మృత దేహాలతో పాటు భారీగా ఆయుధాలను స్పాట్ నుంచి స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ ఇందిరా కళ్యాణ్ ఎలెసెలా తెలిపారు.

మృతులను సీతానది. రావాస్ ఏరియా కమిటీ కార్యదర్శి సర్వన్ మద్యం అలియాస్ విశ్వనాథ్, నగరి ఏరియా కమిటీ సభ్యుడు రాజేష్ అలియాస్ రాకేష్ హేమ్లా, మెయిన్ పూర్-సువాపాడ రక్షణ బృందం సభ్యుడు బసంతి కుంబం అలియాస్ హిచ్మేగా గుర్తించారు. వీరి ముగ్గురిపై సుమారు రూ.14 లక్షల రివార్డు ఉన్నట్టు తెలిపారు.

# త్వరలో ఆధార్ కొత్త యాప్ : జస్ట్ ఇలా ఇంట్లోనే పేరు, అడ్రస్ అన్ని మార్చుకోవచ్చు..




యూనిక్యు ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (UIDAI) గుర్తింపు సేవలను మరింత సులభం చేయడానికి కొత్త ఆధార్ మొబైల్ యాప్ను తీసుకొస్తుంది. ప్రస్తుత mAadhaar స్థానంలో వస్తున్న ఈ యాప్ AI ఫేస్ ID లాగిన్, QR వెరిఫికేషన్, మెరుగైన భద్రతతో ఉంటుంది. దీని ద్వారా మీ పేరు, అడ్రస్, పుట్టిన తేదీ వంటి వివరాలు అన్ని అప్ డేట్ చేసుకోవచ్చు, అలాగే మీ ఆధార్ డౌన్లోడ్ ఇంకా ఆధార్ అప్ డేట్ ట్రాక్ చెయ్యొచ్చు. మీకు కావాలనుకుంటే ఆధార్ PVC కార్డు కోసం ఆన్లైన్లో ఆర్డర్ చేసుకోవచ్చు.అయితే, మొబైల్ నంబర్ అప్ డేట్ వంటి మార్పులకు బయోమెట్రిక్ అవసరం. ఈ యాప్ వచ్చాక ఆధార్ సెంటర్ వద్ద గంటల తరబడి ఎదురుచూసే అవసరం ఉండదు. ఈ యాప్ డిసెంబర్ 2025 నాటికి విడుదల కావొచ్చు. బ్యాంకు అకౌంట్ తెరవడానికి, సబ్సిడీ పొందడానికి, ప్రభుత్వ సహా ప్రైవేట్ సేవలు పొందటానికి ఆధార్ ఒక ముఖ్యమైన గుర్తింపు డాక్యుమెంట్.అయితే ఆధార్ సేవలను మరింత వేగంగా అందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ప్రవేశపెట్టారు. దింతో ముఖాన్ని చూపించి యాప్లోకి లాగిన్ అవ్వొచ్చు.వేగంగా, సురక్షితంగా ఆధార్ వివరాలనువెరిఫై చేయడానికి క్యూఆర్ కోడ్ ద్వారా చెక్ చేసే అవకాశం ఉంటుంది.ఇంకా యూజర్ అనుమతితో ఆధార్ డేటా డిజిటల్గా షేర్ చేసే అవకాశం ఉంటుంది. ఈ కొత్త యాప్ ద్వారా ఆధార్ సేవలను సులభంగా ఆన్లైన్లో పొందవచ్చు. పేరు, పుట్టిన తేదీ నుండి చిరునామా (అడ్రస్) వంటి వివరాలను మార్చుకోవచ్చు. కావాలనుకుంటే ఇ-ఆధార్ డౌన్లోడ్ చేసుకోవచ్చు కూడా. ఇంకా మీరు చేసిన మార్పుల స్టేటస్ తెలుసుకోవచ్చు. అవసరం అనుకుంటే పీవీసీ (ప్లాస్టిక్) ఆధార్ కార్డు ఆర్డర్ చేస్తే మీ ఇంటికే వస్తుంది.కానీ కొన్ని ముఖ్యమైన మార్పులకు సంబంధించి లేదా ఆధార్ దుర్వినియోగం నివారించడానికి మీరు తప్పకుండా ఆధార్ సర్వీస్ సెంటర్ వెళ్లి వ్యక్తిగతంగా బయోమెట్రిక్ అతేంటికేషన్ ఇవ్వవలసి ఉంటుంది. ఈ కొత్త యాప్ వల్ల ఆధార్ కేంద్రాల వద్ద ఉండే రద్దీ ఇంకా తగ్గుతుంది.

# స్వదేశీ 4జీ నెట్వర్క్... బీఎస్ఎన్ఎల్ కొత్త అవతారం

- ఇక టెలికం పరికరాల తయారీలో గ్లోబల్ హబ్గా ఇండియా: మోదీ
- దేశవ్యాప్తంగా 97,500 మొత్తం 4జీ టవర్లు ప్రారంభం
- ఒడిశా నుంచి వర్చువల్గా లాంచ్ చేసిన ప్రధాని
- రూ.37 వేల కోట్ల వ్యయంతో స్వదేశీ టెక్నాలజీతో నిర్మాణం
- 30 వేల మారుమూల గ్రామాలు, 2 కోట్ల మందికి సేవలు




సేవల్లో సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న కేంద్ర ప్రభుత్వ రంగ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) స్వదేశీ 4జీ నెట్ వర్క్ ఏర్పాటుతో కొత్త అవతారం ఎత్తిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇండియా ఇక టెలికం పరికరాల తయారీలో గ్లోబల్ హబ్ నిలుస్తుంద ని ఆకాంక్షించారు. బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా స్వదేశీ టెక్నాలజీతో నిర్మించిన 97,500 మొబైల్ 4జీ టవర్లను సెప్టెంబర్ 27న ఒడిశాలోని ఝార్సుగూడ నుంచి ప్రధాని మోదీ వర్చువల్గా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెలికం సేవల్లో సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న బీఎస్ఎన్ఎల్ సంస్థ ఇప్పుడు స్వదేశీ 4జీ నెట్ వర్క్ ఏర్పాటుతో కొత్త అవతారం ఎత్తినట్టయిందన్నారు. దేశవ్యాప్తంగా 97,500 4జీ టవర్లను రూ.37 వేల కోట్లతో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ నెట్ వర్క్ తో మారుమూల ప్రాంతాల్లోని 30 వేల గ్రామాల్లో ఉంటున్న 2 కోట్ల మందికి హైస్పీడ్ ఇంటర్నెట్, మొబైల్ సేవలు అందుతాయన్నారు. ఈ 4జీ టవర్లను సులభంగానే 5జీ టవర్లుగా కూడా మార్చు కోవచ్చని ప్రధాని తెలిపారు. అలాగే వీటి నిర్వహ ణకు పూర్తిగా సోలార్ పవర్ నే వినియోగించేలా ఏర్పాట్లు జరిగాయన్నారు. ఇప్పటివరకూ విదేశాల టెక్నాలజీతోనే మన దేశంలో 2జీ, 3జీ, 4జీ నెట్ వర్క్ ల ఏర్పాటు జరిగిందని.. కానీ బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో పూర్తి స్వదేశీ టెక్నాలజీతోనే 4జీ టవ ర్లను అందుబాటులోకి తెచ్చామని ప్రధాని మోదీ తెలిపారు. దీంతో టెలికం పరికరాల తయారీలో డెన్మార్క్, స్వీడన్, సౌత్ కొరియా, చైనా వంటి అతి కొద్ది దేశాల సరసన ఇండియా నిలిచిందన్నారు. ఇకపై టెలికం పరికరాల తయారీలో ఇండియా గ్లోబల్ హబ్ గా నిలుస్తుందన్నారు. కార్యక్ర మంలో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, సీఎం మోహన్ చరణ్ మాఝీ, తదితరులు పాల్గొన్నారు. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వర్చువల్గా హాజరయ్యారు.

**రూ. 50 వేల కోట్ల ప్రాజెక్టులు..** టెలికంతోపాటు రైల్వేస్, ఉన్నత విద్య, హెల్త్ కేర్, స్కిల్ డెవలప్ మెంట్, హౌసింగ్ రంగాలకు సంబంధించిన మొత్తం రూ.50 వేల కోట్ల ప్రాజె క్టులకు ప్రధాని మోదీ ఒడిశా నుంచి వర్చువల్గా ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

**కాంగ్రెస్ ఎవర్నీ వదలకుండా లూటీ చేసింది..** దేశ ప్రజల్లో ఏ వర్గాన్నీ వదలకుండా కాంగ్రెస్ లూటీ చేసిందని ప్రధాని మోదీ అన్నారు ఒడి శాలోని ఝార్సుగూడలో జరిగిన 'సమో యువ సమాబేశ్' కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. జీఎస్టీ రేషనలైజేషన్ ద్వారా బీజేపీ సర్కారు.. ప్రజ లకు రెట్టింపు ఆదా, రెట్టింపు ఆదాయం వచ్చేలా చూసిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి రూ.2 లక్షలు సంపాదించిన వాళ్లపైనా ట్యాక్సు వేశారని, తాము రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి ట్యాక్స్ మినహాయింపు ఇచ్చామన్నారు.

# మోగిన నగారా స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల

- **9 నుంచి ఎలక్షన్ ప్రక్రియ షురూ**
- **తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు**
- **అనంతరం సర్పంచ్ ఎలక్షన్స్**
- **మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు**
- **గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరమే ఎంపీటీసీ, జెడ్పీటీసీ కౌంటింగ్**
- **అమల్లోకి ఎన్నికల కోడ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**
- **మొదటిసారిగా ఈ తరహాలో ఎన్నికలు**



గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగిం ది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. అక్టోబర్ 9న మొదటి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న ది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలు వరుసగా నిర్వహిం చడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. మొత్తంగా ఐదు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించా లని ఎస్ఈసీ నిర్ణయించింది. ఇందులో రెండుదశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లుగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్రా ణికుముదిని తెలిపారు. సెప్టెంబర్ 29న ఉదయం మాసబ్ ట్యాంక్ లోని ఎన్నికల సంఘం కార్యాలయంలో డీజీపీ జితేందర్. పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీజన, ఎన్నికల సంఘం కార్యదర్శి మంద మకరందో కలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాణికుముదిని మాట్లా డుతూ.. అక్టోబర్ 9న ఎన్నికల ప్రక్రియ మొదలై నవంబర్11తో ముగియనుందని తెలిపారు. మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వ హించాలని నిర్ణయించినట్టు వివరించారు. పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఎప్ప టికప్పుడు (దశల వారీగా) కౌంటింగ్ ప్రారం భించనున్నట్టు వెల్లడించారు. ఎంపీటీసీ, జెడ్పీటీ సీ ఫలితాలు నవంబర్ 11న వెల్లడించనున్నట్టు పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నిక కేసులు నమోదు కావడంతో 14 ఎంటల్స్ లు జరుగుతాయని ప్రకటించారు. కోర్టులో స్థానాలు, 27 పంచాయతీలు, 246 వార్డులకు ఎన్నికలు నిర్వహించడంలేదని వెల్లడించారు. గతంలో హైకోర్టు సెప్టెంబర్ 30లోగా ఎన్నికల ప్రక్రియ ముగించాలని గడువు ఇచ్చిందని, ఈ నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ జారీ చేసినట్టు ఆమె వివరించారు. సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ఎన్నికలు జరిగే జిల్లాల్లో కోడ్ పకడ్బం దీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిష సర్ రాణికుముదిని ఆదేశించారు. సెప్టెంబర్ 29న హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, లతో స్థానిక ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర అధికారు హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారు లకు సూచించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించా లని ఆదేశించారు. ఎన్నికల కోడ్ను అనుసరించి, జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారు లుగా నియమించి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్లకు సూచించారు. అధికారులు నిబంధ నలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

జిల్లాల్లో వివిధ మాధ్యమాలఉల్లంఘనలు, ఫిర్యాదులపై దృష్టి సారించాల న్నారు. వాటిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వచ్చేనెల 9 నుంచి నామినేషన్ల స్వీకరణ ఉన్నందున 8వ తేదీన సాయంత్రం మరోసారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. నామినే షన్ల స్వీకరణ, తదితర విషయాలను అప్పుడు వివరిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ ఎన్నికలపై ఆర్, ఏఆ ర్ ఓలకు శిక్షణ పూర్తయిందని, ఈనెల 30న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకు న్నట్టు తెలియజేశారు. ఎన్నికల సంద ర్భంగా ఫ్లైయింగ్ స్కాడ్ టీం(ఎఫ్ఎ సీటీ) లు, స్టాటిక్ సర్వెటెన్స్ టీం (ఎస్ఎస్ఏ) బృం దాలను ఏర్పాటు చేస్తు న్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు విషయంలో సంబంధిత అధికారు లకు ఆదేశాలుజారీ చేసి నట్టు వివరించారు. గ్రామీణ స్థానిక సంస్థల అవసరమైన బందోబస్తు ఏర్పాట్లతో పాటు ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులను పటిష్టం చేస్తామని, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని పలువురు ఎస్పీలు తెలియజేశారు.

**ఎన్నికల కోడ్ సమయంలో ఇవి పాటించడం తప్పనిసరి :** స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ హైదరా బాద్, మేడ్చల్ జిల్లాలు మినహా రాష్ట్రమం తటా అమల్లోకి వచ్చింది. ఈ సమయంలో కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయకూడదు. శంకుస్థాప నలు, ప్రారంభోత్సవాలు, గ్రౌండింగ్ వంటి వి నిషేధం. ప్రజాప్రతినిధులు నిర్వహించే సమీక్షలు, సమావేశాలకు ప్రభుత్వ అధికా రులు, సిబ్బంది హాజరుకాకూడదు. వారితో సమావేశాల్లో పాల్గొనొద్దు. ఇది వరకే ప్రారంభించిన, అమలవుతున్న ప్రభుత్వ పథకాలు ఎప్పటిలాగే కొనసాగు తాయి. ప్రత్యేకించి తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయి. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలి. రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీలకు, ప్రభుత్వ పథకాలకు సంబంధిం చిన హోర్డింగులు, కటౌట్లు, పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదు.

# నార్సింగిలో ఆదిత్య సంస్థ నిర్మాణాలపై హైడ్రా విచారణ



హైదరాబాద్ : హైదరాబాద్ నార్సింగిలో ఆదిత్య కన్స్ట్రక్షన్ కంపెనీ చేపట్టిన నిర్మాణా లపై హైడ్రా విచారణ చేపట్టింది. ఈ సంస్థ ఈసా నది బఫర్ జోన్ను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి నట్టు ఇప్పటికే హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. అయితే, ఇటీవల ఉస్మాన్ సాగర్ గేట్లు ఎత్తడం తో అక్కడ సర్వీసు రోడ్డు పూర్తిగా క్లోజ్ చేయాల్సి ఇచ్చింది. ఈ క్రమంలో మూడ్రోజుల క్రితం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అక్కడకు వెళ్లారు. ఆ సంస్థ చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. భారీ వరదల కారణంగా ఆదిత్య సంస్థ నిర్మిస్తున్న ప్రాజె క్టు సెల్లార్లోకి నీళ్లు వచ్చాయని.. బఫర్ జోన్ లో మట్టి పోసి ఎత్తు పెంచారని.. వరద ప్రవాహం, బఫర్ జోన్ అంతా డ్రోన్ ద్వారా రికార్డు చేశామని రంగనాథ్ తెలిపారు. వరద నీటిని అడ్డుకునేందు కు నిర్మాణ సంస్థ రిటెన్షన్ బండ్ నిర్మించినా నీరు లోపలికి వచ్చిందని.. బఫర్ జోన్ ఎత్తు పెంచిన ట్టు గుర్తించామని తెలిపారు. భవన నిర్మాణానికి సంబంధించి బిల్డర్ అన్ని అనుమతులు పొంది నప్పటికి.. వరద ముప్పు నేపథ్యంలో మరోసారి సమగ్ర విచారణ చేస్తామన్నారు. పూర్తి విచారణ అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు అందజే స్తామన్నారు. కాగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు హైడ్రా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# గిన్నిస్ బుక్ లోకి మన బతుకమ్మ

## 63 అడుగుల ఎత్తు, 11 అడుగుల వెడల్పు



ఒకేసారి 1,354 మహిళలు ఆడిపాడటంతో మరో రికార్డు 7 టన్నుల బరువుతో భారీ బతుకమ్మ సరూర్ నగర్ లో ప్రభుత్వ ఆధ్వర్యంలో వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ.మన ఆడబిడ్డల పండుగ బతుకమ్మ.. గిన్నిస్ రికార్డులోకెక్కింది. బతుకమ్మ ను పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్ ఎల్బీనగర్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో భారీ బతుకమ్మ పేర్చారు. ఈ మెగా బతుకమ్మ 63.11 అడుగుల ఎత్తు, 11 అడుగుల వెడల్పు, 7 టన్నుల బరువుతో ఏర్పాటు చేశారు. 11. లేయర్లతో.. 9 రకాల పూలతో బతుకమ్మ పేర్చారు. ఈ భారీ బతుకమ్మను 300 మంది.. 3 రోజుల పాటు కష్టపడి తయారు చేశారు. సోమవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు బతుకమ్మ చుట్టూ 1,354 మంది మహిళలు ఒకేసారి ఆడిపాడారు. ఒకేలా ఆడుతూ. ఒకే పాట పాడుతూ తిరగడంతో మరో గిన్నిస్ రికార్డ్ సొంతం చేసుకున్నది. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు స్వయంగా పరిశీలించి ప్రకటించారు.బతుకమ్మఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పా మని మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. బతుకమ్మ ఈ స్థానాన్ని సాధించేందుకు వి మలక్క పాటలు కూడా ఒక కారణమని కొ నియాడారు. భారీ బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ రికార్డ్ సాధనకు కృషి చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. గల్లీ నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని. మహిళలు నిరూపించారని మంత్రి సీతక్క అన్నారు. ఈ భారీ వేడకతో మన బతుకమ్మ గ్లోబల్ స్థాయికి చేరిందని తెలిపారు. 'ఎంతో శ్రద్ధ. భక్తితో 3 రోజులు కష్టపడి బతుకమ్మను పేర్చి, అది రికార్డు సృష్టించిన అక్కాచెల్లెళ్లం దరికీ వందనాలు. పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించగలం. తెలంగాణ ఆడబిడ్డ లు దీన్ని నిరూపించారు' అని మంత్రి సీతక్క అన్నారు. అనంతరం సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రజా గాయ కురాలు విమలక్క, టూరిజం శాఖ ఎండీ వల్లూరి క్రాంతి తదితరులు హాజరయ్యారు.

**ఆడిపాడిన మిస్ వరల్డ్** : మెగా బతుకమ్మ వేడుకలో థాయ్లాండ్కు చెందిన మిస్ వరల్డ్ ఓపల్ సుచాత సువాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంత్రి సీతక్క, ఇతర మహిళలతో కలిసి ఓపల్ సుచాత ఆడిపాడారు. ఇలాంటి వేడుకను తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని, ఈ బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఓపల్ సుచాత సువాంగ్ అన్నారు.

సరూర్ నగర్ లో మంత్రి సీతక్కతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మిస్ వరల్డ్ ఓపల్ సుచాత, మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు



**గొప్ప సంస్కృతి: రేవంత్** : ప్రకృతి... పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అక్కాచెల్లెళ్లందరికీ సీఎం రేవంత్ రెడ్డి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు చెప్పారు. తీరొక్క పూలతో తయారు చేసిన ఘనమైన బతుకమ్మలతో ఆడబిడ్డలందరూ ఆట పాటలతో సంబురాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని అన్నారు. బతుకమ్మ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి, సరూర్ నగర్ స్టేడియంలో 10 వేల మంది మహిళలతో ప్రభుత్వం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించిందని తెలిపారు.



# రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ దోఖా

## ఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టీ.ర్




అధికారం కోసం అడ్డమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దోఖా చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటి తలుపు తట్టి కాంగ్రెస్ బాకీల బండారాన్ని ప్రజలకు వివరిస్తామని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 27న తెలంగాణ భవన్లో మాజీ మంత్రులతో కలిసి కేటీఆర్ 'బాకీ కార్డు' పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. పంచాయతీ, జూబ్లీహిల్స్ ఉపఎన్ని కల్లో ఆ పార్టీకి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఏ వర్గానికి కాంగ్రెస్ ఎంత బకాయి పడ్డదో నిలదీసి అడగడానికే ఈ బాకీ కార్డు ఉద్యమం చేపట్టామన్నారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే కాంగ్రెస్ హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నారని, కానీ ఇప్పటివరకు 30కి పైగా సమావేశాలు జరిగినా ఆ ఊసే లేదన్నారు. బాండ్ పేపర్లు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు పెట్టిన రేవంత్రెడ్డి, భట్టి విక్రమార్క నేడు ఆ మాటను దాటవేస్తున్నారని విమర్శించారు. తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎంత వేధించినా భయపడే ప్రసక్తే లేదన్నారు.

**సీఎం.. కటింగ్ మాస్టర్** : మాజీమంత్రి టి.హరీశ్రావు మాట్లాడుతూ... వంద రోజుల్లోనే గ్యారంటీలకు అసెంబ్లీలో చట్టబద్ధత తెస్తామన్న రేవంత్ మాటలను ప్రజలు నమ్మరని గాంధీలతో ప్రచారం చేయించారని విమర్శిం చారు. కానీ రాహుల్, ప్రియాంక హైదరాబాద్ రాకుండా ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. రేవంత్రెడ్డి.. చీఫ్ మినిస్టర్ కాకుండా కటింగ్ మాస్టర్ అయ్యారని, అయితే రిబ్బన్ కటింగ్ లేదంటే, సంక్షేమ పథకాలకు కటింగ్ చేస్తున్నారని సెటైర్లు వేశారు.

**టూరిజం పేరుతో స్కామ్** : టూరిజం అభివృద్ధి పేరుతో రేవంత్ సర్కారు మరో స్కామ్ చేస్తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం ముసుగులో టూరిజం అభివృద్ధి పేరిట కమీషన్లు దండుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో ప్లాన్ చేస్తున్నదని పేర్కొన్నారు. ఏకంగా రూ.15వేల కోట్ల పనులు అప్పనంగా అప్పగిస్తూ మరో స్కామ్ కు తెరలేపారని ఆరోపించారు. లక్షల కోట్లు విలువ చేసే భూములను తన అనుయాయులకు ధారాదత్తం చేసేందుకు రేవంత్ మార్కు భారీ స్కెచ్ వేశారని పేర్కొన్నారు. ఇద్దరు, ముగ్గురిని మాత్రమే కన్సల్టెంట్గా పెట్టుకొని పనులను సీక్రెట్గా ఎందుకు కట్టబెట్టాల్సి వచ్చిందన్నారు. లగ్జరీ వెల్నెస్ రిసార్ట్స్, వైన్ యార్డు రిసార్ట్స్, లగ్జరీ హోటల్స్, వాటర్ ఫ్రంట్ రిసార్ట్స్, అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, థీమ్ పార్కుల అభివృద్ధి పేరిట కాంగ్రెస్ కమీషన్ల దందా చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలను త్వరలోనే బయ టపెడతామని హెచ్చరించారు.

# హైదరాబాద్ లో రూ.5కే బ్రేక్ ఫాస్ట్

- మోతీనగర్, మింట్ కాంపౌండ్ వద్ద ప్రారంభించిన మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మి
- తొలిదశలో 60 క్యాంటీన్లలో టిఫిన్స్.. దశలవారీగా 150కి పెంపు
- ఇడ్లీ, పొంగల్, పూరి, ఉప్మా లాంటి అల్పాహారాలు.. ఒక్కోరోజు ఒక్కో వెరైటీ
- బస్తీ వాసులు, కూలీలు, చిరు ఉద్యోగులకు ప్రయోజనం



గ్రేటర్ లో ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా రూ.5 కే భోజనం అందిస్తున్న జీహెచ్ఎం సీ.. ఇప్పుడు రూ.5కే బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ను తీసుకొచ్చింది. సెప్టెంబర్ 29న మోతీనగర్, మింట్ కాంపౌండ్ వద్ద ఇం దిరమ్మ క్యాంటీన్లలో రూ.5కే అల్పాహారం అందించే పథకాన్ని జీహెచ్ఎంసీ మేయర్ ద్వాల విజయలక్ష్మితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ క్యాంటీన్లలో ఇడ్లీ, పొంగల్. పూరి, ఉప్మాలాంటి వివిధ రకాల అల్పాహారాలు అందుబాటులో ఉంటాయి. ప్ర స్తుతం 139 చోట్ల రూ.5 భోజనం అందిస్తుండగా, బ్రేక్ ఫాస్ట్ను తొలిదశలో 60 క్యాంటీన్లలో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఒక్కోరోజు ఒక వెరైటీ టిఫిన్ను అందిం చనున్నారు. వారంలో సోమవారం నుంచి శనివారంవరకు ఆరు రోజులకు ఆరు రకాల అల్పాహారాలు అం దుబాటులో ఉంచుతారు. అలాగే క్యాంటీన్ల సంఖ్యను కూడా దశలవారీగా 150 కి పెంచనున్నారు. ఇది వరకు ఉన్న స్టాల్స్ పూర్తిగా డ్యామేజీ కావడంతో అన్ని చోట్ల రూ.11.43 కోట్ల వ్యయంతో కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి కేంద్రంలో పరిశుభ్రత, నాణ్యతా ప్ర మాణాలు పాటిస్తూ, పేదలకు పౌష్టికాహారం అందించ డమే ధ్యేయంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్ర స్తుతం 'హరే రామ హరే కృష్ణ మూవ్మెంట్ 'తో కలిసి రూ.5కేనాణ్యమైన, పౌష్టికమైన భోజనాన్ని అందిస్తున్న జీహెచ్ఎంసీ.. రూ.ఏకేటిఫిన్స్ అందించేలా మరోసారి 'హరే రామ హరే కృష్ణ మూవ్మెంట్'తో ఒప్పందం చే సుకున్నది. అయితే, పూర్తిగా మిల్లెట్స్తో తయారు చే యనున్న ఈ ఒక్కో టిఫిన్కురూ.19 ఖర్చువుతుండగా, ఇందులో రూ. 5 ప్రజలనుంచి వసూలు చేస్తుండగా, మిగిలిన రూ.14ను జీహెచ్ఎంసీ భరించనున్నది. రోజూ 30 వేల మందికి బ్రేక్ ఫాస్ట్ అందించనున్నారు. ఇందుకోసం ఏడాదికి దాదాపు రూ.12 కోట్లను జీహె చ్ఎంసీ ఖర్చు చేయనున్నది.

**ఇందిరమ్మ బాటలో నడుస్తున్నం: మంత్రి పొన్నం** : 'గరీబీ హటావో' అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చేశారని, ఇప్పుడు అదే బాటలో ప్రజా ప్రభుత్వం నడుస్తున్నదని హైదరాబాద్ జిల్లా ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రూ.5కే బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజల ఆశీస్సుల వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్క హైదరాబాద్ సిటీలోనే 60 వేలకుపైగా రేషన్ కార్డులను లబ్దిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో సీఎం

ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్లను ప్రారంభించామని, ఇప్పటి నుంచి ఇందులో రూ.5కే అల్పాహారం కూడా అందిస్తామన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం పడుతున్నా పేదలకు నాణ్యమైన ఆహారం తక్కువ ధరకు అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అందించే ప్రయోజనాలను పొందేందుకు నగరంలోని ప్రతి మహిళా స్వయం సహాయక సంఘంలో సభ్యత్వం పొందాలని సూచించారు. అందరి సహకారంతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతున్నామని చెప్పారు. అనంతరం మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ... పేదలకు ఇందిరమ్మ క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, జోనల్ కమిషనర్లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్లు రఘుప్రసాద్, పంకజ, తదితరులు పాల్గొన్నారు.




# ప్రహసనంలా స్థానిక ఎన్నికలు

## ఎలక్షన్ జరుగుతాయంటే నమ్మని ప్రజలు : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



రాష్ట్రం లో ఎన్నికలనూ ఓ ప్రహసనంలా మార్చిందని రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతా యంటే ప్రజలెవరూ నమ్మడం లేదని, ఈ ప్రభుత్వం సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్రెడ్డి విమర్శించారు.

సెప్టెంబర్ 29న బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తమ పార్టీ సిద్ధంగా ఉందని చెప్పారు. మెట్రోరైల్ విషయంలో ప్రభుత్వ వైఖరిపై అనుమానం ఉందని, నష్టాల్లో ఉన్న సంస్థలను ఎలా వదిలించుకోవాలా? అని రేవంత్ సర్కారు చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ దందాలా నడుస్తోందని, జనా వాసాలు లేని ప్రాంతాల్లో ఎవరైనా రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. రేవంత్రెడ్డి ఫ్యూచర్ ఆయనకే తెలియదని.. రేపు ఉంటారో.. లేదో ప్రజల్లో అనుమానం ఉందన్నారు. తనకు తెలీకుండానే సినిమా టికెట్ ధరలు పెంచారని మంత్రి కోమటిరెడ్డి అంటున్నారని, దీనిపైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

# కిక్కు కోసం హ్యాకింగ్ సినిమా పైరసీలు మొదలు పెట్టి..

## కోట్లు దండుకున్న బిహార్ యువకుడు

## ఇంటర్ చదివి.. హ్యాకర్గా అవతారం!



యూట్యూబ్లో చూసి క్యూబ్, యూఎఫ్వో సినిమా ప్రొవైడర్ల సర్వర్లు హ్యాక్ పలు ప్రభుత్వ వెబ్ సైట్లు కూడా! బిహార్ ఎమ్మెల్యేలు, అధికారులకు సంబంధించిన లాగిన్స్ క్రాక్ అరెస్ట్ చేసిన హైదరాబాద్,పోలీసులు,ఇంటర్మీడియెట్ చదివిన ఓ బిహార్ యువకుడు క్యూబ్, యూఎఫ్వో వంటి మూవీ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీల సర్వ ర్లను హ్యాక్ చేశాడు. ఎప్పుడూ కంప్యూటర్లో సినిమాలు చూసే ఆ యువకుడు.. కొన్ని రోజుల తర్వాత ప్రతి సినిమాను రిలీజ్కు ముందే చూడాలనుకున్నాడు. దీంతో సినిమా థియేటర్ల సర్వర్ల నుంచి మూవీని ఎలా డౌన్ లోడ్ చేయాలో యూట్యూబ్లో చూసి నేర్చుకున్నాడు. అనంతరం డీబగ్గింగ్, జావా, పైథాన్ వంటి కంప్యూటర్ పరిజ్ఞానంపై పట్టు తెచ్చుకున్నాడు.అనంతరం క్యూబ్, యూఎఫ్ వో వంటి మూవీ డిస్ట్రి బ్యూటింగ్ కంపెనీల సర్వర్లను హ్యాక్చేసి, రిలీజ్ కు సిద్ధంగా ఉన్న సినిమాను ముందే డౌన్బోడ్ చేసి ఎంజాయ్ చేసేవాడు. అది కేవలం అతని సెల్ఫ్ సాటి. సిఫ్యాక్సన్ కోసమే చేసేవాడు. కానీ, తరువాత రోజుల్లో టెలీగ్రామ్ నుంచి బెట్టింగ్యాప్ నిర్వహకులు అప్రోచ్ అయ్యారు. మూవీస్ ని డౌన్లోడ్ చేసి.. తాము నిర్వహిం చే పైరసీ వెబ్సైట్లకు అందించాలని అడిగారు. దీంతో బీహర్ యువకుడు సినిమాలను రిలీజ్ కు ముందే డౌన్లోడ్ చేసి పైరసీ వెబ్సైట్లకు షేర్ చేశాడు. ఇలా ప్రతి మూవీకి సుమారు రూ.15 వేల నుంచి 50 వేల వరకు వసూల్ చేసేవాడు. ఇలా టెక్నాలజీ ఆధారంగా మూవీ పైరసీకి పాల్పడుతున్న ముఠాను సిటీ పోలీసులు ఎట్ట కేలకు పట్టుకున్నారు. ఐదుగురిని ఆరెస్ట్ చేసి మరో బడుగురికి నోటీసులు ఇచ్చారు. సీపీ సీవీ ఆనంద్ సోమవారం మధ్యాహ్నం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మీడియాకు ఆ వివరాలు వెల్లడించారు.

థియేటర్లలో సీక్రెట్ రికార్డింగ్లు, డిజిటల్ సర్వర్ల హ్యాకింగ్.. తెలుగు సినిమాలు పైరసీకి గురవుతున్నాయని తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్సీసీ) యాంటీవీడియో పైరసీ సెల్ ప్రతినిధి యుర్ర మనీం ద్రబాబు జూప్ 5న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. మే 1న విడుదలైన హిట్ ది థర్డ్ కేస్, మే 9న విడుదలైన సింగిల్. కుబేరా వంటి సినిమాలు విడుదలైన మొదటి రోజునే ITamil Blasters, Moviez RuleITamilMV వంటి వెబ్ సైట్లలో అప్లోడ్ అయ్యాయి. వీటిని పరిశీలించిన అనంతరం పోలీసులు టెక్నికల్ పద్దతుల్లో దర్యాప్తు చేశారు. ఈ ముఠా సభ్యులు థియే టర్లలో సీక్రెట్ రికార్డింగ్లు, డిజిటల్ సర్వర్ల హ్యాకింగ్ వంటి పద్ధతులు ఉపయోగించి పలు సినిమాలను పైరసీ చేశారని గుర్తించారు.

యూట్యూబ్లో చూసి హ్యాకింగ్.. బిహార్కు చెందిన 21

ఏండ్ల అశ్వని కుమార్ యూ ట్యూబ్లో డీబగ్గింగ్ నేర్చుకొని వెబ్సైట్లు, డిజిటల్ మీడియా సర్వర్లు (క్యూబ్, యూఎఫ్ వంటివి) హ్యాక్ చేశాడు. హెచ్ డీ సినిమాలను లీక్ చేసి, టెలిగ్రామ్ గ్రూపుల్లో (IIDmovies, Flimyzap, World4free) 800 డాలర్ల చొప్పున క్రిప్టోలో అమ్మాడు. ప్రభుత్వ సైట్లు కూడా హ్యాక్ చేశాడు బిహార్ లోని కొన్ని ప్ర భుత్వ వెబ్సైట్ల డేటాబేస్ను హ్యాక్ చేశాడు. వాటిలో ముఖ్యంగా బిహార్ అసెంబ్లీ వెబ్సైట్ ఉంది. ఆ వెబ్ సైట్ సర్వర్ను హ్యాక్ చేసి, ఎమ్మెల్యేలు, అధికారులకు సంబంధించిన లాగిన్స్ ట్రాక్ చేశాడు. తమిళ నాడుకు చెందిన మరో వ్యక్తి సిరిల్ ఇన్సెంట్ రాజ్అమలదాస్ ITamilBlasters.not వెబ్సైట్ ను నడుపుతున్నాడు. క్లౌడ్ సర్వర్లు ఉపయోగించి పైరేటెడ్ కంటెంట్ అప్ లోడ్ చేశాడు. గేమింగ్, బెట్టింగ్ సైట్ల ప్రకటనలకు నెలకు పదివేల డాలర్ల నుంచి 30వల డాలర్ల క్రిప్టో కరెన్సీ సంపాదించాడు. 2020 నుంచి సుమారు 543 సినిమాలు అప్లోడ్ చేసి రూ.2 కోట్లు సంపాదించాడు. ఇతను పోలీసులకు దొరకుండా టెక్నికల్ జాగ్రత్తలు తీసుకున్నాడు. అలాగే ఇతను IxBet, Arabet, Rajbet. Parimatch వంటి బెట్టింగ్ / గేమింగ్ యాప్ల యజమానులను సంప్ర దించి, నెలవారీ పేమెంట్ను $30,000కి పెంచాలని డిమాండ్ చేశాడు తమిళనాడుకు చెందిన మరో పుర్తి సుధాకరన్ థియేటర్లలో తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం భాషలకు చెందిన 35 సినిమాలు రికార్డ్ చేసి అప్లోడ్ చేసేవాడు. అతను టెలిగ్రామ్ గ్రూపులలో చేరి క్రిప్టో కరెన్సీ అందుకున్నారు. ఏపీకి చెందిన జాన కిరణ్ కుమార్ హైదరాబాద్ లోని సినీ, పోలీస్, మంత్ర మాల్యేటర్లలో iPhoneతో 100 సినిమాలు రికార్డ్ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లు క్రిప్టోలో తీసుకునేవాడు. బిహార్కు చెందిన అర్సలాన్ అహ్మద్ ఫ్రెండ్స్ తో కలిసిథియేటర్లలో రికార్డింగ్ చేసి, SendGB.com ద్వారా లింక్లు షేర్ చేశాడు. ప్రతి సినిమాకు 135 డాలర్లు తీసుకునేవాడు. వీరందరి ని అరెస్టు చేసిన పోలీసులు సీపీయూ, హార్డ్ డిస్కు, మొబైల్ ఫోన్లు, ల్యాప్టాప్లు, పెన్ డ్రైవ్లు, మెమరీ కార్డులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పైరసీ రెండు రకాలుగా..** సినిమా పైరసీప్రధానంగా రెండు మార్గాల్లో జరుగుతోం ది. ఒకటి.. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి సినిమా కాపీ లీక్ అవడం. మరొకటి, క్యామ్ రిలీజ్లు.. అంటే థియేటర్లో సినిమా మొదటి రోజు సీక్రెట్ కెమెరాలు, స్మార్ట్ ఫోన్లలో రికార్డ్ చేసి లీక్ చేయడం. ఈ విధానం వలన థియేటర్లలో ప్రదర్శనలో ఉన్నప్పుడే సినిమాలు పైరసీ అవుతున్నాయని పోలీసులు తెలిపారు.

**డిజిటల్ డెలివరీ ప్లాట్ ఫామ్లు సెక్యూరిటీ పెంచండి :** హైదరాబాద్ నగర పోలీసులు ఇటీవలి కాలంలో పైరసీ రాకెట్ను ఛేదించిన నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రముఖులతో సీపీ సీవీ ఆనంద్ సోమవారం మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు సినీ హీరోలు, నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిజిటల్ డిస్ట్రిబ్యూటర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో పోలీసులు.. నేరాలు ఎలా జరుగుతున్నాయి.. పైరసీ కేసుల దర్యాప్తు ఫలితాలు వివరించారు. అధికారులు ఇటీవలి దర్యాప్తులో బయటపడిన రెండు ప్రధాన పైరసీ మెథడ్స్ను పోలీసులు వివరించారు. డిజిటలాట్ఫామ్ల ద్వారా, థియేటర్ ప్రింట్ల ద్వారా సినిమా పైరసీ అవడానికి ఎక్కువ అవకాశం ఏర్పడుతోందన్నారు. వీటిని నియంత్రించడానికి సెక్యూరిటీని పెంచుకోవాలని చెప్పారు.

# ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతా.

## ఇప్పటివరకు పార్టీ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోలే : కవిత

హైదరాబాద్ : పార్టీ ఏర్పాటుపై ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, ప్రజలు కోరుకుంటే తప్పకుండా పార్టీ పెడతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రస్తుతం జాగృతి బలోపేతం కోసం పనిచేస్తున్నామన్నారు. తెలంగాణ జాగృతి యూకే శాఖ ఆధ్వర్యంలో సోమవారం లండన్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కవిత పాల్గొన్నారు. అనంతరం తనకు పార్టీలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు.



# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు

## మృతి చెందిన వారి కుటుంబాలకు హెల్త్ కార్డులు అందజేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

## సంక్షేమ నిధి చెక్కుల పంపిణీలో మంత్రి సీతక్క

ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు కేటాయించాలని, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు అందజేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. సెప్టెంబర్ 29న నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో పలువురికి జర్నలిస్టుల సంక్షేమ నిధి చెక్కులు అందజేసి మాట్లాడారు. జర్నలిస్టులకు ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు తెలంగాణ మీడియా అకాడమీ ఆర్థిక చేయూత అందించడం అభినందనీయమని, దీని వల్ల ఆయా కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుంద న్నారు. జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నిర్వ హిస్తున్న శిక్షణా శిబిరాలు వారికి ఎంతో ఉపయోగ పడతాయని చెప్పారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సీ. హెచ్.ప్రియాంక మాట్లాడుతూ... జర్నలిస్టుల సౌకర్యార్థం కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి సూచన మేరకు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పౌర సంబంధాల అధికారులకు మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్టు వెల్లడించారు.



**మరణించిన జర్నలిస్టుల కుటుంబానికి రూ.లక్ష** : మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబానికి రూ. లక్ష చొప్పునఆర్థిక సహాయం చేస్తున్నట్టు మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 29న 18 మంది జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కులు అందజేశామని, ఐదు సంవత్సరాల వరకు పెన్షన్ మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రమాదాలు, దీర్ఘకాలికంగా అనారోగ్యం బారిన పడిన ఆరుగురు జర్నలిస్టులకు రూ.లక్ష చొప్పున, మరో జర్నలిస్టుకు రూ.50 వేలు, మొత్తంగా రూ.24.50 లక్షలు ఆర్థిక సాయం అందజేసినట్టు వెల్లడించారు. జర్నలిస్టుల్లో వృత్తి నైపుణ్యాన్ని పెంచేందుకు ఇప్పటికే కొన్ని జిల్లాల్లో శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు. ఏఐ, సోషల్ మీడియాపై అవగాహన కల్పిం చామని, ఉర్దూ, గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేక వర్క్షాప్లు నిర్వహి స్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

# చెరువంతా ఎర్రని రంగు.. ఎందుకిలా... అసలేమైంది ?




నల్లకుంట చెరువులోని రంగుమారిన కలుషిత నీరు వరి పొలాలను ముంచెత్తిందంటూ సంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు చేసిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

**ఘాటైన వాసనతో ఉక్కిరిబిక్కిరి :** హైదరాబాద్-నర్సాపూర్ జాతీయ రహదారిపై ఈ గ్రామం ఉంది. రసాయనాలతో కూడిన వ్యర్థ జలాలు చేరి నల్లకుంట చెరువులోని నీరు తీవ్రంగా కలుషితమైందని, ఈ నీరే పంట పొలాలను ముంచెత్తిందంటూ ఆ వీడియోలో రైతు ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని పాడు చేసే హక్కు ఎవరికీ లేదు. ఇక్కడ గాలి, నీరు పూర్తిగా కలుషితమయ్యాయి అంటూ అక్కడి రైతులు ఆందోళన చెందుతున్నారు. నల్లకుంట చెరువు దగ్గరికి వెళ్లినప్పుడు అక్కడ రెండు నిమిషాలు కూడా ఉండలేక పోయాను. ముక్కుకు కర్చీఫ్ కట్టుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించాల్సి వచ్చింది. నల్లకుంటలోని నీరంతా ఎరుపు రంగులోకి మారిపోయింది. ఈ చెరువు దాదాపు 22 ఎకరాల్లో విస్తరించింది. చెరువుకు ఒకవైపు ఎయిర్ ఫోర్స్ అకాడమీ గోడ ఉంది. మూడువైపులా చెరువు చుట్టూ తిరిగి పరిశీలించినప్పుడు, నీరంతా ఎరుపు రంగులోనే కనిపించింది. ఎయిర్ ఫోర్స్ అకాడమీ వైపున్న గోడ కింద నుంచి నల్లకుంటలోకి నీరు వచ్చేందుకు వీలుగా ఇన్ లైట్ జాలీలు కనిపించాయి.

**రైతుల ఆరోపణలపై 'హెటిరో' ఏం చెబుతోంది?** నల్లకుంట చెరువులోకి రసాయన వ్యర్థ జలాలు చేరడం వల్లే నీరంతా కలుషితంగా మారిందని స్థానిక రైతులు చెబుతున్నారు. కలుషిత జలాలు, హెటిరో డ్రగ్స్ యూనిట్-1 నుంచి ఎయిర్ ఫోర్స్ అకాడమీ ప్రాంతంలోకి వస్తున్నాయి. అక్కడి నుంచి నల్లకుంటలోకి ఆ నీరు చేరుతోంది అని స్థానిక రైతులు చెప్పారు. వందలాది ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు చెప్పారు.

నల్లకుంట చెరువును మా ప్రతినిధులు సందర్శించినప్పుడు, హెటిరో డ్రగ్స్ నుంచి కాలుష్య జలాలు చెరువులోకి వస్తున్నట్లు రైతులు చెప్పారు. అయితే, తమ కంపెనీ నుంచి కాలుష్య వ్యర్థ జలాలు నల్లకుంటలోకి చేరుతున్నాయన్న రైతుల ఆరోపణలను హెటిరో డ్రగ్స్ కంపెనీ ఖండించింది. దీని గురించి హెటిరో డ్రగ్స్ కంపెనీ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ నాగరాజు మీడియాతో మాట్లాడారు. మా కంపెనీ నుంచి ఎలాంటి వ్యర్థ జలాలను బయటకు పంపడం లేదు. జీరో లిక్విడ్ డిశ్చార్జ్ సిస్టమ్(వ్యర్థ జలాలను పూర్తి స్థాయిలో శుద్ధి చేసే వ్యవస్థ) మాకు ఉంది. కంపెనీలో ఉత్పత్తయ్యే కాలుష్య జలాలను మేమే శుద్ధి చేసి వాడుకుంటున్నాం అని ఆయన చెప్పారు. హెటిరో నుంచి ఎరుపురంగులోని కాలుష్య జలాలు, నల్లకుంటలోకి వస్తున్న విషయాన్ని మొదట స్థానిక రైతులు గుర్తించారు. నల్లకుంటకు, హెటిరో డ్రగ్స్ పరిశ్రమకు మధ్య ఎయిర్‌ఫోర్స్ ప్రాంతం ఉంది. అక్కడ పూర్తిగా చెట్లు పెరిగి అడవిని తలపిస్తోంది. కాలుష్య జలాలు ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలుసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, ఎయిర్ ఫోర్స్ స్థలంలోకి ప్రవేశించడంపై నిషేధాజ్ఞలు ఉండటంతో ఆ ప్రాంతంలోకి వెళ్లలేకపోయాం.

**చెరువు నీటినంతా తీసేశారు :** నల్లకుంట చెరువు,

2012లోనూ ఇదే తరహాలో పూర్తిగా కలుషితమైందని రైతులు చెప్పారు.ఆ సమయంలో పొల్యుషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేయడంతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు.నల్లకుంటలోకి కాలుష్య జలాలు చేరాయని గుర్తించిన కాలుష్య నియంత్రణ మండలి, 2013 మార్చిలో హెటిరో సంస్థకు నోటీసులు జారీ చేసింది.కాలుష్య జలాలను పూర్తిగా చెరువు నుంచి తొలగించాలని ఆదేశించింది.పొల్యుషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చిన ఆదేశాల మేరకు నల్లకుంటలో చేరిన కాలుష్య జలాలను హెటిరో డ్రగ్స్ కంపెనీ తొలగించింది అని బోర్డుకు హెటిరో డ్రగ్స్ కంపెనీ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ 2013 అక్టోబరులో నివేదిక సమర్పించారు.అప్పట్లో మేం పెద్ద ఎత్తున ఉద్యమం చేశాం. ప్రభుత్వ ఆదేశాలతో వాటర్ ట్యాంకర్లు పెట్టి కలుషితమైన చెరువు నీటిని కంపెనీ తోడేసింది అని దోమడుగు గ్రామానికి చెందిన రైతులు మీడియతో చెప్పారు.ఆ తర్వాత కూడా చాలాసార్లు కలుషిత నీటి సమస్య ఏర్పడిందని రైతులు చెప్పారు.ఏటా ఇదే సమస్య వస్తోంది. కానీ ఈసారి తీవ్రంగా ఉంది. చెరువులో నీరు పూర్తిగా రంగు మారిపోయింది అని అన్నారు.

# కొత్త కొత్వాల్ గా విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్




హైదరాబాద్: నగర పోలీసు కమిషనర్గా 1996 బ్యాచ్ ఐపీఎస్ అధికారి విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్ ను నియమిస్తూ ప్రభుత్వం సెప్టెంబర్ 27న ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పని చేస్తున్న సీవీ ఆనంద్ ను హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా 23 మంది ఐపీఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో.. హైదరాబాద్ కమిషనరేట్లో కీలకమార్పుచేర్పులు చోటు చేసుకున్నాయి. అదనపు సీపీగా (శాంతిభద్రతలు) పని చేస్తున్న విక్రమ్సింగ్ మాన్ను అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ గా నియమించింది.ఈ స్థానంలో తఫ్సీర్ ఇక్బాల్ను సంయుక్త సీపీ హోదాలో నియమించింది. ప్రస్తుతం సీఐడీలో ఐజీ హోదాలో ఉన్న ఎం.శ్రీనివాసులుకు అదనపు సీపీ (నేరాలు, సిట్)గా పోస్టింగ్ ఇచ్చింది. ఇక్కడ పని చేస్తున్న పి.విశ్వప్రసాద్ ఇటీవల తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) సభ్యులుగా నియమితులైన విషయం విదితమే. వెస్టన్ డీసీపీగా పని చేస్తున్న ఎస్ఎం విజయ్కుమార్ సిద్ధిపేట పోలీసు కమిషనర్ వెళ్తున్నారు. ఆ స్థానంలోకి రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ బదిలీ అయ్యారు. సిద్ధిపేట సీపీ డాక్టర్ బి.అనురాధ ఎల్బీనగర్ జోన్ డీసీపీగా వస్తున్నారు. నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ రాజేంద్రనగర్ డీసీపీగా బదిలీ అయ్యారు. ఏసీబీలో పని చేస్తున్న రీతిరాజ్ను మాదాపూర్ డీసీపీగా ప్రభుత్వం నియమించింది.

కర్ణాటకలోని హుబ్లీకి చెందిన వీసీ సజ్జనార్ అక్కడి జీజీ కామర్స్ కాలేజీలో బీకాం పూర్తి చేశారు. ధారవాడ్లోని కర్ణాటక విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ పట్టా పొందారు. 1996లో ఐపీఎస్ కు ఎంపికయ్యారు. 2018 నుంచి ఆగస్టు 2021 వరకు కీలకమైన సైబరాబాద్ పోలీస్ కమిషనర్గా పని చేశారు. సెప్టెంబర్ 2021లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. అక్కడ ఉంటూనే బెట్టింగ్ యాప్స్పై 'హ్యాష్ ట్యాగ్ సే నో టు బెట్టింగ్ యాప్స్' పేరుతో సోషల్ మీడియాలో పెద్ద ఉద్యమమే చేశారు. దీంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్స్పై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసింది.

# డీఎస్పీగా పంక్చర్ షాప్ యజమాని కూతురు





ములుగు జిల్లాలోని జేడీ మల్లంపల్లికి చెందిన అల్లెపు సరోజన సమ్మయ్య దంపతుల కుమార్తె మౌనిక గ్రూప్1 లో 315వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికైంది. నిరుపేద కుటుంబానికి చెందిన మౌనిక తల్లి సరోజన కూలీ పనులు చేస్తుండగా, తండ్రి సమ్మయ్య పంక్చర్ షాపు నడిపిస్తున్నాడు. 2020లో డిగ్రీ పూర్తిచేసిన మౌనిక ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానే గ్రూప్ ! లో ర్యాంక్ సాధించింది.

# పాలవ్యాపారి కూతురు...

పాల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించే వ్యక్తి కూతురు నాగర్ కర్నూల్లో టెన్త్ చదివిన కవిత బాసర ట్రిపుల్ ఐటీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డీఎస్పీగా ఎంపికైంది. వనపర్తి జిల్లా రేవల్లి మండలం శానాయిపల్లి గ్రామానికి చెందిన మండ్ల నాగయ్య, పార్వతమ్మల చిన్న కూతురు మండ్ల కవిత గ్రూప్ 1లో 48వ ర్యాంక్ సాధించి డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికైంది. 2014లో నాగ పూర్తి చేసింది. తర్వాత గ్రూప్ 1కు ప్రిపేర్ అయి డీఎస్పీగా ఎంపికైంది

**జూనియర్ అసిస్టెంట్ నుంచి డీఎస్పీ స్థాయికి...** నిర్మల్ జిల్లా భైంసా మండలం వాన ల్పాడు గ్రామానికి చెందిన కర్రెమొల్ల సంపత్రెడ్డి గ్రూప్ 4లో సెలెక్ట్ అయి ఉస్మానియా యూ నివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తు న్నాడు. ఓ వైపు పనిచేస్తూనే మరో వైపు గ్రూప్ 1కు ప్రిపేర్ అయ్యాడు. రెండు రోజుల కింద వెలువడిన ఫలితాల్లో 59వ ర్యాంక్ సాధించి డీ ఎస్పీగా ఎంపికయ్యాడు. సివిల్స్ సాధించడమే తన లక్ష్యమని చెబుతున్నాడు.

**తహసీల్దార్ గా పనిచేస్తూనే...** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహసీ ల్దార్ గా పనిచేస్తున్న నా గార్జునరెడ్డి గ్రూప్ 1లో 93వ ర్యాంక్ సాధించి కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషన ర్గా ఎంపికయ్యాడు. నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలో ని బోయగూడెం గ్రామానికి చెందిన నాగార్జునరె డి 2008లో ఎస్జీటీ. 2011లో అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్గా. 2012లో గ్రూప్ 2 ఆఫీసర్గా ఎంపికయ్యాడు. తల్లి జయమ్మ, భార్య కల్పన ఇచ్చిన ప్రోత్సాహంతోనే గ్రూప్ 1కు ఎంపికైనట్లు నాగార్జునరెడ్డి తెలిపారు.

**సివిల్స్ కు ప్రిపేర్ అవుతూ...** ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపురానికి చెందిన దైనం పల్లి ప్రవీణ్ గ్రూప్ 1లో 105వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు రజిత, సమ్మయ్య చనిపోవడంతో శానిటేషన్ వర్కర్ పనిచేస్తున్న నాయనమ్మ ఎల్లమ్మ వద్ద ఉంటూ చదువు కొనసాగించాడు.

జాకారం సోషల్ వెల్ఫేర్ గురుకులంలో ఇంటర్ పూర్తి చేసిన ప్రవీణ్, ఉస్మా నియాలో డిగ్రీ, పీజీ కంప్లీట్ చేశారు. రెండు సార్లు యూపీఎస్సీ ఇంటర్వ్యూ వరకు వెళ్లి విఫలమై.. మూడోసారి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాడు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదకారణాలపై ఇష్టమున్నట్లు రాసేస్తరా?

## పలు మీడియా, సోషల్ మీడియా సంస్థల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం




న్యూఢిల్లీ: అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనకు కారణాలపై కొన్ని మీడియా సంస్థలు ఇష్టమున్నట్లు కథనాలు అల్లేసుకుంటున్నారని.. ప్రాథమిక నివేదిక ను చూసి ఏదేదో రాసుకోవడం ఏమిటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. బాధ్యతారహితంగా వ్యవహరించడం తగదని హితవుపలికింది. పైలెట్లు స్విచ్చాఫ్ చేయ డంతోనే విమాన ప్రమాదం జరిగిందంటూ కొన్ని మీడియా సంస్థలు రాస్తున్నాయని.. దర్యాప్తు కొనసా గుతుండగానే ఇలా ఏదో ఒక కన్ క్ల్యూజన్కు రావడం సరి కాదని పేర్కొంది. పైలెట్ల తప్పిదంలేదని పూర్తి నివేదికలో తేలితే అప్పుడు ఆ పైలెట్ల కుటుంబానికి ఏం జవాబు చెప్తారని ప్రశ్నించింది. కథనాలు అల్లుకు నేటప్పుడు వారి కుటుంబాల పరిస్థితిని కూడా అర్థం చేసుకోవాలని సూచించింది. జూన్ 12న ఎయిర్ ఇండియా విమానం గుజరాత్లోని అహ్మదాబాద్ లో కుప్పకూలడంతో 260 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై ఎయిర్క్రాఫ్ట్ యా క్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదికను ఇచ్చింది. కాక్పిట్లో ఏమున్నదో ఆ రి పోర్టులో పేర్కొంది. అయితే.. దీన్ని బట్టి ముఖ్యంగా అంతర్జాతీయ మీడియా పైలెట్ల తప్పిదంతోనే జరి గిందంటూ కథనాలు అల్లాయి. ఈ నేపథ్యంలో.. ఘటనపై స్వతంత్ర దర్యాప్తుకు అనుమతించాలంటూ పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. వీటిపై సెప్టెంబర్ 29న జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వ ర్సింగ్తో కూడిన బెంచ్.. విచారణ జరిపింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రాథమిక నివేదికను బట్టి పైలెట్ల కుటుంబసభ్యుల మనోధైర్యా న్ని దెబ్బతీసేలా కొన్ని మీడియా సంస్థలు కథనాలు రాయడం దురదృష్టకరం, బాధ్యతారాహిత్యం అని పేర్కొంది. స్వతంత్ర దర్యాప్తు అంశంపై వివరణ ఇవ్వా లంటూ కేంద్ర ప్రభుత్వానికి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)కు నోటీసులు ఇచ్చింది. “దర్యాప్తు కొనసాగుతున్నటైమ్లో మీడియా, సోషల్ మీడియా సహా అందరూ సంయమనం పాటించాలి.

బాధితులు గోప్యత, వారి కుటుంబాల గౌరవానికి సంబంధించిన అంశం. వాస్తవం ఏమిటో తుది నివే దికలో తేలుతుంది” అని పేర్కొంది. పిటిషనర్ ‘సేఫ్టీ మ్యాటర్స్ ఫౌండేషన్’ అనే ఎన్జీవో తరఫున సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు

# పేదింటి బిడ్డలు.. గ్రూప్1 ర్యాంకర్లు

ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో పలువురు పేదింటి బిడ్డలు సత్తా చాటారు. ఇప్పటికే పలు ప్రభుత్వ, ప్రైవేట్ కొలువులు చేస్తున్నవారు.. గ్రూప్ 1 ర్యాంక్ సాధించి ఉన్నత ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

**మూడు గ్రూపుల్లో ర్యాంకర్...** సిద్దిపేట జిల్లా గంగాపూర్ గ్రామానికి చెందిన నరిగె స్వామి యాదవ్ గ్రూప్ 1 లో 95వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికయ్యా. డు. చంద్రాపూర్లో హైస్కూల్, బాసర ట్రిపుల్ ఐటీలో బీటెక్, హైదరాబాద్ జేఎన్టీయూలో ఎంటెక్ పూర్తి చేసిన స్వామి యాదవ్ ప్రస్తుతం హైదరాబాద్ లోని తెలంగాణ స్టడీ సెంటర్లో మెంటార్గా పనిచేస్తున్నాడు. ఇటీవల వచ్చిన గ్రూప్ 2లో 110వ ర్యాంక్, గ్రూప్ 3లో 52వ ర్యాంకు సాధించిన స్వామి గ్రూప్ 1లో 95వ ర్యాంక్ సాధించాడు. మూడు సార్లు సివిల్ సర్వీ సెస్ ఇంటర్వ్యూ వరకు వెళ్లిన స్వామి గతేడాది రెండు మార్కుల తేడాతో సివిల్స్ కోల్పోయాడు.

# ఏ ఎన్నికలకైనా మేం సిద్ధం

## గల్లీలో, ఢిల్లీలో బీఆర్ఎస్ కు అనుకూలంగా పరిస్థితులు: కేటీఆర్



ఏ ఎన్నికలు వచ్చినా ఎదుర్కొ నేందుకు సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ర్ అన్నారు. "స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఏ ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు మేం రెడీగా ఉన్నాం. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్ కే అనుకూల పరిస్థితులు ఉన్నాయి. ప్రజలు మార్పు కోరుకుంటు న్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలూ మళ్లీ కేసీఆరే సీఎం కావాలని కోరుకుంటున్నాయి. 2023 ఎన్నికల్లో హైదరాబాద్లో కాంగ్రెస్కు ఒక్క సీటు కూడా దక్క లేదు. ఆనాడు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా మాగంటి గోపినాథ్ ఉన్నారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్ని కలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజార్టీతో గెలిపిస్తారు" అని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేత ప్రదీప్ చౌదరితో పాటు పలువురు లీడర్లు సోమవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, రేవంత్సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమే బాకీ కార్డు ఉద్యమమని కేటీఆర్ పేర్కొన్నారు. "ఇచ్చిన హామీలను ప్రజలు మరచిపోయారని కాంగ్రెస్నేతలు భ్రమపడుతున్నా రు. కానీ ప్రజలు అన్నీ గుర్తుంచుకున్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించాం. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారింది. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుం ది" అని అన్నారు.

హైదరాబాద్ ఆగమైతుంటే కొత్త నగరం కడ్తారంట.. హైదరాబాద్ సిటీ సమస్యలతో ఆగమాగవుతుంటే సీఎం మాత్రం కొత్త నగరం కడతానంటూ ఉపన్యా సాలు ఇస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. "ఉన్న నగరాన్ని ఉద్ధరించలేనివారు కొత్త నగరం కడతామ ని పోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్లో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్లు నిర్మిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదు" అని మండిపడ్డారు. "రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఆగ్రహంగా ఉన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేది. ఇప్పుడు మళ్లీ అవే రోజులు దాపురిం చాయి. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు వచ్చాయి" అని వ్యాఖ్యానించారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ దేశానికి చాటి చెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని పేర్కొన్నారు.

# ఒంటరిగానే పోటీచేస్తం...

## లోకల్ బాడీ ఎలక్షన్స్ అత్యవసరం : బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు



హైదరాబాద్: స్థానిక ఎన్నికలు జరగడం అత్యవసరమని, అవి జరిగితేనే కేంద్రం నుంచి నిధులు వస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు అన్నారు. 42% రిజర్వేషన్లకు తమ పార్టీ మొదటి నుంచి మద్దతు ఇస్తున్నదని, ప్ర భుత్వం ఇటీవల ఇచ్చిన జీవోను స్వాగతిస్తున్నామని చెప్పారు. గతంలోనే ఈ జీవో ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదన్నారు. ఎన్నికలు జరగ కుండా ప్రభుత్వం ఇన్నాళ్లు సాకులతో కాలయాపన చేసిందని విమర్శించారు.

రాంచంద రావు మీడియాతో మాట్లాడారు. కోర్టుకు వెళ్లిన వారెవరో తమకు తెలియదని, ఎన్నికల షెడ్యూల్ ని లబడుతుందనే తాము నమ్ముతున్నామని చెప్పారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలనను చూశారని, కాంగ్రెస్ పాలనను చూశారని, ఇప్పుడు బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తాజా రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం లేనందునే తాము అడ్డుచెప్పడం లేదని చెప్పారు. కాగా, రాష్ట్రంలో ఇకపై జరగబోయే అన్ని ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఎవరితోనూ పొత్తు ఉండబోదని రాంచంద్రరావు తేల్చి చెప్పారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవబోతున్నా మని ధీమా వ్యక్తం చేశారు.

**బీసీ బిల్లులకు 2 సార్లు సంపూర్ణ మద్దతిచ్చాం..** బీసీ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, జాతీయ స్థాయిలో పరిస్థితుల దృష్ట్యా 9వ షెడ్యూల్లో చేర్చ లేదని రాంచంద్రరావు తెలిపారు. ఇదే విషయాన్ని గతంలోనే చెప్పామని అన్నారు. బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించేలా బీజేపీ నేతలు చొరవ చూపాలంటూ సెప్టెంబర్ 29న ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో స్టేట్ ప్రె సిడెంట్ రాంచంద్రరావును బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, గణేష్ చారి, విక్రంగౌడ్, సంఘని మల్లేశ్వర్, శ్రీనివాస్ ముది రాజ్తో పాటు పలువురు నేతలు కలిశారు. ఈ సంద ర్భంగా రాంచంద్రరావు మాట్లాడుతూ.. పంచాయ తీరాజ్ చట్టాన్ని సవరించి, రాష్ట్ర ప్రభుత్వమే బీసీ రిజ ర్వేషన్లు పెంచుతున్నదన్నారు. తమ పార్టీ నుంచి బీసీ బిల్లులకు 2 సార్లు సంపూర్ణ మద్దతు తెలియజేశామని గుర్తుచేశారు. కాగా, రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు మద్దతు ఇచ్చిన బీజేపీ ఎమ్మెల్యేలు తర్వాత సైలెంట్ అయ్యారని జాజుల పేర్కొన్నారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్కు పంపి నెల రోజులు అవుతున్నా ఇంత వరకు ఆమోదించలేదన్నా రు. బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు గవర్నర్ను కలిసి.. బిల్లును ఆమోదించే లా కోరాలని రాంచంద్రరావును జాజుల కోరారు. బీసీ సంఘాలు ఇచ్చిన వినతిని రాష్ట్ర పార్టీ కోర్ కమిటీలో చర్చించి, గవర్నర్ను కలిసే ప్రయత్నం చేస్తామని రాంచంద్రరావు హామీ ఇచ్చారు.

# ఓసీ నేతలకు నిరాశ..

## అంచనాలు తప్పిన రిజర్వేషన్లు... రాజకీయ భవిష్యత్తుపై ఆందోళన




రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక మైన ఘట్టం ముగిసింది. రిజర్వేషన్లపై స్పష్టత రాగా, ఎలక్షన్స్ కు రంగం సిద్ధమైంది. అయితే రాష్ట్రంలో రిజర్వేషన్ల వివరాలు వెల్లడ య్యాక.. కొన్నేండ్లుగా రాజకీ యాల్లో చురుగ్గా ఉన్న జనరల్ కేటగిరి అభ్యర్థులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తమకు అను కూలంగా రిజర్వేషన్లు లేకపోవ డంతో తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపో యారు. ప్రతి జిల్లాలో కొన్ని జెడ్పీటీసీ స్థానాలు మాత్రమే జనరల్ కేటగిరికి రిజర్వ్ అయ్యాయి. వాటిలోనూ మహిళలకు రిజర్వ్ కావడంతో పురుషులకు పోటీ చేయడానికి ఒకటీ, రెండు స్థానాలు మాత్రమే మిగిలాయి. ఆ ఒకటీ, రెండు మండలాల్లోని ఓసీ నాయకులు మినహా మిగిలిన మండలాల్లోని నాయకులందరు తాము ఇక ఏం చేయాలనే దానిపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**అంచనాలు తలకిందులు..** జెడ్పీటీసీ లేదా ఎంపీపీ లేదా సర్పంచ్ ఇలా ఏదో ఒకటి అయినా తమకు అనుకూలమైన రిజర్వేషన్ వస్తుందని చాలా మంది నాయకులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగా ప్రిపేర్ అయ్యారు. కానీ వారికి ఒక్క పదవి కూడా అనుకూలమైన రిజర్వేషన్ రాకపోవడంతో నిరాశ చెందారు. ఎమ్మెల్యే స్థానం తమకు దక్కే అవకాశాలు లేవని, మార్కెట్ కమిటీలు కూడా రిజర్వేషన్ విధానం ఉందని, ఇక స్థానిక సంస్థలైన జెడ్పీటీసీ లేదా ఎంపీపీ కి ప్రయత్నిద్దామని అనుకుంటే.. రిజర్వేషన్లు అను కూలంగా రాకపోవడంతో ఆందోళన చెందుతు న్నారు. రాజకీయంగా ఎదిగే అవకాశం ఉన్న తరుణంలో, రిజర్వేషన్లతో అంచనాలు తలకిం దులు కావడంతో నిట్టూరుస్తున్నారు.

**అధికార పార్టీలోనే అధికం** : ఈ సమస్య ఎక్కువగా అధికార పార్టీలోని ఓసీ నాయకులకే ఎక్కువగా ఉన్నది. ఇన్నాళ్లు ఆర్థికంగా కష్టనష్టాలకు ఓర్చామని, తమ ఎమ్మెల్యేను గెలిపించడంలో తీవ్రంగా కృషి చేశామని, ఆర్థికంగా ఖర్చు కూడా పెట్టుకున్నామని, ఇప్పుడు అలాంటి అవకా శాలు లేకపోవడంతో ఏం చేయాలంటూ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్ల వివరాలను తెలిసినప్పటి నుంచి తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్నారు. వారి అను చరులు, పెద్ద నాయకులతో చెప్పి గోడు వెల్ల బోసుకుంటున్నారు. ఎన్నికల సమయం లో తమకు ఎంపీపీ లేదా జెడ్పీటీసీ అవకాశం ఇస్తామని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారని, తీరా రిజర్వేషన్ల వరకు వచ్చే సరికి అనుకూలంగా రాకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. మరో ఐదు సంవత్సరాలు రిజర్వేషన్ల కోసం వేచి చూడటమా? లేక క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలగడమా అనే దానిపైచర్చించుకుంటున్నారు. వ్యాపారం, వ్యవసాయం చేసుకొని పార్ట్ టైంగా రాజకీ యాలు చేసుకుంటే సరిపోతుందని, ఆర్థికంగా బలపడితే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎమ్మెల్యేగా పోటీ చేద్దామని తమను తాము ఓదార్చుకుంటున్నారు. అయితే తమను నమ్ముకొని పార్టీ కేడర్ ఉందని, తాము రాజకీయాల నుంచి వైదొలిగితే వారికి అన్యాయం జరుగుతుందనే ఆలోచన కూడా చేస్తున్నట్లుగా సమాచా రం. పార్టీ కోసం కొన్నేండ్లుగా అప్పులు. సప్పులు చేసి, భూములు అమ్ముకొని, వ్యాపారాల ద్వారా వచ్చిన డబ్బును ఖర్చు చేసి రాజకీయాల్లో తిరిగామని, అటు కుటుంబానికి సమయం కేటాయించకుండా, రాజకీయాలకు పనికి రాకుండా పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# టూరిజం సెంటర్ గా కోటగుళ్లు టెంపుల్

- **ఆలయ అభివృద్ధికి రూ.30 కోట్లతో టూరిజం శాఖ డీపీఆర్ రెడీ**
- **త్వరలో కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్స్**
- **కాకతీయ కళా సంపద భావి తరాలకు తెలిసేలా ప్లాన్**
- **నిర్మల్ కోట అభివృద్ధిపైనా ఫోకస్.. డీపీఆర్ కోసం స్పెషల్ టీమ్స్**





తెలంగాణ చరిత్ర,కాకతీయ కళా వైభవానికి ప్రతీకగా నిలిచే కోటగు ళ్లు టెంపుల్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందు కు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో కోట గుళ్లు ఆలయం ఉంది. కాకతీయుల కాలంనాటి ఈ ఆలయం వారి కళా నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. రాతి కట్టడాలు, శిల్ప కళ, నిర్మాణ శైలి నాటి గొప్పదనాన్ని చాటుతున్నది. ఈ ఆలయానికి పర్యాటక శోభను తేవడంతోపాటు చారిత్రక కట్టడా లను రక్షించి భావితరలకు పరిచయం చేయాలని పర్యాటకశాఖ సంకల్పించింది. ఈ మేరకు ఆలయ పునరుద్ధరణకు అవసరమైన పనులకు డీటైల్డ్ ప్రా జెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను రూపొందించింది. పర్యాట కులకు మౌలిక వసతులు కల్పించేలా కూడా ప్లాన్ రెడీ చేసింది. శిథిలమైన గోడలు, శిల్పాల పునరు ద్ధరణ, లైటింగ్, సౌండ్ షో, హోటల్, గెస్ట్ హౌజ్ లు, వాక్ వేలు, పార్కు, టాయిలెట్లు, తాగునీటి సౌకర్యాలు, రోడ్లు, పార్కింగ్ వంటి ఇతర సౌక ర్యాలు కల్పించనున్నారు. కాకతీయ శిల్పకళను ప్రదర్శించే మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నా రు. ఈ మేరకు రూ.30 కోట్ల అంచనా వ్యయంతో డీపీఆర్ సిద్ధం చేయగా.. త్వరలో ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించనున్నారు. కోటగుళ్లు ను రామప్ప ఆలయం (యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్) తో లింక్ చేసి పర్యాటక సర్క్యూట్ను ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే మేడారం. రామప్ప ఆలయానికి టూరిస్టు వస్తుం డగా.. ఈ మార్గంలో ఉన్న కోటగుళ్లను కూడా అభివృద్ధి చేస్తే పర్యాటకుల సంఖ్య మరింతగా పెరిగే చాన్స్ ఉంది. ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరడంతోపాటు స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**నిర్మల్ కోట అభివృద్ధిపైనా ఫోకస్.. :** కోటగుళ్లుతో పాటు నిర్మల్ జిల్లా కేంద్రంలోని చా రిత్రక నిర్మల్ కోటను కూడా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. నిర్మల్ ఫోర్ట్ (శ్యామ్ ఫోర్ట్) కూడా కాకతీయులకాలం నాటిదే. ఈ పురాతన కోట ఇప్పుడు శిథి లావస్థలో ఉంది. దీన్ని పునరుద్ధరించి టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలని పర్యాటక శాఖ భావిస్తున్న ది. ఫోర్టు అవసరమైన పనులకు డీపీఆర్ రెడీ చేస్తున్నారు.

ఇందుకోసం పర్యాటక శాఖ ప్రత్యేక టీమ్లను నిర్మలకు పంపించింది. ఫోర్ట్ మరమ్మ తులు, లైటింగ్ సిస్టమ్, పాత్వేలు, క్యాఫెటీరి యా. తాగునీరు, టాయిలెట్లు. ల్యాండ్ స్కేపింగ్ పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నా రు. ఫోర్ట్ కు 15 కి.మీ. దూరంలో మరో 4 ఫోర్టు (ఖిల్లా గుట్ట, భైరవ గుట్ట, బటీస్ గఢ్, సోనాగఢ్) ఉన్నాయి. వీటిని బాసర, కుంటాల జలపాతం, కడెం ప్రాజెక్ట్ తో లింక్ చేసి సర్క్యూట్ చేయాలని పర్యాటక శాఖ భావిస్తోంది. రాష్ట్రంలో 27 పర్యా టక సర్క్యూట్లు ఏర్పాటు చేస్తుండగా.. వీటిలో టెంపుల్, హెరిటేజ్, ఎకో టూరిజం వంటివి ఉన్నాయి. కోటగుళ్లు, నిర్మల్ ఫోర్ట్ హెరిటేజ్ కే టగిరీలోకి వస్తాయి.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదకారణాలపై ఇష్టమున్నట్లు రాసేస్తరా?

## పలు మీడియా, సోషల్ మీడియా సంస్థల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం




న్యూఢిల్లీ: అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనకు కారణాలపై కొన్ని మీడియా సంస్థలు ఇష్టమున్నట్లు కథనాలు అల్లేసుకుంటున్నారని.. ప్రాథమిక నివేదిక ను చూసి ఏదేదో రాసుకోవడం ఏమిటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. బాధ్యతారహితంగా వ్యవహరించడం తగదని హితవుపలికింది.

పైలెట్లు స్విచ్చాఫ్ చేయ దంతోనే విమాన ప్రమాదం జరిగిందంటూ కొన్ని మీడియా సంస్థలు రాస్తున్నాయని.. దర్యాప్తు కొనసా గుతుండగానే ఇలా ఏదో ఒక కన్ క్ల్యూజన్కు రావడం సరి కాదని పేర్కొంది. పైలెట్ల తప్పిదంలేదని పూర్తి నివేదికలో తేలితే అప్పుడు ఆ పైలెట్ల కుటుంబానికి ఏం జవాబు చెప్తారని ప్రశ్నించింది. కథనాలు అల్లుకు నేటప్పుడు వారి కుటుంబాల పరిస్థితిని కూడా అర్థం చేసుకోవాలని సూచించింది. జూన్ 12న ఎయిర్ ఇండియా విమానం గుజరాత్లోని అహ్మదాబాద్ లో కుప్పకూలడంతో 260 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై ఎయిర్క్రాఫ్ట్ యా క్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదికను ఇచ్చింది. కాక్పిట్లో ఏమున్నదో ఆ రి పోర్టులో పేర్కొంది. అయితే.. దీన్ని బట్టి ముఖ్యంగా అంతర్జాతీయ మీడియా పైలెట్ల తప్పిదంతోనే జరి గిందంటూ కథనాలు అల్లాయి. ఈ నేపథ్యంలో.. ఘటనపై స్వతంత్ర దర్యాప్తుకు అనుమతించాలంటూ పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. వీటిపై సెప్టెంబర్ 29న జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వ ర్సింగ్తో కూడిన బెంచ్.. విచారణ జరిపింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రాథమిక నివేదికను బట్టి పైలెట్ల కుటుంబసభ్యుల మనోధైర్యా న్ని దెబ్బతీసేలా కొన్ని మీడియా సంస్థలు కథనాలు రాయడం దురదృష్టకరం, బాధ్యతారాహిత్యం అని పేర్కొంది. స్వతంత్ర దర్యాప్తు అంశంపై వివరణ ఇవ్వా లంటూ కేంద్ర ప్రభుత్వానికి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)కు నోటీసులు ఇచ్చింది. "దర్యాప్తు కొనసాగుతున్నటైమ్లో మీడియా, సోషల్ మీడియా సహా అందరూ సంయమనం పాటించాలి. బాధితులు గోప్యత, వారి కుటుంబాల గౌరవానికి సంబంధించిన అంశం. వాస్తవం ఏమిటో తుది నివే దికలో తేలుతుంది" అని పేర్కొంది. పిటిషనర్ 'సేఫ్టీ మ్యాటర్స్ ఫౌండేషన్' అనే ఎన్జీవో తరపున సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు

# తల్లి తండ్రులను పట్టించుకోకపోతే ఆస్తిపై హక్కుండదు: సుప్రీంకోర్టు




తల్లిదండ్రుల పోషణను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు ఉండదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2007లో కేంద్రం తెచ్చిన 'పేరెంట్స్, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' ప్రకారం పేరెంట్సు ఆస్తులను తిరిగి ఇప్పించే అధికారం ట్రైబ్యునళ్లకు ఉందని పేర్కొంది. తమను ఇంట్లోకి రానివ్వడం లేదంటూ మధ్యప్రదేశ్కు చెందిన వృద్ధదంపతులు కోర్టుకెళ్లగా ఆస్తి తిరిగివ్వాలని కుమారుడిని ఆదేశిస్తూ తీర్పిచ్చింది.

# అమల్లోకి ఎన్నికల కోడ్

## గ్రామాలకే పరిమితం.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఉండదు




హైదరాబాద్: రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ను విడుదల చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమ ల్లోకి వచ్చింది. షెడ్యూల్ విడుదలైన సమయం నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఈ నియమావళి వర్తిస్తుంది. దీని ప్రకారం.. ప్రభు త్వం లేదా పాలక పక్షానికి చెందిన నాయకులు కొత్త పథకాలను ప్రకటించడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఓటర్లను ప్రభావితం చేసే కా ర్యక్రమాలు చేపట్టడానికి వీలు లేదు. జిల్లా కలెక్ట ర్లు, స్థానిక ఎన్నికల అధికారులు కోడ్ అమలును పర్యవేక్షిస్తారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్ప టికీ, సాధారణ పరిపాలనలో ప్రజలకు అందించే సేవలు నిలిచిపోవని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ముఖ్యంగా, ఎన్నికల ప్రకటనకు ముందే ప్రారం భించిన, మంజూరైన పాత పథకాలు, అభివృద్ధి పనుల కొనసాగింపునకు ఎటువంటి ఆటంకం ఉండదని తెలిపింది. అయితే, ప్రభుత్వ ఖర్చుతో కొత్త పనులకు శ్రీకారం చుట్టడం, మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వాహనాల్లో ప్రచా రానికి వెళ్లడం వంటి వాటిపై కోడ్ పరిమితు లు ఉంటాయంది. స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో కోడ్ కేవలం గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమైంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఇది వర్తించదు. పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వం యథావిధిగా పాలనా వ్య వహారాలు కొనసాగించుకోవచ్చునని ఎస్ఈసీ అధికారులు తెలిపారు.

**కొనసాగనున్న ఇద్దరు పిల్లల నిబంధన** : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలిచిన అభ్యర్థుల అర్హతకు సంబంధించిన నిబంధనల్లో ఎలాంటి సడలింపు లేదు. ముఖ్యంగా, అభ్యర్థుల కుసంబంధించి గతంలో అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' కొనసాగనుంది. పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే ఒకే కాన్పులో కవలలు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు జన్మించి, దాంతో పిల్లల సంఖ్య ఇద్దరి కంటే పెరిగితే, ఆ కాన్పును ఒకే సంతానంగా పరిగణిస్తారు (చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం). మరోవైపు ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ సంతానం లిమిట్ ఎత్తివేశారు. 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయా న్ని టచ్ చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా దీన్ని మార్చలేదు. ఈ నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. అయితే అది కార్యరూపం దాల్చలేదు.

# సైబర్ క్రైమ్ బాధితులకు రీఫండ్లో జాప్యం

- **కోర్టుల ఆర్డర్లు కూడా పట్టించుకోని బ్యాంకులు !**
- **సైబర్ క్రైమ్ పోలీసుల చుట్టూ తిరుగుతున్న బాధితులు**

హైదరాబాద్: సైబర్ క్రైమ్స్ బాధితులకు కొత్త కష్టం వచ్చి పడింది. వారు కోల్పోయిన డబ్బును రిఫండ్ చేయడానికి బ్యాంకులు చుక్కలు చూపిస్తున్నా యి. కోర్టు ఆర్డర్లను సైతం లెక్క చేయకుండా వెరిఫికేష న్ పేరిట జాప్యం చేన్నాయి. ఈ ఏడాది 4,539 కేసుల్లో రూ.12.94 కోట్లు రిఫండ్ కావాల్సి ఉంది. అయితే, చాలా కేసుల్లో ఇంకా తమ డబ్బు తమ చేతిలోకి రాలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఎన్ని మార్లు రిమైండర్లు పంపినా, బ్యాంకుల నోడల్ ఆఫీస ర్లు స్పందించడం లేదు. దీంతో బాధితులకు నెలల తరబడి ఎదురుచూపులే మిగులుతున్నాయి.

**ఫ్రీజ్ నుంచి రిఫండ్ వరకు..** ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఆన్లైన్ స్కామ్లు సహా ప్రతి సైబర్ నేరానికి సంబంధించి సైబర్ క్రైమ్ పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. హెల్ప్ లైన్ 1930 లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ (www.cyber-crime.gov.in) ఫిర్యాదులు చేస్తే, 'గోల్డెన్ అవర్ (గంట లోపు) 'లో అకౌంట్లు ఫ్రీజ్ చేసి, డబ్బును హోల్డ్ చేస్తున్నారు. లోక్ అదాలత్, స్థానిక కోర్టుల్లో పిటీషన్ దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా రిఫండ్ ఆర్డర్లు జారీ చేయిస్తున్నారు. కోర్టులు కూడా బాధితులు తెలిపే వివరాల ఆధారంగా రిఫండ్ ఆర్డర్లు జారీ చేస్తున్నా యి. ఏ అకౌంట్ నుంచి ట్రాన్సాక్షన్ జరిగాయో, అదే అకౌంట్లో రిఫండ్ చేయాలని బ్యాంకులకు ఆదేశి స్తున్నాయి. కానీ, ఈ ఆర్డర్లు బ్యాంకుల చేతిలో పడినా, అమలు జరగడం లేదు. సైబర్ క్రైమ్ పోలీసులు నోడల్ ఆఫీసర్లకు మెయిల్స్ ద్వారా రిమైండర్లు పంపు తున్నా.. బ్యాంకులు ఎస్ఓపీ (స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొ సీజర్) పేరిట ఆలస్యం చేస్తున్నాయి. పదుల సంఖ్యలో కోర్టు ఆర్డర్లు ఉండడంతో సీరియల్ ప్రకారం చేస్తామ ని చెప్తున్నారు. దీంతో బాధితులు పోలీసుల చుట్టూ తిరుగుతూ, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, ఉన్నతాధికా రులపై ఒత్తిడి తెవాల్సి వస్తున్నది.




# వైద్య పరిషత్ ఆస్పత్రుల్లో 50 పీజీ సీట్లు

## ప్రత్యేక కాలేజీలుగా ఏర్పాటు.. 6 ప్రాంతీయ ఆస్పత్రుల ఎంపిక

హైదరాబాద్, : తెలంగాణ వైద్యవిధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని ఆరు ప్రాంతీయ ఆస్పత్రుల్లో కొత్తగా మొత్తం 50 పీజీ సీట్లతో ప్రత్యేక కళాశాలల(స్టాండ్ ఎలోన్ కాలేజీ)ను ఏర్పాటు చేయాలని ప్రభు త్వం నిర్ణయించింది. 2026 విద్యా సంవత్సరం నుంచి వీటిని అందుబాటులోకి తేనుంది. ఈ మేరకు సోమవారం వైద్య ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు టీవీవీపీ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రత్యేక కాలేజీలకు అదనపు అధ్యాపక సిబ్బందిని మంజూరు చేయాలని ఇప్పటికే టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్కుమార్ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ 50 పీజీ సీట్ల కోసం 25 మంది ప్రొఫెసర్లు, మరో 25 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, ఇంకో 25 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు అవసరమవుతారని లేఖలో పేర్కొన్నారు.

ఈ 50 పీజీ సీట్లలో 6 గైనకాలజీ, 6 పిడియాట్రిక్స్, 6 జనరల్ మెడిసిన్, 12 జనరల్ సర్జరీ, 4 ఈఎన్టీ, 8 ఆర్థోపెడిక్, 2 రేడియాలజీ, 4 ఆప్తమాలజీ, 2 పాథాలజీ ఉన్నాయి. ఈ పీజీ సీట్ల కోసం జాతీయ వైద్య కమిషన్కు త్వరలోనే దరఖాస్తు చేయనున్నట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి.

# కాంగ్రెస్ లో చేరారనేందుకు ఎలాంటి ఆధారాల్లేవు.

- **ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరుఫున అడ్వకేట్ల వాదనలు**
- **అసెంబ్లిలో స్పీకర్ వద్ద మొదటి రోజు విచారణ**
- **పిటిషన్ దారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన లాయర్లు**



హైదరాబాద్: తమ క్లయింట్లు ఇప్పటికీ బీఆర్ఎస్లో నే కొనసాగుతున్నారని, కాంగ్రెస్లో చేరా రనేందుకు ఎలాంటి ఆధారాల్లేవని పార్టీ మారినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరుఫున అడ్వకేట్లు వాదించారు. ఒకవేళ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోతే.. బీఆర్ఎస్ ముఖ్య నేతలు పదే పదే తమ పార్టీకి 38 మంది ఎమ్మెల్యేలున్నారని ఎందుకు చెప్తున్నారని నిలదీశారు. అలాగే, ప్రతినెలా వాళ్ల జీతాల నుంచి రూ. 5 వేలు బీఆర్ఎస్ పార్టీ ఫండు ఎందుకు జమచేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్పై సోమవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ సమక్షంలో విచారణ కొనసాగింది. సెప్టెంబర్ 29న ఉదయం 11 గంటలకు ప్రారంభమై..రాత్రి 8 గంటల వరకు విచారణ నడిచింది. పిటిష న్ దారులైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్.. వారి అడ్వకేట్లతో కలిసి స్పీకర్ ముందు విచారణకు హాజ రయ్యారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణ మోహన్, గూడెం మహిపాల్తో పాటు వారి తరఫున లాయర్లు కూడా అటెండ్ అయ్యారు.

**అభివృద్ధి పనులకోసం కలిస్తే తప్పేంటి ?** మొదటిరోజు ఫిర్యాదుదారులైన పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్ను ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరఫున అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. తమ క్లయింట్లు అయిన ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి ఇప్పటికీ బీఆర్ఎస్లోనే కొనసాగుతున్నారని, కాంగ్రెస్ లో చేరారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని వాదించారు. అభివృద్ధి పనుల కోసం సీఎం రేవంత్రెడ్డిని ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కలిస్తే తప్పేముందని, ఆయన్ని కలిసినప్పుడు ఎమ్మెల్యేల మెడలో వేసిన కండువా జాతీయ జెండా రంగులో ఉందని, అది కాంగ్రెస్ పార్టీది కాదన్నారు. ఈ ఎమ్మెల్యేలు నేటికీ బీఆర్ఎస్లోనే ఉన్నారంటూ పలు ఆధారాలను స్పీకర్ ముందు ఉంచారు. వారు బీఆర్ఎస్లోనే కొనసాగు తున్నందున పిటిషన్ దారుల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోవద్దని, వాటిని తిరస్కరించాలని స్పీకర్ను అడ్వకేట్లు కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరపున అడ్వకేట్లు వేసిన ప్రశ్నలతో ఫిర్యాదుదారులైన బీఆర్ఎస్ఎమ్మెల్యేలు ఒక దశలో అసహనానికి గురయ్యారు. కాగా, వచ్చే నెల 1న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలను.. ఫిర్యాదుదారులైన ఎమ్మెల్యేల అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు.

# బిసిలకు జరుగుతున్న అన్యాయంపై ఎక్కుపెట్టిన శరమే

## హిస్సా ఇజ్జత్ హుకుమత్ పుస్తకం : మాజీ డిజిపి




రాష్ట్రంలోను, దేశంలోనూ బీసీలకు జరుగు తున్న అన్యాయంపై ఎక్కుపెట్టిన శరమే హిస్సా ఇజ్జత్ హుకుమత్ పుస్తకమని మాజీ డీజీపీ, ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ జాతీయ సమన్వయకర్త డాక్టర్ జె. పూర్ణచంద్రరావు అన్నారు. బీసీ రాజ్యాధికార సిద్ధాంతంపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు రాసిన శరమే హిస్సా ఇజ్జత్ హుకుమత్ పుస్తకాన్ని నగరంలోని ద తెలం గాణ ఐఏఎస్ ఆఫీసర్స్ ఇన్స్టిట్యూట్లో పూర్ణ చందర్రావు ఆవిష్కరించి ప్రసంగించారు. బీసీ లకు ఎలా అన్యాయం జరుగుతోందో ఒకే పుస్తకం లో గ్రంథస్థం చేశారు. ఇంతవరకు ఈ అంశంపై సమగ్రంగా ఒక్క పుస్తకం కూడా రాలేదు. శ్రీశ్రీ మహాప్రస్థానానికి చలం ముందుమాట రాస్తారు. అందులో ఈ మహాప్రస్థానాన్ని చదివి, తట్టుకోగల చేవ ఉంటే చదవండి అంటారు. ఇప్పుడు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఈ పుస్తకాన్ని చదివి, తట్టుకోగల చేవ ఉంటే చదవాలి. మిగిలిన వారు అయితే కచ్చితంగా ఈ పుస్తకం చదవాలి. ఒక రాష్ట్రానికి సంబంధించి ఇంత సమగ్రమైన పుస్తకం ఎక్కడా లేదు. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు. సుదీర్ఘకాలం పాటు చిరంజీవి ఐఏఎస్ అధి కారిగా ఉండి, సమగ్రంగా అధ్యయనం చేయడం తోపాటు గత ఏడాదిన్నర కాలంగా అన్ని అంశా లనూ చూసి అర్థం చేసుకుని రాసిన పుస్తకమిది. ఈ పుస్తకం ప్రతి ఒక్కరూ చదవాలి. మనకు మనం న్యాయం చేసుకోవాలంటే ప్రతి బీసీ చద వాల్సిన పుస్తకమే. ఇది మీ చేతికి వచ్చిందంటే అది ఆషామాషీ విషయం కాదు. ఈ ఒక్క పుస్త కం చదివి, ఇందులో మీకు నచ్చిన అంశంతో మీ ప్రసంగం సిద్ధం చేసుకోండి. న్యాయరంగాన్నే తీసుకుంటే, ఇప్పటివరకు జస్టిస్ ఈశ్వరయ్య ఒక్కరే తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. జస్టిస్ కుమరయ్య ఒక్కరే నైజాం కాలంలో నియ మితులై, తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా చేశారు. ఆయన తప్ప బీసీలు ఇంకెవ్వరూ లేరు. పాలక కులానికి చెందినవారు ఉన్నత పదవుల్లోకి వెళ్లేలా అవకాశా లుంటాయి. కానీ, ఒక బీసీ చీఫ్ జస్టిస్ అయ్యే అవకాశం లేనే లేదని పాలనా వ్యవస్థ ఇది. రాజ్యాంగంలో అన్నీ ఉన్నా, అమలయ్యేనాటికి మనం చీఫ్ జస్టిస్ కాలేం. న్యాయరంగంలో ఏమైందన్న విషయం తెలియాలంటే ఈ పుస్తకం చదవాలి. బీసీ ఎస్సీ ఎస్టీలు పై స్థాయికి వచ్చే విధంగా ఎంపిక ప్రక్రియ ఎందుకు లేదు? దానికి కారణమేంటి? మనకు వాటా (హిస్సా) లేదు. దానికి కారణమేంటంటే.. హుకుమత్ (అధికారం) లేదు. తెలంగాణ అసెంబ్లీలోని 119 స్థానాల్లో ఎందరు బీసీలు? బీసీ మెజారిటీ ఎమ్మెల్యేలు లేన ప్పుడు మనం అనుకున్నది ఎలా జరుగుతోంది? ఈ పుస్తకం మనం చదివితే ఈ దేశానికి పట్టిన రోగం...

బీసీలను చిన్నచూపు చూడడమే అని అర్థమవుతుంది. దేశంలో ఉన్న సమస్యలన్నీ పోవాలంటే బీసీలకు అధికారంలో వాళ్ల వాటా దక్కాలి. ఈ పుస్తకం నుంచి మనం ఎంతో నేర్చు కునే అవకాశముంది. మీడియా రంగంలో మన వాటా ఎం? సినిమాల్లో చూసుకుంటే గాయకుల్లో ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం స్థాయికి ఒక బీసీ పైకి రాని వ్యవస్థలు ఇక్కడుంటాయి. చంద్రబోస్లాంటి బీసీ రచయితను పైకి ఎదగనివ్వని వ్యవస్థలుం టాయి. ఇంతకుముందు హనుమంతరావు మాట్లా డేటప్పుడు.. ఎవరైనా రిటైర్ అయ్యాక మాట్లాడు తున్నారని. ఉద్యోగంలో ఉండగా ఎందుకు మాట్లాడరని అన్నారు. అలా మాట్లాడాలంటే అధి కారం మన చేతుల్లో లేదు.

ఐఏఎస్, ఐపీఎస్ అధి కారులు మాట్లాడాలంటే వారిపైన ఉండే అధికా రులు మాట్లాడనివ్వరు" అని తెలిపారు. పుస్తక రచయిత, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు మాట్లాడుతూ, బీసీల ఉద్యమానికి ఒక సైద్ధాంతిక పునాది నిర్మించి, ఇది దేనికోసం నడుస్తోందన్న విషయంలో ఒక స్పష్టత ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ పుస్తకం రాశాను. బీసీలు రాబోయే కాలంలో ఉద్యమించి రాజ్యాధికారాన్ని సాధించుకోవాల్సి ఉంది. పుస్తకంలో ప్రత్యేకంగా ప్రస్తావించిన అంశం ఏమిటంటే, బీసీల పార్టీ వస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. ఇప్పుడున్న ఆధిపత్య కులాల పార్టీలేవీ బీసీలకు న్యాయం చేయవు, చేయలేవు" అని స్పష్టం చేశారు.

# బీసీల నోటికాడి ముద్దను చెడ గొట్టొద్దు

- **42శాతం రిజర్వేషన్లకు అందరూ సహకరించాలి.**
- **మద్దతిస్తూ పార్టీలు హైకోర్టులో ఆపిడవిట్లు ఇవ్వాలి.**
- **మంత్రి పొన్నం ప్రభాకర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, సామాజిక కోణంలో ఆలోచించి ఈ కోటా తీసుకువచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీ కోటాకు అసెంబ్లీలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, ఇప్పుడు అంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. లోకల్ బాడీ ఎన్నికల కోసం నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సెప్టెంబర్ 29న గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడిన ఆయన.. హైకోర్టు కూడా ఎన్నికల ప్రక్రియకు ఎక్కడా అడ్డు చెప్పలేదని అందుకు కోర్టుకు ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలు, పార్టీల సూచనల మేరకు ముందుకు వెళ్తు న్నామని అందువల్ల 42శాతం బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇస్తున్నట్లుగా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు హైకోర్టుకు అఫిడవిట్ల రూపంలో తమ అభిప్రాయాలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

**పార్టీలను నేరుగా కలుస్తాం..** పార్టీల ఫ్లోర్ లీడర్లు, పార్టీ అధ్యక్షులకు బీసీ మంత్రులు,పార్టీ నేతలు నేరుగా వెళ్లి కలుస్తామని మంత్రి తెలిపారు. ఇందులో రాజకీయ బేషజాలకు తావు లేదన్నారు. కోర్టులకు ఎవరైనా ఎప్పుడైనా వెళ్లవ చ్చని, కానీ బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక కోణానికి సంబంధించిన దని. దయచేసి బీసీల నోటికాడి ముద్దను చెడగొట్టవద్దని ప్రాధేయ పడు తున్నారన్నారు. రిజర్వేషన్ల సీలింగ్ అంశంపై కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో 80–90 శాతం రిజర్వే షన్లు అమలు అవుతున్నాయని గుర్తు చేశారు. ఈ రిజర్వేషన్ల కోసం తాము ఎన్నో పురిటినొప్పులు పడుతున్నామని బలహీన వర్గాల క్షేమం కోరే వారంతా ప్రభుత్వానికి మద్దతు తెలపాలని మంత్రి కోరారు. బీసీ కోటా అమలైతే రాజకీయంగా వివిధ వర్గాలకు లబ్ది చేకూకుతుందన్నారు. బిసి రేషన్ల వల్ల వర్గాలకు ఎవరికీ జరగదని పేర్కొన్నారు.

# హైదరాబాద్ నగరాన్ని ముంచెత్తిన మూసీ, వరద ఉధృతి..







హైదరాబాద్ నగరంలోని చాలా ప్రాంతాలను మూసీ ముంచెత్తింది. మూసీ నదిలో వరద ఉధృతి కొనసాగుతోంది. హిమాయత్ సాగర్, గండిపేట నుంచి నీటిని విడుదల చేస్తుండటంతో మూసీ నదిలో వరద ప్రవాహం తీవ్రరూపం దాల్చింది. మూసీ వరద నీరు ఎంజీబీఎస్‌ను ముంచెత్తింది. వరద ఉధృతితో ప్రయాణికులను తాళ్ల సాయంతో బయటకు తీసుకువచ్చారు. ఎంజీబీఎస్ నుంచి నడిచే బస్సులను ప్రత్యామ్నాయ రూట్లలో మళ్లించినట్లుగా ఆర్టీసీ ప్రకటించింది. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపు వెళ్లే సర్వీసులు జేబీఎస్ నుంచి నడుస్తున్నాయి. వరంగల్, హన్మకొండ వైపునకు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్లాయి. సూర్యాపేట, నల్లగొండ, విజయవాడ వైపునకు బస్సులు ఎల్బీనగర్, దిల్సుఖ్‌నగర్ నుంచి నడుస్తున్నాయి. మహబూబ్‌నగర్, కర్నూల్, బెంగళూరు వైపునకు వెళ్లే సర్వీసులు ఆరాంఘర్ నుంచి వెళ్ళాయి. సెప్టెంబర్ 27రాత్రి నుంచి వరదలు పోటెత్తడంతో హైదరాబాద్‌లోని బాపూఘాట్ నుంచి మూసారంబాగ్ వరకు మూసీ పరివాహక ప్రాంతంలో భయానక పరిస్థితి నెలకొంది.

చాదర్ ఘాట్, మూసారంబాగ్ ప్రాంతాల్లోని మూసానగర్, శంకర్ నగర్, దుర్గానగర్, వినాయకవీధి, అంబేద్కర్ నగర్ బస్తీలు నీటమునిగాయి. మూసీ నది ఒడ్డున ఇళ్లు చాలా వరకు నీటమునిగాయి. మూసీ నది ఒడ్డున ఇళ్లు చాలావరకు ఇంటి పైకప్పు వరకు మునిగిపోయాయి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలో కురిసిన వర్షాలకు గండిపేట 15 గేట్లు, హిమాయత్ సాగర్ 11 గేట్లు ఎత్తి వరదనీటిని కిందకు విడిచిపెడుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద



ప్రవాహం కొనసాగుతున్నందున మూసీ నదిలో వరదలు కొనసాగుతాయని అధికారులు, చెబుతున్నారు. సూర్యాపేట వద్ద ఉన్న మూసీ ప్రాజెక్టు నుంచి 9 గేట్లను ఎత్తి నీటిని విడిచిపెడుతున్నారు. మూసీ నది వరదలతో కేవలం హైదరాబాద్ నగరంలోనే కాకుండా యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లో ప్రభావం కనిపిస్తోంది.

# స్థానికం'లో ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్కే..

## మేము చేసిన అభివృద్ధి, సంక్షేమం వారికి తెలుసు

## డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఆదరిస్తారు, ఆశీ ర్వదిస్తారని డిప్యూటీ సీఎం భట్టివిక్ర మార్క మల్లు అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసని చెప్పారు. సెప్టెంబర్ 29న ఉదయం మధిర క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పెద్దలు పదేళ్ల లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థ లను విధ్వంసం చేస్తే తమ ప్రభుత్వం వాటిని ప్రణాళిక ప్రకారం సరి చేసు కుంటూ ముందుకు పోతున్నదని అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దా ల కోరికను నెరవేర్చిందని పేర్కొన్నా రు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలోసామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తు న్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని ఆరోపించారు. కాం గ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెర వేర్చిందని స్పష్టంచేశారు. రాష్ట్రవ్యా ప్తంగా మొద టి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి గాను రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వివరించా రు. స్వయం సహాయక సంఘాలకు ప్రతి ఏటా రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదేళలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నామని చెప్పుకొచ్చారు.

# అక్టోబర్ 8వ తేదీపైనే అందరి ఫోకస్ !

### బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టులో విచారణ

### న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా ?




స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ విషయంలో దాఖలైన పిటిషన్పై అక్టోబర్ 8న హైకోర్టు విచారించనున్నది. ఈ క్రమంలో కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నదనే ఉత్కంఠ అందరిలో నెలకొన్నది. పెంచిన రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా? లేక అభ్యంతరం చెపుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది. న్యాయస్థానం తీర్పు ఎలా ఉంటుందోనని అన్ని రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి. ఒకవేళ బీసీ రిజర్వేషన్ల పెంపు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్దమని హైకోర్టు అభిప్రాయపడితే.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఖరారు చేసేందుకు ప్రభుత్వం కొత్తగా జీవో ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే ప్రస్తుతం ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ను రద్దు చేసి, కొత్తగా షెడ్యూల్ ప్రకటించక తప్పదనే అధికార వర్గాల్లో జరుగుతున్నది.

**కోర్టు ఒప్పుకోవడం కష్టమే !** బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఈనెల 27న దాఖలైన హౌజ్ మోషన్పై హైకోర్టు విచారణ జరిపింది. ఆ సందర్భంగాకలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. రిజర్వేషన్ల పెంపు ఏ ప్రాతిపదికన ఇస్తారు? బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండగా జీవో ఎలా ఇస్తారు?' అని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. తదుపరి విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేసింది. కానీ స్టేట్ ఎలక్షన్ కమి షన్.. ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆధారంగా అక్టోబరు 9 నుంచి ఎన్నికలను నిర్వహించేందుకు షెడ్యూలు ప్రకటించింది. 8న జరిగే విచారణలో బీసీలకు 42% రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు తప్పకుండా అభ్యంతరం తెలుపుతుందనే చర్చ న్యాయ వర్గాల్లో జరుగుతున్నది. మొత్తం రిజర్వే షన్లు 50% లోపు ఉండాలని గుర్తుచేస్తున్నారు. విచారణలో ఆ జీవోను హైకోర్టు కొట్టివేసే చాన్స్ ఉందని వాదిస్తున్నారు.

**ప్లాన్ బీతో సర్కారు రెడీ** : పెంచిన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు అభ్యంతరం చెబితే వెంటనే ప్లాన్ బీని అమలు చేసేందుకు సర్కారు రెడీగా ఉంది. మొత్తం రిజర్వేషన్లు 50% లోపు కేటాయించి ఎన్నికలకు వెళ్లేందుకు కసరత్తు పూర్తి చేసింది. అందుకు కొంత సమయం తీసుకోవాలని భావి స్తున్నది. ఎందుకంటే కోర్టు తీర్పు ప్రకారం బీసీ రిజర్వేషన్లను కుదించేందుకు మళ్లీ కొత్తగా జీవో జారీ చేయాలి. ఆ జీవో ఆధారంగా స్థానిక సం స్థల రిజర్వేషన్లను ఖరారు చేయాలి. అందుకో సం కనీసం పక్షం రోజుల సమయం పడుతుం దని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ ప్రక్రి య పూర్తయిన తర్వాత ఎన్నికల సంఘం కొత్త గా షెడ్యూలు విడుదల చేయాల్సి ఉంటుంది.. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ హయాంలో జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 23%, ఎస్సీలకు 18%, ఎస్టీలకు 9% రిజర్వేషన్లు కల్పించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అంతే స్థాయిలో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుందా? లేక ఇతర వర్గాలకు తగ్గించి, బీసీలకు ఏమైనా పెంచుతుందా? అనే చర్చ జరుగుతున్నది.

# రీజినల్ రింగ్ రైలు గేమ్ చేంజర్

- **తెలంగాణకు కొత్త రవాణా సౌకర్యం**
- **ఐదేళ్లలో పూర్తికి రైల్వేశాఖ ప్రణాళికలు**
- **6వేల ఎకరాల భూమి అవసరమని అంచనా**
- **డ్రైపోర్టు, లాజిస్టిక్స్ పార్కులతో అనుసంధానం**
- **ప్రజారవాణాకు తొలగనున్న అడ్డంకులు**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మి స్తున్న రీజినల్ రింగ్ రోడ్డు(ట్రిపుల్ ఆర్) కు సమాంతరంగా నిర్మించబోయే రీజిన ల్ రింగ్ రైల్ ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ చేంజర్ గా మారనుంది. కొత్త రవాణా వి ప్లవంగా భావించే ఈ ప్రాజెక్టుతో తెలంగా ణ రూపురేఖలు మారిపోనున్నాయి. దేశం లో ఏ నగరంలోనూ లేని విధంగా ఈ రైల్వే ప్రాజెక్టు ఉండనుంది. ఫ్యూచర్ సిటీ, డ్రైపోర్ట్, హైస్పీడ్ రైలు ప్రాజెక్టులకు అను సంధానమయ్యే రింగ్ రైల్వే అనేక ప్ర యోజనాలు ఉన్నాయని రేవంత్ సర్కార్ కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించింది. ఈ ప్రతి ష్టాత్మక ప్రాజెక్టు పూర్తికి కనీసం నాలుగై దేళ్లు పడుతుందని రైల్వేశాఖ అంచనావేస్తు న్నది. అందుకే త్వరలో భూసేక రణ చేపట్టాలని సర్కారు నిర్ణయిం చింది. అందుకు అవసరమైన సుమారు ఆరు వేల ఎకరాల భూమిని సేకరించాలని భావి స్తున్నారు. 392 కి.మీ. దూ రం, 26 రైల్వేస్టేషన్లతో చే పట్టే ఈ రింగ్ రైలు ప్రాజె క్టుకు రూ. 12,070 కోట్లు ఖర్చవుతుందని. అంచనా వేస్తున్నారు. తె లంగాణ ప్రభుత్వం, దక్షి ణ మధ్య రైల్వే ఈ ప్రాజె క్టును ముందుకు తీసుకెళ్ల నున్నాయి. రాష్ట్ర ఆర్థికాభివృ ద్ధి, వాణిజ్య విస్తరణ, పట్టణ-గ్రామీణ అనుసంధానంతో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని భావిస్తున్నారు.

**వచ్చే ఏడాది పనులు..** జులై 2025లో ఆమోదం పొందిన రింగ్ రైలుకు సంబంధించి రైల్వే శాఖ డీపీఆర్ తయారీ దశలో ఉంది. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టు కోసంకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. డీపీఆర్ ఆమోదం పొందిన తర్వాత ఈ ఏడాది చివర, లేదా వచ్చే ఏ డాది ప్రారంభంలో పనులకు భూమి పూజ చేసే అవకాశం ఉందనిరైల్వేవర్గాలు తెలి పాయి. భారీగా ఖర్చయ్యే ప్రాజెక్టు కావునా కనీసం నాలుగైదు ఏళ్ల సమయం పడుతుందని సీనియర్ రైల్వే అధికారి ఒకరు తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 8జిల్లాల మీదుగా ఈ రింగ్ రైలు వెళ్లనుంది. హైద రాబాద్ నగరానికి వచ్చే ముఖ్య రైల్వే లైన్లతో అనుసంధానం కానుంది. కనీసం 6 రైల్ ఓవర్ బ్రిడ్జీలు నిర్మించే అవకాశం ఉంది. ఎయిర్పోర్ట్ నుంచి కనెక్టివిటీకి కూడా మార్గాలను అన్వేషిస్తున్నారు.. హైవేస్, రీజినల్ రింగ్ రోడ్డుతోనూ అనుసంధానం చేస్తూ ఈ రింగ్ రైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు.

**సరుకు రవాణా మరింత సులభం** : రింగ్ పరిధిలోని పట్టణాలు, గ్రామాలకు వేగవంతమైన రైల్వేలింక్ ఏర్పడి ప్రాంతీయ కనెక్టివిటీ పెరుగుదలకు అవకాశం లభిస్తుంది. నగరరవాణా భారం తగ్గి శివారు ప్రాంతాల నుంచి నేరుగా కనెక్టివిటీ పెరిగి ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుంది. పరిశ్రమలు, డ్రైపోర్టులతో కలిసి అంతరాష్ట్ర సరుకు రవాణా వేగవంతమ వుతుంది. రైల్వే స్టేషన్ల చుట్టూ లాజిస్టిక్స్ పార్కులు, ఇండస్ట్రియల్ జోన్లు రూపుదిద్దుకోవడంతో అభివృద్ధికి అవకాశం పెరుగుతుంది. నగర అంతర్గత మెట్రో, బస్సులతో కలిసి రూరల్-సబ్ అర్బన్ టు - సిటీ ప్రయాణం మరింత సులభతరంగా మారనుంది. రాబోయే ప్రాజెక్టుల (మీర్ ఖాన్ పేట్, రావిర్యాల తదితర ప్రాంతాలు) కు రైల్వే అనుసంధానం

ఏర్ప డుతుంది. రాష్ట్రం ప్రోత్సహిస్తున్న డ్రైపోర్టు, లాజిస్టిక్స్ పార్కులు రింగ్ రైలుతో అనుసం ధానమై సరుకు రవాణా మరింత సులువు అవుతుంది. రింగ్ రైలు రాకతో రింగ్ పరి ధిలోని పట్టణాలు, గ్రామాలు నూతన అభివృద్ధి కేంద్రాలుగా మారే అవకాశం ఉంది. చిన్న పట్టణాలు.. పరిశ్రమలు, వ్యాపార హబ్ లుగా ఎదిగే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంపై ఆధారపడే ఒత్తిడి తగ్గి మల్టీనోడల్ గ్రోత్ కు అవకాశం ఏర్ప డనుంది.

**అడ్డంకులు లేకుండా - ప్రజారవాణా** : డెడికేటెడ్ ఫ్రైయిట్ కారిడార్ లేకపోవడంతో ప్రస్తుతం దేశీయ రైల్వేలైన్లపై ప్రయా ణికుల రద్దీ, సరుకు రవాణా ఒత్తిడి ఎక్కువగా ఉంది. దీంతో నగరానికి వచ్చే రైళ్లను సికింద్రాబాద్, కాచిగూడ, హైద రాబాద్ వంటి ప్రధాన టెర్మినల్స్ కు చేరు కునేందుకు ముందుగా శివారు స్టేషన్లలో గంటల కొద్దీ ఆపివేస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు మహబూబ్ నగర్ నుంచి కాచిగూడ చేరుకునేందుకు సూపర్ ఫాస్ట్ రైళ్లకే ఒక్కోసారి ట్రాఫిక్ రద్దీ కారణంగా 2.30 గంటల నుంచి 3.30 గంటల వరకు సగటున 3గంటల మేర సమయం పడుతుంది. కేవలం 105 కి.మీ. దూరానికి ఇంత సమయం అంటే గంటకు రైళ్ల సగటు వేగం 35 కి.మీ.కు మించడం లేదు. రింగ్ రైలు ప్రారం భమైతే ప్రైవేట్ రవాణా ప్రధాన లైన్ల నుంచి వికేంద్రీకరిస్తారు. గూడ్స్ రైళ్లు నగరం లోపలికి రాకుండానే తమ గమ్యస్థా నాలకు వెళ్లేందుకు అవకాశం ఏర్పడుంది. దీంతో ప్రయాణికుల రైళ్లు సకాలంలో చేరుకునేందుకు వీల వుతుంది. దాంతో పాటు కొత్తగా నగర శివారులో ఏర్పడే రైల్వే స్టేషన్లు, ఇంటర్ ఛేంజ్ తో సమీప ప్రాంతాలకు ఇతర ప్రజా రవాణా వ్యవస్థల ద్వారా త్వరగా చేరు కోవచ్చు. నగరంలో రైళ్ల రద్దీ తగ్గి సమయానికి చేరుకునే అవకాశం ఉంటుంది.

# అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలి

- **మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు**
- **బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించిన ఘనత కాంగ్రెస్..**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జడ్పీటీ సీ ఎన్నికలు జరగనున్నాయని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పి లుపునిచ్చారు. సెప్టెంబర్ 29న కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా ఆయన పార్టీ పరిస్థితులపై సమీక్షిం చారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైందన్నారు. ఈ జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారని, అక్టోబ ర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుందని, కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామ ని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా అన్ని పథకాలు గ్రామాలకు చేరాయని వివరించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికీ తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్న ట్లు తెలిపారు. ఒకే గ్రామం నుంచి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమ శిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భారత్ నుంచి భూటాన్కు రైలు

- ఇరు దేశాల మధ్య తొలి రైల్వే సర్వీస్కు ఆమోదం
- రూ. 4,033 కోట్లతో రెండు క్రాస్ బోర్డర్ ప్రాజెక్టులు
- అసోం, పశ్చిమ బెంగాల్ నుంచి భూటాన్ లోని కీలక నగరాలకు లింక్
- వాణిజ్యం, పర్యాటకం, ప్రజల రాకపోకలు సులభతరం
- వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



భారత్ భూటాన్ మధ్య తొలి సారిగా రై ల్వే సర్వీస్ ప్రారంభం కానుంది. ఈ మేరకు ఇరు దేశాల మధ్య రైలు ప్రాజెక్టుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రెండు ప్రధాన క్రాస్–బోర్డర్ రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించినట్టు రైల్వే మంత్రి అశ్వీని వైష్ణవ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ లు తెలిపారు. దీనికి గాను రూ. 4,033 కోట్లు ఖర్చు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ రెండు రైళ్లు అసోంలోని కోక్రాఝర్ నుంచి భూటాన్ లోని గెలెపు నగరాన్ని, పశ్చిమ బెంగాల్ లోని బనార్హట్ నుంచి భూటాన్లోని సంత్సేను కలపనున్నాయి. ఈ ప్రాజెక్టుతో ఇరుదేశాల మధ్య రవాణా, దౌత్యంతో పాటు ఆర్థిక బంధాలు మరింతబలోపేతం కానున్నాయి. భూటాన్ కు అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్న భారత్తో రైలు కనెక్టివిటీ ఉండటం ఆ దేశ ఆర్థికాభివృద్ధితోపాటు అంతర్జాతీయ యాక్సెస్ను మెరుగు పరుస్తుందని అశ్వీనీ వైష్ణవ్ తెలిపారు. భూటాన్ ఎగుమతులు, దిగుమతులు ఎక్కువగా భారతీయ ఓడరే వుల ద్వారా జరుగుతాయన్నారు. కాబట్టి భూటాన్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడానికి, సజావుగా రైలు కనెక్టివిటీని కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని తెలిపారు.

**ఇరు దేశాల మధ్య తొలి సర్వీస్** : ఇది రెండు దేశాల మధ్య మొట్టమొదటి రైలు కనెక్టివిటీ కావడం గమనార్హం. ఈ ప్రాజెక్టులో రెండు భారీ వంతెనలు, 29 ప్రధాన వంతెనలు, 65 చిన్న వంతెనలు, ఒక ఫ్లైఓవర్, 39 రోడ్డు అండర్ బ్రిడ్జిలు ఉన్నాయి. ఇవి క్లిష్ట భౌగోళిక పరిస్థితు లలో రైలు ప్రయాణాన్ని సురక్షితం చేస్తాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, రాకపోకలు సులభతరమవుతాయి. ప్రజల రాక ఈ నిర్మాణానికి దాదాపు నాలుగేళ్లు పట్టొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ప్రాంతీయ వాణిజ్యం, కనెక్టివిటీకి ప్రోత్సాహాన్ని అందించే అవకాశం ఉంది. రెండు దేశాలమధ్య స్నేహాన్ని సైతం బలోపేతం చేయ నున్నాయి. గతేడాది ప్రధాని మోడీ భూటాన్ పర్యటన సందర్భంగా ఈ ప్రాజె క్టులకు సంబంధించిన అవగాహన ఒప్పందం కుదరగా తాజాగా అధికారి కంగా సంతకాలు జరిగాయి.

**రైల్వే నెట్వర్క్ విస్తరణ..** జాతీయ, వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన ఈ ప్రాజెక్టులకు ఎస్ఆర్పీ హోదా మంజూరు చేయబడింది. ఈ రైలు లింక్ సరిహద్దు కనెక్టివిటీని మెరుగు పరచడం ద్వారా జాతీయ భద్రతను బలోపేతం చేస్తుంది. ఇది ఈ ప్రాంతంలో సామాజిక–ఆర్థిక వృద్ధిని కూడా పెంచుతుందని అంచనా వేస్తున్నారు.

కాగా, భారత్ తన రైలు నెట్వర్క్ ను పొరుగు దేశాలకు నిరంతరం విస్తరిస్తోంది. దేశంలోని అగర్తల, అఖౌరా, బంగ్లాదేశ్ మధ్య రైల్వే లైన్ దాదాపు పూర్తైంది. అయితే దాని ప్రారంభోత్సవానికి ముందే, బంగ్లాదేశ్లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోగా అప్పటి నుంచి దాని పని నిలిచిపోయింది. అలాగే భారత్ మయన్మార్ మధ్య సైతం రైల్వే లైన్ నిర్మించాలని ప్రణాళిక లున్నాయి. దీనిని మిజోరం, మణిపూర్ ద్వారా చేపట్టాలని ప్రతిపా దనలున్నాయి.

# ఆర్ఎస్ఎస్ నూరేండ్ల పండుగ




1897 సంవత్సరానికి విక్టోరియా మహారాణి సింహాసనం అధిష్టించి 60 ఏండ్లు నిండాయి. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని.. బ్రిటిష్ వాళ్ళు తమ చెప్పుచేతల్లో ఉన్న బానిస దేశాలన్నీటిల్లో గొప్ప ఉత్సవాలు చేస్తున్నారు. అదే సంవత్సరం భారతదేశంలో తీవ్రమైన కరువు కాటకాలు తాండవిస్తున్నాయి. మధ్య భారతంలోనే 1,20,000 మంది ఆకలితో తమ ప్రాణాలు పోగొట్టుకున్నారు. కానీ, బ్రిటిష్ వారి అధికార దర్పం ప్రదర్శించడానికి ప్రయత్నం జరిగింది. అది సహించలేని దామోదర్ పూనా ప్లేగు నివారణాధికారి ర్యాండ్ను మరో సైనిక అధికారి హైరెస్టును కాల్చి చంపాడు. ఈ ఘటనను లోకమాన్య తిలక్.. కేసరి పత్రికలో చాలా విశ్లేషణతో రాశాడు. మహారాష్ట్ర ప్రాంతమంతా ఆ పత్రికను గురించి, అందులో భారత స్వాతంత్ర్య విశేషాలను గురించి అందరూ చర్చించుకునేవారు. అప్పుడు కేశవరావు బలిరాం హెడ్గేవార్ వయస్సు 8 ఏండ్లు. వాళ్ల పాఠశాలలో కూడా ఉత్సవాలు జరుగుతుంటే అందులో భాగంగా కేశవ చేతిలో కూడా లడ్డూ పెట్టారు. కానీ, అతని మనసు దేశానికి స్వాతంత్ర్యం లేకుండా చేసినవారిచ్చిన బహుమతులు తీసుకోవడానికి ఇష్టపడలేదు. ఆలాగే విక్టోరియా రాణి పేరు మీద పాడుతున్న గీతాలు అతనికి నచ్చలేదు. అక్కడ మొదలైన ఆయన ఆవేదన 1925 విజయదశమి రోజున ఒక కొత్త అడుగుకు నాంది పలికింది. అదే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘస్థాపన.నాగపూర్ లోని తన ఇంటిలో కేవలం 15 నా మందితో మొదలైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఈరోజు ప్రపంచంలోనే అతి పెద్ద ఎన్జీవోగా నిలబడగలిగింది. 1928లో మొదటి సారి నాగపూర్లో 99 మంది ప్రతిజ్ఞ తీసుకొని ఈ దేశాన్ని కాపాడడానికి ఒక ఋషుల్లా, త్యాగమూ ర్తులులా పని చేస్తామని డాక్టర్ జీ ముందు ప్రతిన పూనారు. డాక్టర్ జీ దేహత్యాగం చేసిన నాటికి 140 ప్రాంతాలకు సంఘం విస్తరించింది. ఈ వందేండ్లలో లక్షలాదిమంది కార్యకర్తలు 80 వే లకుపైగా శాఖలు 35కు పైగా అనుబంధ విభాగా లతో వందల మంది మేధావులను, నాయకులను తయారు చేయగలిగిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నిజాయితీ గల సంస్థగా పేరుపొంది 100 సంవ త్సరాల పుట్టినరోజు జరుపుకుంటోంది.

**మొదటి నుంచి వ్యతిరేకతే...** ఆర్ఎస్ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సమయం 1951లో రెండు అకడమిక్ బుక్స్ సంఘ సిద్ధాంతంపై వెలువడ్డాయి. జే.ఏ కరన్ అనే అమెరికన్ ఏరోజు భారతదేశం సందర్శించ లేదు. కానీ, రిలీజియస్ మిలిటెంట్ నేషనలిజం... ద కేస్ స్టడీ ఆఫ్ ఆర్ఎస్ఎస్ అంటూ ఒక పరిశో ధన చేశాడు. కేరళకు చెందిన ఆంథోనీ ఎలిజి మెంటం క్రైస్తవ ఫాదర్.. తన ఆసక్తితో ఫిలాసఫీ ఆన్ యాక్షన్ ఆఫ్ ఆర్ఎస్ఎస్ హిందూ స్వరాజ్ పేరుతో మరో పుస్తకం రాశారు. ఈ అమెరికన్ రాసిన పుస్తకం మొదలుకొని 1993 ఓరియంట్ లాంగ్ మెన్ ప్రచురించిన ఖాకీ షార్ట్ సాఫ్రాన్ ఫ్లాగ్స్ వరకు ఇంకా చెప్పాలంటే ఈరోజు వరకు ఎందరో సంఘాన్ని వ్యతిరేకిస్తూ ఉన్నారు. కానీ, ఆర్ఎస్ఎస్కు దేశభద్రత, దేశభక్తి ముఖ్యం. మత పరమైన ఏ ఆసక్తి లేదు. మతాలన్నీ వారి వారి వ్యక్తి గతానికి సంబంధించినవి. అయితే, మాతృభూమి రక్షణ ప్రథమ కర్తవ్యంగా ఈ దేశంలో నివసించే అన్ని మతాల వాళ్ల కర్తవ్యం అని భావిస్తుంది. ఆర్ఎస్ఎస్లో వ్యక్తిగత ఇష్టానికి తావులేదు. సమష్టి దేశం మాత్రమే ముఖ్యం.

**పూలబాట కాదు..** సంఘానికి వందేండ్లు వచ్చినా అదేమీ పూలబాట కాలేదు. ఎన్నోసార్లు సముద్ర కెరటంలా పడుతూ లేస్తూ ప్రయాణం సాగిస్తూ ఉన్నది. భారత స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పనిచేసిన మహాత్మా గాంధీ హత్య 1948 జనవరి 30న జరిగింది. ఆ తర్వాత ఆర్ఎస్ఎస్పై నీలి నీడలు కమ్ముకు న్నాయి. సంఘాన్ని దోషిగా చూపించడానికి కొందరు చాలా ప్రయత్నం చేశారు. నాథూరాం వినాయక్ గాడ్సే చేసిన ఈ హత్య మొత్తం హిందూ సమాజాన్ని ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ ను ఒక తీవ్రవాద దృష్టితో చూడడం చూపించడం ఆనాడు కొందరికి వరంగా మారింది. నిజానికి 1933లో గాడ్సే మరాఠీలో ప్రసిద్ధంగా నడిచే అగ్రానీ పత్రికలో ఆర్ఎస్ఎస్ను

విమర్శిస్తూ ఎన్నో వ్యాసాలు రాశారు. గాంధీ హత్య మొత్తం జాతికి విషాదకరమైన వార్త, మహాత్ముడి విషాదమరణానికి హిందూ ధర్మం ప్రకారం 13 రోజుల పాటు సంతాపం తెలియజేయాలని ఆదేశిస్తూ. 13 రోజులు అన్ని సంఘ కార్యకలాపాలు నిలిపి సంతాప దినాలను ప్రకటించాలని సంఘ విభా గాలన్నింటికీ గురూజీ ఆదేశాలిస్తూ టెలిగ్రాము లు కూడా పంపారు. ఇన్ని చేసినా గాంధీ హత్యను ఆర్ఎస్ఎస్పై తోసేందుకు విశ్వ ప్రయత్నం జరిగింది. దేశ విభజన సమయంలో కాశ్మీర్ విషయంలో ఆర్ఎస్ఎస్ కు స్పష్టత ఉంది. 1934 డిసెంబర్ 25వ తేదీ మహారాష్ట్రలోని వార్ధాలో జరుగుతున్న ఆర్ఎస్ఎస్ శిబిరాన్ని మహాత్మా గాంధీ సందర్శించి అస్పృశ్యతలేని ఒక అద్భుత సంఘటన చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

**సంఘానికి దేశం మద్దతు** : దేశం సంఘానికి మద్దతుగా నిలబడింది. అన్న విషయాన్ని నెహ్రూ ప్రభుత్వం గ్రహించింది. 12 జులై 1949 నాడు సంఘంపై నిషేధాన్ని ఎత్తివేస్తూ పటేల్.. గురూజీకి లేఖ రాశారు. గాంధీజీ హత్య కేసులో ఆర్ఎస్ఎస్ నిర్దోషి అంటూ సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిగా పనిచేసిన జేజే కపూర్ కమిషన్ దాదాపు 100 మందికి పైగా సాక్షులను విచారించి 1969లో నివేదిక ఇచ్చింది. పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన శరణార్థులు తీవ్ర మతహింసకు గురి అయ్యారు. అలాంటివాళ్లను కాపాడే బాధ్యత ఆర్ఎస్ఎస్ తన భుజస్కంధాలపై వేసుకున్నది. బాధితుల కోసం ఎన్నో సహాయ సంక్షేమ కార్యక్రమాలను ఆర్ఎస్ఎస్ నిర్వహించింది. ఇదే విషయాన్ని జనవరి 7, 1948 హిందూ పత్రికలో నాటి హోంమంత్రి సర్దార్ పటేల్ ప్రశంసించారు. సైద్ధాంతికంగా సంఘం చేసిన పోరాటాల్లో ఇది ప్రధానమైన విషయంగా చెప్పుకోవచ్చు. – దుర్గా ప్రసాద్ హైదరాబాద్

# అలంపూర్ ఆలయానికి పూర్వ వైభవం తెస్తాం మంత్రి కొండా సురేఖ

## రూ.401 కోట్లతో ఆలయాల అభివృద్ధి

## జోగులాంబ అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన కొండా సురేఖ



రూ.401 కోట్లతో మూడు దశల్లో అలంపూర్ జోగులాంబ, బాల బ్రహ్మే శ్వరస్వామి ఆలయాలను డెవలప్ చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 29న అలంపూర్ లోని జోగులాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను ఎండోమెంట్ ప్రిన్సి పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తో కలిసి దర్శిం చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతంపలికారు. అనంతరం ఆలయ పూజారులు అమ్మ వారి జ్ఞాపిక, వేద ఆశీర్వచనం అందించారు. జోగులాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామి శాంతి కల్యా జోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గద్వాల సంస్థానం వారసుడు కృష్ణ రాంభూపాల్ ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, టెంపుల్ ట్రస్టీగా ఆయన ఉంటారని తెలిపారు. జోగులాంబ ఆలయ కొత్త కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలంపూర్ ఆలయాల సముదాయాన్ని టూరిజం హబ్ గా మార్చేందుకు మొదటి విడతలో రూ.32 కోట్లతో సుందరీకరణ పనులు. రెండో విడతలో రూ.24 కోట్లతో ఆలయ పరిసరాల అభివృద్ధి, మూడవ విడతలో రూ.345 కోట్లతో ఆలయాల అభివృద్ధి కోసం డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఏపీలో ఉన్న ఆలయ భూములను టెంపుల్ డెవలప్మెంట్ కోసం ఎలా వినియోగిం చాలనే విషయంపై చర్చిస్తామని చెప్పారు.

# ఎవరూ తీసుకోని డబ్బు విలువ రూ.67 వేల కోట్లు

## వీటిని చెల్లించేందుకు ప్రయత్నిస్తున్న ఆర్ బీఐ

## ప్రజల్లో అవగాహన పెంచేందుకు అక్టోబర్-డిసెంబర్లో ప్రచార కార్యక్రమాలు




న్యూఢిల్లీ: బ్యాంకుల్లో ఉన్న సుమారు రూ.67 వేల కోట్లకు పైగా అనెక్లెయిమ్ డిపాజిట్లను అసలైన హక్కుదారులకు తిరిగి చెల్లించేందుకు బ్యాంకులు మరింత కృషి చేయాలని ఆర్బీఐ సూచించింది. పదేళ్లకు పైగా ఉపయోగించని సేవింగ్స్ అకౌంట్లు, కరెంట్ అకౌంట్లు, మెచ్యూర్ అయినా విత్డ్రా చేయని ఫిక్స్ డిపాజిట్లు, అలాగే వసూలు చేయని డి విడెండ్లు, వడ్డీ చెల్లింపులు, ఇన్సూరెన్స్ డబ్బులు వంటి వాటిని అన్ క్లెయిమ్ డిపాజిట్లుగా పిలుస్తున్నారు. ఈ అకౌంట్ల యజమానులను గుర్తించి, డబ్బు తిరిగి చె ల్లించేందుకు ఆర్బీఐ ఈ ఏడాది అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపట్టనుంది. స్థానిక భాషల్లో, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజల్లో అవగా హన పెంచే ప్రయత్నం జరుగుతుంది. బ్యాంకులు అన్ క్లెయిమ్ డిపాజిట్లను గుర్తించి వాటిని డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్ నెస్ ఫండ్ (డీఈఏ) కి బదిలీ చేస్తాయి. ఈ డీఈఏ ఫండ్ ఆర్బీఐ ఆధ్వర్యంలో ఉంటుంది. స్టేట్ లెవెల్ బ్యాంక్ కమిటీస్ (ఎస్ఎల్బీ సీ) ఈ డిపాజిట్ల డేటాను వయస్సు, ప్రొఫైల్ వారీగావిశ్లేషించి, ప్రత్యేకంగా గుర్తించి, స్థానిక స్థాయిలో పరిష్కరించే ప్రయత్నం చేస్తాయి. ఇక ప్రజలు తమకు సంబంధించిన అనెక్లెయిమ్డ్ డిపాజిట్లు ఏ బ్యాంకులో ఉన్నాయో తెలుసుకోవడానికి ఆర్బీఐ అనెక్లెయిమ్డ్ డిపాజిట్స్ గేట్వేటు యాక్సెస్ ఇన్ఫర్మేషన్ (యూ

డీజీఏఎం) అనే సెంట్రలైజ్డ్ ఆన్లైన్ ప్లాట్ ఫామ్ను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ పోర్టల్లో సుమారు 30 బ్యాంకులు భాగస్వామ్యం అయ్యాయి. ఇవి మొత్తం అన్ క్లెయిమ్డ్ డిపాజిట్ల విలువలో 90శాతం వరకు కవర్ చేస్తున్నాయి.

**ఇన్సూరెన్స్ రంగంలోనూ ఇదే విధంగా..** ఇన్సూరెన్స్ రంగంలో కూడా ఇదే విధానం ఉంది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ (ఐఆర్డీఏఐ) ప్రకారం, పది సంవత్సరాలుగా విత్అడ్రా చేయని ఇన్సూరెన్స్ డబ్బులు ప్రతి సంవత్సరం సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ ఫండ్ (ఎస్సీడబ్ల్యూఎఫ్)కి వడ్డీతో పాటు బదిలీ చేయాలి. అయితే, ఎస్సీడబ్ల్యూఎఫ్కు బదిలీ చేసిన తర్వాత కూడా, పాలసీహోల్డర్ లేదా క్లెయిమెంట్ 25 సంవత్సరాల వరకు తమ డబ్బును తిరిగి క్లెయిమ్ చేసుకోవచ్చు. ఈ ఎస్సీడబ్ల్యూఎఫ్ నిధిని సీనియర్ సిటిజెన్స్కు ఇచ్చే సంక్షేమ పథకాల కోసం ఉపయోగిస్తారు.

# భూమిని తిరిగి ఇచ్చేయండి

- ప్రజోపయోగాలకు ఇచ్చిన భూముల్లో మిగిలిన స్థలంపై హక్కు పూర్వ యజమానులదే
- గత తీర్పును వెనక్కి తీసుకుంటూ సుప్రీంకోర్టు తాజా నిర్ణయం
- హరియాణాలో భూముల సొంతదారులకు ఊరట

దిల్లీ: గ్రామ పంచాయతీల్లో ప్రజల ఉమ్మడి ప్రయోజనం కోసం సేకరించిన భూముల్లో విని యోగానంతరం మిగిలిన స్థలాలను, ఇతర అవ సరాలకు కేటాయించకుండా ఉన్నట్లయితే వాటిని భూ యజమానులకు తిరిగి పంపిణీ చేయా లంటూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. అటువంటి మిగులు స్థలాలపై హక్కులు పూర్వ యజమానులకే ఉంటాయని తేల్చిచెప్పింది. భూములు ఇచ్చిన నిష్పత్తిలో మిగులు స్థలాలను యజమానులకు తిరిగి పంపిణీ చేయాలని స్పష్టం చేసింది. సీజేఐ జస్టిస్ బి.ఆర్. గవాయ్. జస్టిస్ పి.కె. మిశ్ర, జస్టిస్ కె.వి. విశ్వనాథన్ల త్రిసభ్య ధర్మాసనం తీసుకున్న ఈ నిర్ణయంతో హరియాణాలోని భూ యజమానులకు ఉప శమనం కలగనుంది. 1948లో తీసుకొ చట్టం' చ్చిన 'ఈస్ట్ పంజాబ్ హోల్డింగ్స్ ప్రకారం... గ్రామం ఉమ్మడి ప్రయోజనా లైన రహదారులు, పాఠశాలల నిర్మాణం, పచ్చిక బీడులకు అవసర మైన భూములను గ్రామస్థులు విరాళంగా అందించాలి. అటువంటి భూములపై నిర్వహణా ధికారం పంచాయతీలకు దక్కుతుంది.

అయితే, గ్రామ ఉమ్మడి భూముల (క్రమబద్ధీకరణ) చట్టం-1961ని హరియాణా ప్రభుత్వం 1992లో సవరిం చగా భూ యజమానులు వ్యతిరేకించారు. పరి హారం చెల్లించకుండానే తమ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోందంటూ హైకో ర్టును ఆశ్రయించగా వారికి అనుకూలమైన తీర్పు వెలువడింది. దీనిపై హరియాణా ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లగా 2022లో సర్కా రుకు అనుకూలమైన నిర్ణయం వచ్చింది. అయితే, ఈ తీర్పును సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మా సనం ఇప్పుడు వెనక్కి తీసుకుంది. హైకోర్టు నిర్ణ యాన్ని సమర్థించింది.

# చెకొబౌన్సు కేసులపై ఆరు వారాల్లో నివేదిక

## రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం




దిల్లీ: చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి తీసు కున్న చర్యలేమిటో తెలిపే స్థాయీ నివేదికను ఆరు వారాల్లో సమర్పించాల్సిందిగా సుప్రీంకోర్టు అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వా లను మంగళవారం ఆదేశించింది. నెగోషియ బుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ - 1881లోని సెక్షన్ 138 పరిధిలోకి వచ్చే చెక్ బౌన్సు కేసులపై తనంత తానుగా విచారణ చేపడుతూ జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు వెలువరిం చింది. ఖాతాలో తగినంత మొత్తం లేని కారణంగా చెక్కును బ్యాంకు తిరస్కరించడం సెక్షన్ 138 పరిధిలోకి వస్తుంది. ఈ చెక్ బౌన్సు కేసుల సత్వర పరిష్కారం కోసం ఒక పైలట్ ప్రాజెక్టు చేపట్టి, దాని కింద విశ్రాంత న్యాయమూర్తుల నేతృత్వంలో ఐదు రాష్ట్రాల్లో 25 ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలంటూ 2022 మేలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశించిన విష యాన్ని సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోర్టు దృష్టికి తెచ్చారు. పైలట్ ప్రాజెక్టు అమల వుతోందా లేదా అనేది పరిశీలించాలని కోరారు. ఆయన ఈ వ్యవహారంలో కోర్టు సహాయకు నిగా వ్యవహరిస్తున్నారు. ఆరు వారాల అనం తరం విచారణ చేపడతామని న్యాయమూర్తులు ప్రకటించారు.

# కాళేశ్వరంపై ఘోష్ రిపోర్టును రద్దు చేయండి

- **హైకోర్టులో ఐఏఎస్ స్మితా సబర్వాల్ పిటిషన్**
- **కాళేశ్వరంతో నాకెలాంటి సంబంధం లేదు**
- **ప్రాజెక్ట్ నిర్మాణం.. పూర్తిగా ప్రభుత్వ నిర్ణయమే**
- **ప్రత్యేక కార్యదర్శి హోదాలో బ్యారేజీలను సందర్శించానని వెల్లడి**



హైదరాబాద్: కాళేశ్వరం అక్రమాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు అమలును నిలిపివేస్తూ రాష్ట్రానికి ఉత్తర్వులు ఇవ్వాలంటూ ఐఏఎస్ అధికారిణి, గతంలో సీఎంవోలో అదనపు కార్యదర్శిగా చేసిన స్మితా సబర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణ చేయ నున్నది. అప్పటికే ఒక రిటైర్డు అధికారికి వెసులుబా టు కల్పిస్తూ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. కాళే శ్వరంలో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి ఫైళ్ల కదలిక లో తాను కీలక పాత్ర పోషించినట్లుగా కమిషన్ రిపోర్టులో పేర్కొనడం అన్యాయమని పిటిషన్లో స్మితా సబర్వాల్ పేర్కొన్నారు. "కాళేశ్వరంతోనాకు ఎలాంటి సంబంధం లేదు. కమిషన్ నన్ను సాక్షిగా పిలిచింది. ఆరోపణలు చేసే ముందు కమిషన్ యాక్టోని 8బీ, 8సీ సెక్షన్ల కింద నోటీసు ఇవ్వలేదు. నా వాదన వినకుండా తుది నిర్ణయానికి వచ్చేయడం అన్యాయం. నాకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చిన సాక్షులను విచారించే అవకాశం కూడా కల్పించలే దు. కాళేశ్వరం నిర్మాణం.. పూర్తిగా ప్రభుత్వం తీసు కున్న నిర్ణయమే. నిర్మాణ పురోగతిని నేనే సమీక్షించి నట్లు కమిషన్ తేల్చడం సరికాదు. ప్రత్యేక కార్యదర్శి హోదాలో బ్యారేజీలను సందర్శించి నాటి సీఎంకు సమాచారం ఇచ్చాను. ఇది పరిపాలనాపరమైన అనుమతుల మంజూరు కిందికి రాదు. ఇందులో నా పాత్ర ఏమీ లేదు. కేబినెట్ ముందు ఫైళ్లు ఉంచలేదు కాబట్టి చర్యలు తీసుకోవాలని కమిషన్ నివేదికలో పేర్కొనడం చెల్లదు. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటే నా ప్రతిష్ఠకు భంగం వాటిల్లు తుంది. నివేదికను రద్దు చేయాలి"అని పిటిషన్లో స్మితా సబర్వాల్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు మళ్లీ అధికారంపై చర్చకు సిద్ధమా?

## కేటీఆర్‌కు మంత్రి జూపల్లి సవాల్

హైదరాబాద్, : కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తదో రాదోనని తానన్నట్లు అసత్య ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మీడియా సాక్షిగా బహిరంగ చర్చకు రావాలని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ చేశారు. 'ఆయన వ్యాఖ్యల్లో పస లేదు. అబద్ధాలు మాట్లాడుతున్నారు. ఆ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధమా..? నేను మీడియాతో వస్తా.. నేడు.. రేపు.. ఎల్లుండి.. ఎప్పుడు ఎక్కడికి రావాలో చెప్పండి' అని రవీంద్ర భారతిలో మీడియాతో చెప్పారు. 'నువ్వు చేసిన వ్యాఖ్యలు వాస్తవమని తేలితే నేను ఎమ్మెల్యే పదవికి, మంత్రి పదవికి రాజీనామా చేస్తా అని సవాల్ విసిరారు. నిజం మాట్లాడే ధైర్యం ఉంటే కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కొల్లాపూర్‌లో 7సార్లు పోటీ చేస్తే 6సార్లు విజయం సాధించిన తాను.. ఏనాడూ హామీలివ్వలేదని, అభివృద్ధి చేసుకుంటూ వెళ్తానని, ప్రజలు అవసరాలు తీర్చడమే తన విశ్వసనీయత అని పేర్కొన్నారు. తాను అబద్దాలు చెప్పనని, హామీలివ్వకుండా అభివృద్ధి చేసి చూపుతానన్న జూపల్లి.. కేటీఆర్ మాత్రం తప్పుడు హామీలు, అబద్దాలతో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని మండి పడ్డారు. వచ్చే పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేసేందుకు ప్రయత్నించిందన్నారు. కానీ, 2023లో రేవంత్ రెడ్డి విసిరిన పంజాకు బీఆర్ఎస్ ఓటమి పాలైందని, స్థానిక ఎన్నికల్లో మరోసారి రేవంత్ పంజా సత్తా ఏమిటో కేటీఆర్‌కు తెలిసొస్తుందని చెప్పారు.

# ధాన్యం కొనుగోళ్లకు పక్కా ప్లాన్

- 75 లక్షల టన్నుల ధాన్యం టార్గెట్.. 11.63 కోట్ల గన్నీ బ్యాగులు రెడీ
- మరో 7.12 కోట్ల గన్నీ బ్యాగులకు ఆర్డర్
- లారీల కొరత తీరేలా యాజమాన్యాలతో ముందస్తు ఒప్పందాలు
- గతంలో తలెత్తిన సమస్యల నేపథ్యంలో సివిల్ సప్లయ్స్ శాఖ ముందస్తు చర్యలు



హైదరాబాద్ :వానాకాలం సీజన్ లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం పక్కా ప్లాన్ తో సిద్ధమవుతోంది. గతంలో తలెత్తిన ఇబ్బందులు ఈసారి పునరావృతం కాకుండా ధాన్యం కొనుగోళ్లకు సివిల్ సప్లయ్స్ శాఖ ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళుతోంది. ఈసారి 75 లక్షల టన్నుల ధాన్యం సేకరణను టార్గెట్ గా పెట్టుకుని అక్టోబర్ మొదటి వారం నుంచి కొనుగోళ్లు ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. గన్నీ బ్యాగులను సిద్ధం చేయడంతో పాటు సెంటర్లలో ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు, డ్రైయర్లు, వెదర్ ఫోర్ కాస్ట్ వంటి ఆధునిక సౌకర్యాలతో రైతులకు సేవలు అం దించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ధాన్యం సేకరణకు కీలకమైన గన్నీ బ్యాగుల సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంది. ఈ వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు మొత్తం 18.75 కోట్ల గన్నీ బ్యాగులు అవ సరమవుతాయని అధికారులు గుర్తించారు. ఇప్పటికే 11.63 కోట్ల బ్యాగులను అధికారులు సిద్ధం చేశారు. మరో 7.12 కోట్ల బ్యాగులకు ఆర్డర్ ఇవ్వనున్నారు. ఈ గన్నీబ్యాగుల్లో 10.12 కోట్ల కొత్త గన్నీ బ్యాగులు అవసరమని గుర్తించగా, ఇందులో 7 కోట్లు గన్నీ బ్యాగుల సేకరణ పూర్తి చేశారు. మిగతా 3.12 కోట్ల గన్నీ బ్యాగులను త్వరలో సమకూర్చుకోనున్నారు. ఈ సీజన్లో లో పాత గన్నీ బ్యాగులు 8.63 కోట్లు ఉపయో గించనున్నారు.

సెంటర్లలో వడ్లు తడవకుండా సెంటర్లవారీగా వెదర్ ఫోర్కాస్ట్ అకాల వర్షాల నుంచి ధాన్యాన్ని కాపాడేందుకు సివిల్ సప్లయ్స్ శాఖ వర్షం అంచనా వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. కొనుగోలు సెంటర్లకు వచ్చిన వడ్లు తడవసెంటర్లవారీగా వెదర్ ఫోర్ కాస్ట్ ద్వారా హె చ్చరికలు ఇవ్వనున్నారు. ఉదయం 6 గంటల వరకు ఆ సెంటర్లో వర్షం వచ్చే అవకాశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమాచారం అందిస్తారు.

**రాష్ట్రవ్యాప్తంగా 8,332 కొనుగోలు సెంటర్లు..ఆధునిక సౌకర్యాలు** : వానాకాలం వడ్ల కొనుగోళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 8,332 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో 4,252 ప్రాథమిక సహకార సంఘాలు (ప్యాక్స్), 3522 ఐకేపీ సెంటర్లు, 558 ఇతర కేంద్రాలు ఉన్నాయి. ప్రతి సెంటర్ లో టార్పాలిన్లు, ఆటోమేటిక్ డ్రైయర్లు. క్లీసర్లు, గ్రెయిన్ కాలిపర్లు, తేమ మీటర్లు, ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలు, తాలు తొలగింపు యంత్రాలు వంటి ఆధునిక పరికరాలను అందుబా టులో

ఉంచుతున్నారు. అక్టోబర్ మొదటి వారం నుంచి నిజామాబాద్ జిల్లాలో ప్రారంభమై దశలవారీగా మిగతా జిల్లాల్లో కొనుగోళ్లు చేపడతారు. నిజామాబాద్ లో అత్యధికంగా 6.80 లక్షల టన్నులు, జగిత్యాలలో 5 లక్షల టన్నులు, నల్గొండలో 4.76 లక్షల టన్నులు.

**దేశంలోనే తొలిసారి ఆటోమేటిక్ ప్యాడీ డ్రయర్లు, క్లీనర్లు** : దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియలో ఆటోమేటిక్ ప్యాడీ డ్రైయర్లు, క్లీనర్లను సివిల్ సప్లయ్స్ శాఖ ప్రవేశపెట్టింది. డ్రైయర్లు ధాన్యంలో అధిక తేమ శాతాన్ని తగ్గించి నాణ్యతను మెరుగుపరుస్తాయి. ధాన్యంలో ఎలాంటి నష్టం జరుగకుండా నివారిస్తాయి. అలాగే, క్లీనర్లు వాక్యూమ్ సక్షన్ ద్వారా ధాన్యాన్ని శుభ్రపరిచి తేమను 2 శాతం వరకు తగ్గిస్తాయి. అంతేకాకుండా కూలీల అవసరాన్ని కూడా తగ్గిస్తాయి. ప్రస్తుతం 977 ప్యాడీ క్లీనర్లు సిద్ధంగా ఉండగా, మరో 2649 అదనంగా సమకూర్చుకోనున్నారు.

**వడ్ల అక్రమ రవాణా అరికట్టేందుకు.. సరిహద్దు జిల్లాల్లో 56 చెక్ పోస్టులు..** సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ వడ్ల రాకను అరికట్టేందుకు 17 జిల్లాల్లో 56 ఇంటర్ స్టేట్ చెకోపోస్టులను ఏర్పాటు చేశారు. చెకోపోస్టుల్లో సీసీ కెమెరాలతో సర్వేలెన్స్ ఏర్పాటు చేసి, ఆకస్మిక తనిఖీలు చేస్తూ కట్టదిట్టమైన చర్యలు తీసుకుంటున్నరు. అగ్రికల్చర్, మార్కెటింగ్, కోఆపరేటివ్, పోలీసు శాఖల సమన్వయంతో ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ధాన్యం సేకరణ టార్గెట్ గా పెట్టుకున్నారు.

**లారీల కొరత లేదు** : ఏటా ధాన్యం రవాణాలో లారీల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. లారీల కొరత సమ స్యల్ని దృష్టిలో ఉంచుకుని అలాంటి సమస్యలు రాకుండా జిల్లా రవాణా శాఖ అధికారులతో సమ న్వయం చేసి, లారీల యజమానులతో ముందస్తు ఒప్పందాలు చేసుకున్నారు. జిల్లా రవాణా శాఖలను రంగంలోకి దింపి, సమయానికి రవాణా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన మిల్లులకే కేటాయింపు బ్యాంక్ గ్యారంటీలు ఇచ్చిన మిల్లులకే ధాన్యం కేటాయింపులు చేస్తారు. రైతులు మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, సెంటర్ల వద్దనే ధాన్యం అప్పగించే విధంగా చర్యలు తీసుకున్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలోనే ట్రక్ షీట్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కొనుగోలు సెంటర్లలో వడ్లు అమ్ముకున్న తరువాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదు. ధాన్యం మి ల్లులకు తరలించే బాధ్యతతో పాటు మిల్లుల్లో ధాన్యం దింపడం వరకూ రైతులకు ఎలాంటి సంబంధం ఉండదు.

# చెక్‌బౌన్సు కేసులపై ఆరు వారాల్లో నివేదిక

## రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం




దిల్లీ: చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి తీసు కున్న చర్యలేమిటో తెలిపే స్థాయి నివేదికను ఆరు వారాల్లో సమర్పించాల్సిందిగా సుప్రీంకోర్టు అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వా లను మంగళవారం ఆదేశించింది. నెగోషియ బుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ – 1881లోని సెక్షన్ 138 పరిధిలోకి వచ్చే చెక్ బౌన్సు కేసులపై తనంత తానుగా విచారణ చేపడుతూ జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు వెలువరిం చింది. ఖాతాలో తగినంత మొత్తం లేని కారణంగా చెక్కును బ్యాంకు తిరస్కరించడం సెక్షన్ 138 పరిధిలోకి వస్తుంది. ఈ చెక్ బౌన్సు కేసుల సత్వర పరిష్కారం కోసం ఒక పైలట్ ప్రాజెక్టు చేపట్టి, దాని కింద విశ్రాంత న్యాయమూర్తుల నేతృత్వంలో ఐదు రాష్ట్రాల్లో 25 ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలంటూ 2022 మేలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశించిన విష యాన్ని సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోర్టు దృష్టికి తెచ్చారు. పైలట్ ప్రాజెక్టు అమల వుతోందా లేదా అనేది పరిశీలించాలని కోరారు. ఆయన ఈ వ్యవహారంలో కోర్టు సహాయకు నిగా వ్యవహరిస్తున్నారు. ఆరు వారాల అనం తరం విచారణ చేపడతామని న్యాయమూర్తులు ప్రకటించారు.

# మైక్రోసాఫ్ట్ నుంచి లిసాను పంపించెయ్

## ఆమె వల్ల దేశ భద్రతకు ముప్పు

## సత్యా నాదెళ్లకు అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ ఆర్డర్




న్యూయార్క్: ఐటీ దిగ్గజ కంపెనీ మైక్రోసాఫ్ట్ నుంచి కంపెనీ గ్లోబల్ అఫైర్స్ ప్రెసిడెంట్ లిసా మొనాకోను తొలగించాలని కంపెనీ సీఈవో సత్య నాదెళ్లకు అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. కంపెనీలో ఆమె ఉండటం దేశ భద్రతకు పెను ముప్పు అని తన సోషల్ మీడియా 'ట్రూత్'లో రాసుకొచ్చారు. "లిసా మొనాకో అవినీతిపరురాలు. దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఆమె పాల్గొంటున్నారు. అమెరికాకు వ్యతిరేకంగా జరిగిన డీప్ స్టేట్ కుట్రల్లో లిసాకు కూడా భాగస్వామ్యం ఉంది. అలాంటి వ్యక్తి.. అమెరికా ప్రభుత్వంతో సంబంధాలున్న మైక్రోసాఫ్ట్ కంపెనీలో పనిచేయడం క్షమించరానిది. ఆమె దేశంలోని సున్నిత రహస్యాలను కూడా శత్రువులకు చేరవేసే అవకాశం ఉంటుంది. వెంటనే మైక్రోసాఫ్ట్ నుంచి బయటికి పంపించాలని డిమాండ్ చేస్తున్న" అని ట్రంప్ పేర్కొన్నారు. గతంలో ఒబామా, జోబైడెన్ అమెరికా అధ్యక్షులుగా ఉన్నప్పుడు వారి వద్ద కీలక పదవులను లిసా మొనాకో నిర్వర్తించారు. ఒబామా హయాంలో జాతీయ భద్రతా సహాయకురాలిగా, బైడెన్ హయాంలో డిప్యూటీ అటార్నీ జనరల్ గా పని చేశారు. ఈ మధ్యే మైక్రోసాఫ్ట్ గ్లోబల్ అఫైర్స్ ప్రెసిడెంట్గా చేరారు. అమెరికాలో జరిగిన పలు అల్లర్ల వెనుక లిసా మొనాకో పాత్ర ఉందని ట్రంప్ మొదటి నుంచీ అనుమానిస్తున్నారు. అందులో భాగంగానే ఆమెను తొలగించాలంటూ తాజాగా డిమాండ్ చేశారు. కాగా, ట్రంప్ తీరు కక్షసాధింపు చర్యలని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఒబామా, బైడెన్ దగ్గర పనిచేసిన పలువురు సీనియర్ అధికారులను ఇప్పటికే ట్రంప్ తొలగించారు. ఇదే క్రమంలోలిసాను కూడా మైక్రోసాఫ్ట్ నుంచి వెళ్లగొట్టాలని చూస్తున్నార న్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఎస్టీల నుంచి లంబాడాలను తొలగించాల్సిందే

## ధర్మయుద్ధం సభలో ఆదివాసీ నేతల డిమాండ్.. సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తా: పొదెం

భద్రాచలం, : నిబంధనలకు విరుద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చిన లాంబాడీలను తొలగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదివాసీ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా గాంధేయ మార్గంలో 9 తెగల ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలని, తమ పోరాటానికి అన్ని పార్టీలూ సహకరించాల్సిన సమయం ఆసన్నమైందని భద్రాద్రి–కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో జరిగిన 'ధర్మయుద్ధం' సభలో పాల్గొన్న నేతలు చెప్పారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివాసీల ధర్మపోరాటానికి కాంగ్రెస్ పార్టీ సహకారం ఉంటుందన్నారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన సోయం బాపురావు.. 'సీతారాం నాయక్ గారూ.. మీరు సీఎం, ప్రధానిని భయపెట్టొచ్చు. కానీ సోయం బాపురావును భయపెట్టలేరు. ఆదివాసీల గురించి జాగ్రత్తగా మాట్లాడాలి.

ఖబడ్దార్' అని హెచ్చరించారు. ఛత్తీసగఢ్ ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్ల జారీ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిస్తామన్నారు. డిసెంబర్ 9న 6లక్షల మందితో హైదరాబాద్‌లో బహిరంగసభలో తమ సత్తా చాటుతామని చెప్పారు.

# బతుకమ్మకుంట ప్రారంభం

- **జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **రూ.7 కోట్లతో ఐదెకరాల విస్తీర్ణంలో పున:నిర్మాణం**
- **హైడ్రా చొరవతో బతుకమ్మకుంట సుందరంగా ముస్తాబు**
- **చెరువులో ప్రత్యేక పూజలు చేసిన సీఎం**
- **తొలి బతుకమ్మ వదిలిన మేయర్ విజయలక్ష్మి**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హైదరాబాద్లోని అంబర్పేట్ బతుకమ్మకుంటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అంబర్ పేట లో కబ్జాలకు గురైన బతుకమ్మ కుంటను స్వాధీనం చేసుకున్న హైడ్రా.. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. సెప్టెంబర్ 29న సాయంత్రం మంత్రులు, ప్రభుత్వ ఉద్యోగులు వేల మంది ఆడపడుచులు, కార్యకర్తల కోలాహలం నడుమ కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ ప్రజలకు అంకితం చేశారు. చెరువులో బతుక మ్మలు వదిలి ప్రత్యేక పూజలు చేశారు. ఒకప్పుడు ఆక్రమణ లతో సగమైన ఈ బతుకమ్మ కుంట హైడ్రా వచ్చాక తిరిగి పునరుజ్జీవనం పోసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.7 కోట్ల 40 లక్షల రూపాయలతో బతుకమ్మ కుంట సుందరీకరణ చేపట్టింది. 5 ఎకరాల 15 గుంటల స్థలంలో బతుకమ్మ కుంట పేరుతో వర్టికల్ గార్డెన్ చేశారు అధికారులు,చిన్న పిల్లలు ఆదేందుకు ఆటస్థలం, వృద్ధులు సేద తీరేందుకు వెంచీలు తదితరాలు ఏర్పాటు చేసింది. చుట్టూ మెట్లతో కాంక్రీట్ గోడ కట్టింది. ప్రస్తుత వర్షాలకు కుంటలో నిండుగా నీరు చేరి జలకళ సంతరించుకుంది.

మహిళలు ఇకపై ఏటా బతుకమ్మ వేడుకలను ఇక్కడే జరుపుకొనే అవకాశం ఉండటంతో.. ఇది సాంస్కృతిక కేంద్రంగా అవతరించనుంది. ఇన్ రెట్, బెట్ లెట్, దీంతోపాటు చుట్టూ వాక్ వే, వాక్ చుట్టూ చెట్లు నాటి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంటలో హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి మొదటి బతుకమ్మ వేశారు. ఈ కార్యక్ర మంలో బతుకమ్మ కుంట వెనుక అన్నీ తానై నిలిచిన హైడ్రా కమిషనర్ రంగనాథ్. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ హనుమంతరావు. విమలక్క, గంగవ్వ పాల్గొన్నారు.

# ఒకే ఒక్క వర్షం - అమరావతి జలమయం అని ఫేస్బుక్లో పోస్ట్ పెట్టిన ప్రభుత్వాధికారి సస్పెన్షన్ అసలేమిటీ వివాదం, ఎవరి వాదన ఏంటి..



తిరుపతి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఎస్. సుభాష్ చంద్రబోస్ను సస్పెండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతిపై తన వ్యక్తిగత ఫేస్బుక్ ఖాతాలో చేసిన పోస్టులు వివాదాస్పదం కావడమే దీనికి కారణం. ఇంతకీ ఆ పోస్టులు ఏంటి.. అమరావతి రాజధాని ప్రాంతంలో శాఖమూరు, నీరుకొండ, కృష్ణాయపాలెం వద్ద సీఆర్డీఏ రిజర్వాయర్లు నిర్మించనున్నారంటూ వచ్చిన ఒక వార్తను ట్యాగ్ చేస్తూ సుభాష్ చంద్రబోస్ ఫేస్ బుక్ లో స్పందించారు. అమరావతి కోసం మూడు రిజర్వాయర్లేంటి.. అమరావతినే ఒక రిజర్వాయర్గా కడితే పోతుంది కదా. ఏడాదికి మూడు పంటలు పండే నేల, రిజర్వాయర్ నీళ్లతో పుష్కలంగా ఉండదా? అంటూ ఆయన రాశారు. అంతేకాకుండా, "ఒకే ఒక్క వర్షం - అమరావతి జలమయం" అని క్యాప్షన్ పెట్టి వర్షపు నీటితో నిండిన ప్రాంతం ఫోటోను షేర్ చేశారు. దానికి "మన డ్రోన్ క్యాపిటల్, మన క్వాంటం వాలీ, వెనుకబడిన ప్రాంతాల నిధులతో నిర్మించిన నగరం, అతిపెద్ద రైల్వే స్టేషన్, అతిపెద్ద విమానాశ్రయం కట్టబోయే రాజధాని" అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ పోస్ట్ ను ఆధారంగా చేసుకుని కొన్ని వార్త పత్రికలు కథనాలు రాశాయి. దీంతో వాణిజ్య పన్నుల శాఖ సుభాష్ చంద్రబోస్కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆయన వివరణతో సంతృప్తి చెందని ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**మెమోలో ప్రభుత్వం ఏం చెప్పింది** : సుభాష్ వ్యాఖ్యలపై రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ ఎ.బాబు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతిలోని రీజనల్ జీఎస్టీ ఆడిట్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్గా పనిచేస్తున్న ఎస్.సుభాష్ తన ఫేస్ బుక్ అకౌంట్లో పోస్ట్ చేసిన కొన్ని వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అవమానించేలా, వ్యంగ్యంగా, కించపరిచేలా ఉన్నాయని కమిషనర్ బాబు తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 19-08-2025 తేదీన ఒక వార్త పదే పదే అదే విషం', ఒక దిన పత్రికలో 'శాడిస్ట్ సైకోలు' శీర్షికలతో కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంట్ మీద వచ్చిన వార్తలు దీనిని సూచిస్తున్నాయని తెలిపారు.

అయితే, సుభాష్ వ్యాఖ్యలు ఏపీసీఎస్(కాండక్ట్) రూల్స్ 1964 నియమాలను ఉల్లంఘించేలా ఉండడంతో వాటిపై ఆయనను వివరణ కోరగా, సమర్పించారని చెప్పారు. కానీ ఒక ప్రభుత్వ ఉద్యోగి అలా ప్రభుత్వ వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదు కాబట్టి సుభాష్పై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నామని, కొనసాగించడం వల్ల ఆయనపై ప్రతిపాదించిన విచారణకు ఆటంకం అవుతుందని, అందుకే తక్షణం సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశామంటూ స్టేట్ టాక్స్ చీఫ్ కమిషనర్ బాబు 23-09-2025న జారీ చేసిన ఆదేశాలలో పేర్కొన్నారు.

**సుభాష్ వివరణలో ఏముంది.** ప్రభుత్వ మెమోకు వివరణ ఇచ్చిన సుభాష్ మొదట తను ఒక అనాథనని, పేదవాడినైనా కష్టపడి చదువుకుని ఈ స్థాయికి వచ్చానని, తాను రచనలు చేస్తానని, సమస్యల గురించి పోస్టులు పెడుతుంటానని తన నేపథ్యాన్ని వివరించారు. ఫేస్ బుక్ లో తన వ్యాఖ్యల గురించి వివరన చెబుతూ, భారీ వర్షాలు వస్తే మునిగిపోయిన, ఇతర నగరాల మాదిరిగానే అమరావతి ప్రాంతం వర్షం నీటిలో మునిగిపోవడం గురించి దానిని ఒక వార్తగా రాశానే తప్ప దానికి ఎలాంటి అర్థాలూ లేవని చెప్పారు. అయితే కొన్ని దినపత్రికలు తన పోస్టును తమ రాజకీయ, గొడవలకు, ఉపయోగించుకున్నాయని సుభాష్ అన్నారు. సోషల్ మీడియాలో తనకు గౌరవం, ఆదరణ ఉండడంతో తన పోస్టునుఅవి తమ ప్రయోజనం కోసం వాడుకున్నాయని చెప్పారు. తనకు పంపిన మెమోలో ఉన్న ఆరోపణలను పరిశీలించానని, వార్తా పత్రికలు

తనకు ఆపాదించిన సోషల్ మీడియా పోస్టులను తప్పుగా చూపించడం లేదంటే అసందర్భంగా చెప్పాయని తెలిపారు. సర్, నేను ప్రభుత్వ విధానంపై ఎటువంటి వ్యాఖ్యలూ చేయలేదు. అది అవమానకరమైంది కాదు, అసభ్యకరమైన భాష లేదు, ప్రభుత్వ విధానాలను అవమానించేలా లేదు. అమరావతి మునిగిపోవడం హైదరాబాద్, చెన్నై, ముంబయిలాంటి ఇతర నగరాల మాదిరిగానే ఉంటుంది. అక్కడ అదే విషయాన్ని చెప్పడానికీ, విధానాలకూ ఎలాంటి సంబంధం లేదు. అమరావతి ప్రాంతం మునిగిపోవడాన్ని అన్ని వార్తాపత్రికలు, మీడియా చానళ్లు రిపోర్ట్ చేశాయి. నా సోషల్ మీడియా పోస్టును తప్పుగా చూపిన దినపత్రికలు కూడా అదే చెప్పాయి అని అన్నారు.

**ఇది నా వ్యక్తిగత అభిప్రాయం –సుభాష్** : సస్పెన్షన్ తర్వాత మీడియతో మాట్లాడిన సుభాష్ చంద్రబోస్.. తన ఫేస్బుక్ పోస్ట్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదని, ఒక పౌరుడిగా తన వ్యక్తిగత అభిప్రాయాన్ని మాత్రమే వ్యక్తం చేశానని చెప్పారు. నోటీసులో మీరు ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా మాట్లాడారు అని మాత్రమే రాశారు. వాస్తవమా కాదా, తప్పు మాట్లాడారా అనే అంశం లేదు. అమరావతిలో నీళ్ల చేరాయా లేదా అన్నది నా పాయింట్. అది వాస్తవమే. ఇతర రాజధానుల్లో కూడా వరదలు వస్తాయి. నేను ఎవరినీ దూషించలేదు. ఒక అభిప్రాయం మాత్రమే చెప్పాను, మీరు ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా మాట్లాడారు అనే కాజ్ మాత్రమే చూపిస్తున్నారు. దానికి నేను వివరణ ఇచ్చాను. వాళ్లు సంతృప్తి చెందలేదు. సస్పెండ్ చేశారు" అని ఆయన అన్నారు.

12 సంవత్సరాల క్రితమే అమరావతి రాజధాని అన్నారు. దానికి నేను వ్యతిరేకంగా మాట్లాడలేదు. మూడు రిజర్వాయర్లు కడతామని చెప్పారు. మూడు ఎందుకు, ఒకటే సరిపోతుంది కదా అని వ్యాఖ్యానించాను. దాన్ని తప్పు ఎలా అంటారు అని ప్రశ్నించారు. రాజకీయాలు గురించి నేను మాట్లాడలేదు. పాలసీలు మాట్లాడాను. అభిప్రాయాల గురించి మాట్లాడాను. అప్పటి గవర్నమెంటు గురించి మాట్లాడాను, ఇప్పటి గవర్నమెంట్ గురించి కూడా మాట్లాడాను. నేను ఎప్పుడూ కూడా ఉద్యోగులకు జీతాలు పెంచాలివంటి అంశాలపై ఇంతవరకు మాట్లాడలేదు. నేను ఎప్పుడు కూడా సామాన్యుల గురించి, సమాజంలో అట్టడుగు వర్గాల గురించి నా ఆలోచనలు పంచుకున్నానే తప్ప, రాజకీయాలు కూడా మాట్లాడలేదు, అని ఆయన అన్నారు.

**40 ఏళ్ల నాటి రూల్స్ – సోషల్ మీడియాపై స్పష్టత లేదు** : అధికారులు సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టాలనే దానిపై నిబంధనలేమీ లేవని ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిస్ గవర్నమెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ మీడియతో అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న సర్వీస్ రూల్స్ 40 ఏళ్లనాటివి. ఆ కాలంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా అనే పదమే లేదు. అందువల్ల అధికారులకు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే హక్కు ఉందా లేదా అనే విషయంలో స్పష్టత లేదు. ఈ ఘటనను దృష్టిలో పెట్టుకుని కొత్త రూల్స్ తీసుకురావాలి" అని ఆయన చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పులు కూడా 'రీజనబుల్ రిస్ట్రిక్షన్స్' మాత్రమే ఉండాలని చెబుతున్నాయి. కానీ అవేంటి అన్నది రూల్సో స్పష్టంగా లేదు. ఇప్పటికైనా రూల్స్ ప్రక్షాళన జరగాలి అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# 75 ఏళ్లు నిండటంతోనే కీలక బాధ్యతల నుంచి తప్పుకొన్నా

## సీపీఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ నారాయణ



వయసు 75 ఏళ్లు నిండటంతోనే జాతీయ కార్యదర్శి పదవి నుంచి తప్పుకొన్నట్లు నుంచి తప్పుకొన్నట్లు సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్గా నియమితులైన కె. నారాయణ తెలిపారు. ఆయన శనివారం 27 దిల్లీలోని పార్టీ కార్యాల యంలో విలేకర్లతో మాట్లాడారు. 15 ఏళ్లు నిండిన వారు కీలక పదవుల నుంచి రిలీవ్ కావాలని చండీగ డ్లో జరిగిన పార్టీ జాతీయ మహాసభల్లో నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి మాత్రం సడలింపునిచ్చారు. దాన్ని అనుసరించి ఆ పదవిలో డి. రాజా కొనసాగుతారు' అని వివరించారు. పార్టీలో అంతర్గత సమస్యలు ఉత్పన్నమైనప్పుడు వాటిని సక్ర మంగా పరిష్కరించేందుకు కంట్రోల్ కమిషన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# తమిళనాడులోని తొక్కిసలాట ఘటనలో 40కి చేరిన మృతులు



కరూర్ లో తమిళగ వెట్రి కళగం పార్టీ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఇందులో 9 మంది చిన్నారులు, 17 మంది మహిళలతో సహా 40 మంది మృతి చెందారు. చికిత్స నిమిత్తం 52 మందిని కరూర్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రికి తరలించారు. వారిలో 11 మంది ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది. తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు రూ. 1 లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు సీఎం స్టాలిన్ ప్రకటించారు.

ఈ ఘటనపై విచారణకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి అరుణా జగదీశన్ నేతృత్వంలో ఏకసభ్య కమిషను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**నలుగురి మృతదేహాలను ఇంకా గుర్తించలేదు..** కరూర్ లో విజయ్ సభలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారిలో నలుగురి వివరాలు తెలియాల్సి ఉంది. వీరిలో 28 మంది కరూర్ జిల్లాకు చెందినవారు కాగా, ఈరోడ్, తిరుప్పూర్, దిండిగల్ జిల్లాలకు చెందినవారు ఇద్దరు చొప్పున ఉన్నారు, మరొకరు సేలం జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగిలిన నలుగురిని గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం, మొత్తం 113 మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో కరూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో 52 మంది, కరూర్లోని ప్రైవేట్ ఆసుపత్రులలో 61 మంది ఉన్నారు. టీవీకే అధినేత విజయ్ సెప్టెంబర్ 27న కరూర్లోని వేలుసామిపురంలో ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశానికి భారీగా ప్రజలు తరలివచ్చారు. జనసందోహం ఎక్కువగా ఉండడంతో తొక్కిసలాట జరిగిందని చెబుతున్నారు. ఈ తొక్కిసలాటలో మహిళలు, పిల్లలు సహా చాలా మంది స్పృహ కోల్పోయి కింద పడిపోయారు. ఈ ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని, తమిళనాడు ముఖ్యమంత్రి తదితరులు సంతాపం తెలిపారు.

**అసలేం జరిగింది..** తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ సాయంత్రం 7 గంటలకు వేలుసామిపురంలో ప్రచారం చేస్తున్నారు. విజయ్ మాట్లాడుతున్న సమయంలోనే కొంతమంది స్పృహ తప్పి పడిపోయారు. ఆయన తన ప్రచారం ముగించుకుని వెళ్లిపోయిన తర్వాత, తొక్కిసలాటలో చాలామంది గాయపడి ఆసుపత్రి పాలయ్యారని వార్తలొచ్చాయి. తరువాత, సమావేశం జరిగిన ప్రదేశానికి అనేక అంబులెన్సులు వచ్చాయి. వాటిలో చాలా మందిని ఆసుపత్రులకు తరలించారు.

**విజయ్ ఏమన్నారంటే..** కరూర్ లో మరణించిన మన ప్రియమైన సోదరులు, సోదరీమణుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని కరూర్ సంఘటనపై టీవీకే అధినేత విజయ్ ఎక్స్లో పోస్ట్ చేశారు.

**తమిళనాడు ప్రభుత్వం ఏమంది..** ఈ సంఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి స్టాలిన్ సచివాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 27న కరూర్ టీవీకే ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో చాలామంది మరణించారని తెలిసి నేను చాలా బాధపడ్డాను, ఇంకా ఆ బాధలోనే ఉన్నా. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం అందరి హృదయాలను కలచివేసింది. పూడ్చలేని నష్టాన్ని ఎదుర్కొంటున్న కుటుంబాలకు నా ప్రగాఢ దుఃఖం, సానుభూతిని తెలియజేస్తున్నా. చికిత్స కోసం ఆసుపత్రులలో చేరిన వారందరికీ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించాను" అని ముఖ్యమంత్రి స్టాలిన్ ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రధాని మోదీ సంతాపం..** కరూర్ దుర్ఘటనపై ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేస్తూ ఎక్స్లో పోస్ట్ చేశారు. తమిళనాడులోని కరూర్లో జరిగిన రాజకీయ ర్యాలీలో జరిగిన దురదృష్టకర ఘటన తీవ్రంగా కలచివేసింది. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా

అని ప్రధాని మోదీ అందులో రాశారు. తమిళనాడు కరూర్ చోటు చేసుకున్న తొక్కిసలాటలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నా అని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఎక్స్‌లో పోస్టు చేశారు. తమిళనాడులోని కరూర్లో జరిగిన రాజకీయ ర్యాలీలో జరిగిన దురదృష్టకర ఘటన తీవ్రంగా కలచివేసింది. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని అన్నారు.

**సంతాపం తెలిపిన రాహుల్ గాంధీ** : టీపీకే నేత విజయ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తన సంతాపం తెలిపారు. తమిళనాడులోని కరూర్ జరిగిన ఒక రాజకీయ సమావేశంలో జరిగిన సంఘటన విషాదకరం. ఇందులో చాలామంది తమ విలువైన ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో రాశారు.

**బాధాకరమన్న రజనీకాంత్, కమల్ హాసన్** : కరూర్ ఘటన హృదయ విదారకం, బాధాకరమైనదని నటుడు రజనీకాంత్ అన్నారు. కరూర్లో అమాయకులు ప్రాణాలను కోల్పోయిన వార్త హృదయ విదారకమైనది, తీవ్ర బాధాకరమైంది.

మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ ఘటనపై నటుడు కమల్ హాసన్ స్పందించారు. నా హృదయం బాధతో నిండిపోయింది. కరూర్ నుంచి వస్తున్న వార్తలు దిగ్భ్రాంతికరమైనవి, బాధాకరమైనవి. నోట మాట రావడంలేదు అని రాశారు.

# పీఎండీడీకేవై పథకంలో రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు చోటు

- **నారాయణపేట, గద్వాల, జనగామ, నాగర్ కర్నూల్ జిల్లాలకు దక్కిన అవకాశం**
- **కేంద్ర నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల**



కేంద్రప్రభుత్వం ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకంలో తెలంగాణలోని నారాయణపేట, గద్వాల, జనగామ, నాగర్ కర్నూల్ జిల్లాలను చేర్చింది. ఈ నిర్ణయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిసి ఈ పథకంలో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. అనంతరం కొన్నిరోజులకే తెలంగాణలోని నాలుగు జిల్లాలకు కేంద్రం ఈ స్కీమ్ లో చోటు కల్పించింది. ఈ పథకం ఉత్పాదకత పెంపు, పంటల మార్పిడి, నీటిపారుదల, నిల్వ, ఉత్పత్తుల విలువ పెంచే ప్రాసెసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రంగంలో చారిత్రక మార్పులు తెస్తుందని మంత్రి తెలిపారు. ఎంపికైన నాలుగు జిల్లాలకు రూ. 960 కోట్ల వ్యయంతో ఆరేండ్ల పాటు ఈ పథకం అమలవుతుందని చెప్పారు. 36 కేంద్ర పథకాలతో సమన్వయం, రాష్ట్ర పథకాలతో అనుసంధానం, ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో తక్కువ ఉత్పాదకత జిల్లాల రైతులకు విస్తృత లాభాలు చేకూరుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షాధార వ్యవసాయం పై ఆధారపడిన జిల్లాలను ఈ పథకంలో చేర్చడంతో రైతుల సంక్షేమంతో పాటు ఆహార భద్రత, ఉపాధి అవకాశాలు పెంచేందుకు దోహదపడుతుందని మంత్రి వివరించారు. రాష్ట్ర పథకాలతో దీన్ని అను సంధానం చేస్తూ, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అగ్రికల్చర్ వర్సిటీల సహకారంతో పటిష్టమైన ప్రణాళికలు రూపొందిస్తామని మంత్రి వెల్లడించారు.

# రేవంత్ పులి కాదు.. గుంట నక్క : కే. టీ. ర్

- **రుణమాఫీ, గ్యారెంటీలపై ఎన్నో కథలు చెప్పాడు.**
- **రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వం**
- **బాకీ కార్డులతో ప్రభుత్వాన్ని నిలదీయాలి.**
- **అచ్చంపేట జనగర్జన సభలో కేటీఆర్ పిలుపు.**
- **సీఎం కోసమే 'ట్రిపుల్ ఆర్' మార్చారని ధ్వజం**



సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదని, నల్లమల గుంట నక్క అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు సెటైర్లు వేశారు. అచ్చంపేట నుంచి పారిపోయి కొడంగల్ వచ్చిందని అక్కడి ప్రులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఇంతవరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, ఆరు గ్యారెంటీలు ఇవ్వలేదని, కానీ ఎన్నికల ముందు ఎన్నో కథలు చెప్పారని విమర్శించారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచేందుకు కుట్రలు జరిగితే పల్లముల నక్క సీఎం రేముత్ నోరు విప్పుటే డని ప్రశ్నించారు. సెప్టెంబర్ 28న అచ్చంపేటలో బీఆర్ఎస్ ఏర్పా టుచేసిన జనగర్జన సభలో కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులు పంచిందని, అందుకే అచ్చంపేటలో కాంగ్రెస్ బాజీ వార్డు వందబోతున్నా మని తెలిపారు. ఈ కార్డులను కాంగ్రెస్ నేతల ముందు పెట్టి నిలదీయాలని సూచించారు.

**కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే..** కాంగ్రెస్, బీజేపీ దొందూదొందేనని, రాష్ట్రంలో జాయింట్ వెండర్ ప్రభుత్వం నడుస్తున్నరని కేటీంర్ విమర్శించారు. ఇద్దరూ కలిసి తెలంగాణను బొందపెట్టే యత్నం చేస్తున్నారని ఈడీ రెయిడ్స్ జరిగాయని ఏడాది అయినా మంచి, భక్త ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై నోరు విప్పడం బేదన్నారు. దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా మాట్లాడడం లేదు అని అన్నారు, ఆ రెండు పార్టీలను అచ్చంపేట లోనే బొంద పెట్టే టైం వచ్చింది అని అన్నారు.

**దోచుకుంటున్న రేవంత్ సోదరులు** సీఎం రేవంత్ రెడ్డి అన్నదమ్ములే రాష్ట్రాన్ని దోచుకుంటు న్నారని కేటీఆర్ ఆరోపించారు. యూరియా కోసం యుద్ధాలు చేసే దుస్థితి వచ్చిందన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇదిగే షన్ ద్వారా నాడు 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందిం. చామని, అచ్చంపేటకు 90 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చా మన్నారు. అచ్చంపేట ప్రాజెక్టుడు రూ. 1.350 కోట్లు కేటాయిస్తే టెండర్ పూర్తయినా పనులుచేపట్టడం లేదన్నారు. పాలమూరు ప్రాజెక్టును కనీసం 10 శాతం పూర్తి చేయకుండా వదిలేశావని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లాకు నవోదయ స్కూల్ ఇవ్వలేదన్నారు.

ఒక గుడికి పైసలు ఇవ్వలేదని, ఒక బడికి పైసలు ఇవ్వలేదన్నారు. సమావేశంలో మాజీ మం త్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మె ల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, జైపాల్ యాదవ్, అలె. వెంకటే శ్వర్ రెడ్డి, నేతలు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రజిని సాయి చంద్. మనోహర్, అబిలాష్ రావు పాల్గొన్నారు.

# వేరే గ్రూప్ రక్తం ఎక్కిస్తే ప్రాణాలకే ప్రమాదమా? పొరపాటున ఎక్కిస్తే ఏం చేయాలి...




రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు, ఆపరేషన్లు చేసే సమయంలో, లేదా రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారికి రక్తం అవసరమవుతుంది. అలాంటి సమయంలో బ్లడ్ బ్యాంకుల నుంచి లేదా అదే బ్లడ్ గ్రూప్ కలిగిన దాతల నుంచి రక్తం సేకరించి రోగులకు ఎక్కిస్తారు. అయితే, ఇటీవల వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో 34 ఏళ్ల మహిళ అనారోగ్య సమస్యతో చేరగా, అక్కడి వైద్య సిబ్బంది ఆమెకు O పాజిటివ్ రక్తానికి బదులుగా 'B' పాజిటివ్ రక్తం ఎక్కించారు. ఒక రోజు తర్వాత ఆ రోగికి వేరే గ్రూప్ రక్తం ఎక్కించామనే విషయాన్ని వైద్యులు గుర్తించారు. అప్పటికే రోగికి కడుపునొప్పి, విరేచనాలు వంటి ఆరోగ్య సమస్యలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ నిర్ధరించారు.

రక్తంతో ప్రాణాలు కాపాడినట్లే, అదే తప్పు గ్రూపు రక్తం ఎక్కిస్తే అది ప్రాణాల మీదకు కూడా తెస్తుందనడానికి ఈ వరంగల్ సంఘటన ఓ ఉదాహరణ. ఈ సంఘటనతో... అసలు ఒక రోగికి తప్పు గ్రూపు రక్తం ఎక్కిస్తే ఏమవుతుంది? రక్తం ఎక్కించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఒకవేళ తప్పు గ్రూపు రక్తం ఎక్కిస్తే వెంటనే ఏం చేయాలి? ఇలాంటి అంశాలపై చర్చ మొదలైంది.

**శరీరంలోకి వేరే గ్రూపు రక్తం వస్తే శత్రువులెక్క...** మనిషి శరీరంలో రక్తం నాలుగు ప్రధాన గ్రూపులుగా ఉంటుంది. A, B, AB, O. వీటికి పాజిటివ్, నెగటివ్ అనే ఉప వర్గాలు కలిపితే ఎనిమిది రకాల రక్త గ్రూపులు వస్తాయి. ప్రతి వ్యక్తి శరీరం ఒక బ్లడ్ గ్రూపును మాత్రమే కలిగి ఉంటుంది. వేరే బ్లడ్ గ్రూపు ఎక్కిస్తే, శరీరం దాన్ని శత్రువుగా భావించి ప్రతిస్పందిస్తుంది" అని డాక్టర్ లక్ష్మీ వివరించారు. సాధారణంగా ఉండే ఈ బ్లడ్ గ్రూపులతో పాటు ప్రపంచంలో కొన్ని అరుదైన బ్లడ్ గ్రూపులు కూడా ఉంటాయని ఆమె చెప్పారు.

**బ్లడ్ గ్రూప్ ఎలా నిర్ధరిస్తారు...** బ్లడ్ గ్రూప్ నిర్ధరించడానికి రెండు ముఖ్యమైన పరీక్షలు చేస్తారు. అందులో ఎర్ర రక్తకణాలపై ఉండే యాంటిజెన్లను నిర్ధరించే ఫార్వర్డ్ గ్రూపింగ్ పరీక్ష. అలాగే రక్తంలో ఉండే వేరు రక్త కణాలను గుర్తించే అంటే యాంటీబాడీలను గుర్తించే రివర్స్ గ్రూపింగ్ పరీక్ష. ప్రతి బ్లడ్ గ్రూప్కు ప్రత్యేకమైన యాంటిజెన్లు ఉంటాయి. A గ్రూప్ లో A యాంటిజెన్, B గ్రూప్ లో B యాంటిజెన్, AB గ్రూప్ లో A, B రెండు రకాల యాంటిజెన్లు ఉంటాయి. గ్రూప్లో ఏ రకమైన యాంటిజెన్లు ఉండవు. అందుకే O బ్లడ్ గ్రూపుని యూనివర్సల్ డోనర్ గ్రూప్ అంటారు. ఫార్వర్డ్ గ్రూపింగ్ పరీక్షలో రక్తంలో యాంటిజెన్లను గుర్తిస్తూ బ్లడ్ గ్రూప్ నిర్ధరిస్తారు. యాంటిజెన్ అంటే రక్తకణాల 'ఐడీ కార్డు'గా చెప్పవచ్చు" అని డాక్టర్ లక్ష్మీ మైథిలీ చెప్పారు. అలాగే రివర్స్ గ్రూపింగ్ పరీక్షలో రక్తంలో ఉండే యాంటీబాడీలను గుర్తిస్తారు. ఇవి శరీరంలో ఉండే ఇతర రక్త కణాలను గుర్తించి దాడి చేస్తాయి. అంటిజన్లు లాగే ప్రతి రక్త గ్రూప్కు ప్రత్యేకమైన యాంటీబాడీలు ఉంటాయి. A గ్రూప్ రక్తంలో B యాంటీబాడీ, B గ్రూప్ రక్తంలో A యాంటీబాడీ, AB గ్రూప్ రక్తంలో ఎటువంటి యాంటీబాడీలు ఉండవు. O గ్రూప్ రక్తంలో A, B రెండూ ఉంటాయి. రివర్స్ గ్రూపింగ్ పరీక్షలో ఈ యాంటీ బాడీలను చూసి బ్లడ్ గ్రూప్ను ధ్రువీకరిస్తారు. యాంటీబాడీలంటే "ఇది నా గ్రూప్ కాకపోతే నాశనం చేయాలి" అని అనుకునే శరీర రక్షణ దళం. ఈ రెండు పరీక్షల ఫలితాలు సరిపోతేనే బ్లడ్ గ్రూప్ కచ్చితంగా నిర్ధరిస్తారు అని డాక్టర్ లక్ష్మీ చెప్పారు. హెమటాలజిస్ట్ డాక్టర్ మూలం లక్ష్మీ మైథిలీ చెప్పిన వివరాల ప్రకారం, రక్తం తప్పుగా ఎక్కినప్పుడు శరీరంలో హీమోలిటిక్ రియాక్షన్ (ఎర్ర రక్త కణాలు పగిలిపోవడం) జరుగుతుంది. రక్తంలోని రెడ్ బ్లడ్ సెల్స్ ఒక్కసారిగా

పగిలిపోతాయి. దాంతో రోగికి జ్వరం, వణుకు, తీవ్రమైన కడుపునొప్పి, విరేచనాలు, ఛాతీ నొప్పి, ఊపిరి బిగుసుకుపోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. వెంటనే గుర్తించకపోతే, కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. అటువంటి పరిస్థితి ప్రాణాపాయం కలిగించవచ్చు.తప్పు గ్రూపు రక్తం ఎక్కితే, రోగిలోని రోగనిరోధక వ్యవస్థపై ఆ రక్తమే దాడి చేస్తుంది. దీన్నే 'అక్యూట్ హీమోలిటిక్ ట్రాన్స్ఫ్యూజన్ రియాక్షన్' అంటారు. ఇది చాలా ప్రమాదకరం. అనుమానం వచ్చిన వెంటనే మొదట ట్రాన్స్ఫ్యూజన్ (రక్తం ఎక్కించడం) ఆపాలి" అని డాక్టర్ లక్ష్మీ సూచించారు.ఆ తర్వాత రోగికి ద్రవాలు, మందులు ఇచ్చి కిడ్నీలను కాపాడే ప్రయత్నం చేయాలి. ఇన్ఫెక్షన్లు రాకుండా యాంటీబయాటిక్స్, అవసరమైతే ఐసీయూలో మానిటరింగ్ కూడా చేయాల్సి ఉంటుంది. రోగి రక్త నమూనా, బ్లడ్ బ్యాగ్ లేబుల్ని మళ్లీ చెక్ చేసి, తప్పు ఎక్కడ జరిగిందో కనుక్కోవాలి. ఆలస్యం చేస్తే ప్రాణాపాయం అవుతుందని ఆమె హెచ్చరించారు.

**ఇలాంటి తప్పులు ఎందుకు జరుగుతాయి..** ఒక యూనిట్ రక్తం రోగికి చేరే క్రమంలో మూడు, నాలుగు సార్లు క్రాస్ చెక్ చేస్తారు. బ్లడ్ బ్యాంకులో గ్రూపింగ్, క్రాస్ మ్యాచింగ్, లేబుల్స్ చెక్ చేయడం, మరోసారి బ్లడ్ గ్రూప్ వెరిఫికేషన్ తప్పనిసరిగా జరుగుతుంది. కానీ కొన్ని సందర్భాల్లో మానవ తప్పిదం, హడావిడి లేదా సిస్టమ్ ఫెయిల్యూర్ వల్ల తప్పు జరిగే అవకాశం ఉంది. అయితే చాలా అరుదు" అని డాక్టర్ లక్ష్మి చెప్పారు. పేషెంట్ ఐడెంటిఫికేషన్: రోగి పేరు, వయసు, వార్డు నంబర్ సరిగా చెక్ చేయాలి.తప్పు రక్త నమూనా: ఒకరి బ్లడ్ తీసుకుని, పొరపాటున మరొకరి పేరు పెట్టడం.తప్పు బ్లడ్ బ్యాగ్: బ్లడ్ బ్యాంక్ నుంచి తీసుకున్న బ్లడ్ బ్యాగ్ని సరిగా మ్యాచ్ చేయకపోవడం.క్రాస్ మ్యాచ్లో పొరపాటు: ల్యాబ్ లో మరోసారి పరీక్ష చేసినప్పుడు నిర్ధరణ పరీక్షలో తప్పు జరగడం.

**రక్తదానం గొప్పది, ప్రోటోకాల్ తప్పనిసరి..** రాజకీయ నాయకులు, సినిమా హీరోలు, తమ కుటుంబసభ్యుల పుట్టిన రోజులు లేదా ఇతర సందర్భాల్లో రక్తదానం చేస్తుండటం మనం చూస్తుంటాం. అక్కడ అనేక మంది స్వచ్ఛందంగా రక్తం ఇస్తారు. అయితే ప్రతి ఒక్కరి రక్తం రోగులక  అందించదగినది కాదని గుర్తించాలని  అన్నారు డాక్టర్ లక్ష్మీరక్తం సురక్షితమని నిర్ధరించడానికి ముందు హెమటాలజిస్టులు కొన్ని టెస్టులు చేస్తారు. హైఇన్ఫెక్షన్ ప్రాబబిలిటీ (హెచ్ఐపీ), హెపటైటిస్ B, C, మలేరియా, సిఫిలిస్ వంటి సంక్రమణ వ్యాధులేమైనా ఉన్నాయా, అలాగే బ్లడ్ గ్రూప్ సరిగా ఉందా పరీక్షిస్తారు. అవన్నీ క్లియర్ అయితే, ఆ రక్తం రోగికి ఎక్కించదగినదిగా గుర్తిస్తారు.రక్తదానం గొప్పది. కానీ, భద్రతా ప్రోటోకాల్ పాటించడం తప్పనిసరి" అని డాక్టర్ లక్ష్మీ  అన్నారు.

# పదేళ్లల్లో ఇవ్వని ఉద్యోగాలను ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చాం

## ఉనికి కోసమే కొందరి యాత్రలు: భట్టి



బోనకల్, : గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో నిరుద్యో గులకు ఉద్యోగాలివ్వకుండా ఇబ్బంది పెడితే, తాము అధికారం లోకి రాగానే గ్రూప్-1, 2 పరీక్షలను నిర్వహించి వేలాది మందికి ఇందిరమ్మ రాజ్యంలో ఉద్యోగాలిచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఒక్కో నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ దశల వారీగా అందరికీ ఇళ్లను ఇస్తున్నామన్నారు. ఆదివారం రాత్రి ఖమ్మం జిల్లా బోనకల్ మండలం జానకీపురం, నారాయణపురం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలను కుటుంబ సభ్యుల్లా భావిస్తూ అందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తున్నామన్నారు. రాజకీయ ఉనికి కోసమే కొందరు యాత్రలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కార్యక్రమాలున్నా మధిర నియోజకవర్గంలో రోజువారీ అభివృద్ధి పనుల గురించి సమీక్షిస్తుంటానన్నారు. రాజకీయాలు పక్కనబెట్టి అభివృద్ధి విషయంలో ప్రతిపక్ష పార్టీలు కలిసి రావాలని కోరారు.

# ఆర్టీసీ ఖాళీ జాగాల్లో కమర్షియల్ కాంప్లెక్సు

- ఆదాయం పెంచుకునే పనిలో యాజమాన్యం
- ఇప్పటికే నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీతో చర్చలు
- లీజు గడువుపై స్పష్టత వస్తే.. త్వరలో ఒప్పందం




సొంతగా ఆదాయం పెంచుకునేందుకు ఆర్టీసీ నిర్ణయించింది. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా సంస్థకు ఉన్న ఖాళీ స్థలాలను వాణిజ్యపరంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టింది. కేంద్ర ప్రభు త్వ అనుబంధ సంస్థ, నిర్మాణరంగంలో సేవలం దిస్తున్న నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీ (ఎన్బీ సీసీ)కి ఈ ఖాళీ స్థలాలను అప్పగించి అందులో కమర్షియల్ బిల్డింగ్ లను నిర్మించే ఆలోచనలో ఆర్టీసీ యాజమాన్యం ఉంది. ఈ స్థలాలను ఎన్బీ సీసీకి 49 ఏండ్ల పాటు లీజుకు ఇచ్చి కనీసం నెలకు రూ. 50 కోట్ల వరకైనా ఆదాయాన్ని సమకూర్చుకో వాలనే ఆలోచనలో ఆర్టీసీ యాజమాన్యం ఉంది. అయితే, 99 ఏళ్ల పాటు తమకు లీజుకు ఇవ్వాలనే ప్రతిపాదనలను ఎన్బీసీసీ.. ఆర్టీసీ ముందు పెట్టి నట్లు తెల్సింది. ఇటీవల ఈ సంస్థ ప్రతినిధులు హైదరాబాద్ కు వచ్చి ఆర్టీసీ యాజమాన్యంతో చర్చలు జరిపారు.

సిటీలోని మియాపూర్ బస్ బాడీ యూనిట్ స్థలాన్ని, ఉప్పల్ ఆర్టీసీ డిపోలోని ఖాళీ స్థలంతో పాటు బస్ భవన్ పక్కనున్న ఖాళీ జాగాను, కూకట్ పల్లి, రాజేంద్ర నగర్ లోని ఆర్టీసీ స్థలాలను కూడా ఈ ప్రతినిధులు పరిశీ లించినట్లు తెల్సింది. అయితే, మొదటి విడతలో మియాపూర్ బస్ బాడీ యూనిట్ కు చెందిన సుమారు 20 ఎకరాల స్థలంలో భారీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించేందుకు ఎన్బీసీసీ సంస్థ ఆసక్తి చూపినట్లు తెల్సింది. దీనిపై ప్రాథమికంగా ఆర్టీసీ యాజమాన్యంతో చర్చలు జరిపిన ఎన్బీసీసీ... త్వరలో ఒప్పందం చేసుకునే అవకాశం ఉన్నట్లు తెల్సింది. అయితే లీజు గడువుపై రెండు సంస్థల మధ్య స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ మియాపూర్ లోని బస్ బాడీ యూనిట్ స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎన్బీసీసీ సంస్థ ముందు కొస్తే.. ఇక్కడ ఉన్న బస్ బాడీ యూనిట్ ను ఉప్పల్ లో ఉన్న ఆర్టీసీ డిపోకు లేదంటే కరీంనగర్ ఆర్టీసీ వర్క్ షాప్కు తరలించే అవకాశం ఉంది. ప్రస్తు తం సిటీలో ఎలక్ట్రిక్ వాహనాలనే పూర్తి స్థాయిలో తిప్పాలనే ప్రయత్నాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం, ఇందులో భాగంగా మొదటి విడతలో కొన్ని బస్సులు ఇప్పటికే వినియోగంలోకి వచ్చాయి.

దీంతో రానున్న రోజుల్లో బస్ బాడీ యూనిట్ సిటీకి అవసరం ఉండకపోవచ్చు. అందుకే ఆర్టీసీ యాజ మాన్యం ఈ స్థలంలో భారీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఎన్బీసీసీకి ఇచ్చేందుకు సిద్ధమై నట్లు తెల్సింది. దీంతో ఆర్టీసీకి ఆర్థిక కష్టాలు తప్పే అవకాశం ఉంది.

# దేశంలోనే తొలి ఏఐ కాల్ అసిస్టెంట్.. త్వరలో ప్రారంభం




ఏదో ముఖ్యమైన పనిలో బిజీగా ఉన్న సమయంలో వచ్చే స్పామ్ కాల్స్ చిరాకు తెప్పిస్తుంటాయి. ఇకపై అలాంటి కాల్స్తోపాటు ఫోన్లోని కాంటాక్ట్ లిస్ట్లో లేని కాల్స్కు సమాధానం ఇచ్చేలా హైదరాబాద్కు చెందిన స్టార్టప్ 'ఈక్వల్ఐ' కొత్తగా ఇంటెలిజెంట్ కాల్ అసిస్టెంట్ను రూపొందించింది. ఇది ఆయా కాల్స్ను గుర్తించి ఎదుటి వ్యక్తితో వాస్తవికంగా మాట్లాడి బ్రీఫ్గా అందులోని సారాంశాన్ని సందేశం రూపంలో యూజర్ ముందుంచుతుంది. దీన్ని అక్టోబర్ 2న న్యూదిల్లీలో ప్రారంభించారు. భారతదేశంలో దాదాపు 100 కోట్ల స్మార్ట్ ఫోన్ వినియోగదారులు ఉన్నారు. 60% మంది భారతీయులు రోజుకు 3 కంటే ఎక్కువ స్పామ్ కాల్స్తో ఇబ్బంది పడుతున్నట్లు కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ఇప్పటికే డునాట్ డిస్టర్బ్ (DND) రిజిస్ట్రీలు, కాలర్ ఐడీ యాప్లు ఉన్నప్పటికీ స్పామ్ కాల్స్ పెరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో యూజర్లకు వీటి నుంచి ఉపశమనం కలిగించేలా ఈక్వల్ ఏఐ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా కొత్తగా ఏఐ అసిస్టెంట్ను ప్రారంభించారు.

**ట్రయల్ సక్సెస్..** సమయంలో 87% ఈక్వల్ ఏఐ టూల్ ట్రయల్స్ అంతరాయాలను సమర్థంగా నిర్వహించినట్లు కంపెనీ తెలిపింది. పార్సిల్ డెలివరీలను సమన్వయం చేసుకోవడంలో యూజర్లు గడిపే సమయాన్ని 73% తగ్గించినట్లు పేర్కొంది. 94% స్పామ్ కాల్స్ను గుర్తించి అందుకు అనుగుణంగా స్పందించినట్లు తెలిపింది. అయితే కాంటాక్ట్ లిస్ట్లో సేవ్ అయిన నంబర్ల నుంచి వచ్చే కాల్స్కు ఇది సమాధానం ఇవ్వదని గమనించాలి. డెలివరీ ఏజెంట్లతో మాట్లాడే క్రమంలో చిరునామాలు లేదా సూచనలు ఇస్తుంది. లైవ్ కాల్ ట్రాన్స్క్రిప్ట్ అందిస్తుంది.

యూజర్ ఎప్పుడైనా నేరుగా కాల్కు సమాధానం ఇవ్వొచ్చు. భారతీయ భాషలు, కాలర్ నమూనాలపై శిక్షణ పొందింది. ప్రాథమికంగా ఢిల్లీ ఎన్సీఆర్లో ఆండ్రాయిడ్ వినియోగదారులకు అక్టోబర్ 2, 2025 నుంచి ఈ సేవలు అందుబాటులో కి వచ్చాయి. 2025 నాలుగో త్రైమాసికం నాటికి ముంబై, బెంగళూరు, హైదరాబాద్లకు ఈ సర్వీసులు విస్తరిస్తాయని కంపెనీ వర్గాలు పేర్కొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



సిరిసిల్ల : కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితమే ఒక ప్రేరణగా ఉంటుందని, తెలంగాణ కోసం, రైతు హక్కు ల కోసం చేసిన పోరాటం ఈ తరానికి స్ఫూర్తిదాయకమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూ జీ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాని కి కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డిలతో కలిసి పూలమాల వేసి నివాళులు తెలిపారు. కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూపరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, గోనె ఎల్లప్ప, గోలి వెంకటరమణ, వనిత, సుర దేవరాజు, బొప్ప దేవయ్య పూలమాల వేసి నివాళులు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేసిన సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షుడు పర్శ హనుమండ్లు స్వీట్లు పంపిణీ చేశారు.

# స్థానిక సమరానికి బీజేపీ సిద్ధం

## ఢిల్లీలోనే కాదు.. గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం

## కాంగ్రెస్, బీఆర్ఎస్ ను గెలిపిస్తే ఊరు వల్లకాడే :కేంద్రమంత్రి బండి

స్థానిక ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధంగా దంగా ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం, కాషాయ జెండాను నమ్ముకున్న నా కార్యకర్తలను గెలి పించడం కోసం ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు.. గల్లీ ఎన్నికల్లోనూ కొట్లాడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఒక ప్రకటనలో పేర్కొంటూ స్థానిక సమరంలో ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోం దని, కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలపై కాషాయ జెండా ఎగరేసి తీరుతా మని స్పష్టం చేశారు. ఆసియా కప్, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లలో ఇండియా ఘన విజయం సాధించినట్లుగానే రేపు జరగబోయే కరీంన గర్ పల్లె లీగ్ (కేపీఎల్ లీగ్), సిరిసిల్ల పల్లె లీగ్ (ఎస్పీఎల్) స్థానిక పోటీల్లోనూ బీజేపీ అ భ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలను స్వాగతిస్తు న్నానని, గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాల నా వైఫల్యాలతో స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసలేవంటూ గ్రామ పంచాయతీలకు నిధులివ్వకుండా చేతులెత్తేసిందని ఆరోపిం చారు. దేశ చరిత్రలో 22 నెలలుగా పంచా యతీలకు



నయాపైసా విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని దుయ్యబట్టారు. ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకే టిక్కెట్లు ఇస్తామని, అభ్యర్థుల ఎంపిక కోసం ఇప్పటికే సర్వే టీంలు ఒక దఫా సర్వే పూర్తి చేశాయని తెలిపారు.

# సందేహాస్పదంగా న్యాయవ్యవస్థ స్వతంత్రత

## నియామకాల్లో పారదర్శకత అవసరం

## సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వ్యాఖ్యలు

హైదరాబాద్ : న్యాయ వ్యవస్థ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ వ్యవస్థలను మోదీ ప్రభుత్వం ప్రభావితం చేస్తోందని సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ విమర్శిం చారు. తద్వారా దేశ సంస్కృతి, ఆత్మను నాశనం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెలంగాణ స్టేట్ డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రశాంత్ భూషణ్ కీలకోపన్యాసం చేశారు. కొంతమంది న్యాయమూర్తులు పదవీ విరమణ చేసిన వెంటనే ప్రభుత్వ పదవులను పొందడం చూస్తుంటే న్యాయవ్యవస్థ స్వతంత్రతపైనే అనుమానాలు రేకెత్తుతున్నాయని వ్యాఖ్యానించారు. బిహార్‌లో జరిగిన ఓట్ల గల్లంతుకు సమాధానం ఇవ్వకుండా ప్రతిపక్షాలపై ఎన్నికల సంఘం ఎదురు దాడికి దిగడం ద్వారా బీజేపీకి బీ–టీమ్‌గా మారిందన్న విమర్శలను మూటగట్టుకుందని అన్నారు. కేంద్రం జారీ చేసిన ఆధార్, ఓటరు కార్డులను పరిగణలోకి తీసుకోకుండా ప్రజల దగ్గర లేని 11 రకాల పత్రాలు ఉంటేనే ఓటు హక్కు పొందడానికి అర్హులని అనడం హాస్యాస్పదమని అన్నారు.

ఈడీ, ఐటీ, సీబీఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగా బీజేపీ వాడుతోందని దుయ్యబట్టారు. స్వాతంత్ర్య సమరయోధుడు కందిమళ్ల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఈవీఎంలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టాలని ప్రశాంత్ భూషణ్‌ను కోరారు. శాంతి చర్చలకు సానుకూలమని ప్రకటించిన తర్వాత కూడా కొన్ని వందల మంది మావోయిస్టులను ఎన్‌కౌంటర్ పేరుతో చంపడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రాథమిక విచారణ చేయవచ్చా..?

పార్లమెంట్ ద్వారా వచ్చిన మూడు కొత్త చట్టాలు అమల్లోకివచ్చి జూలై 1, 2025 నాటికి సంవత్సరం దాటింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహితని తీసుకొనివచ్చారు. ప్రథమ సమాచార నివేదికకుసంబంధించి ప్రధానమైన మార్పులని ఈ చట్టం ద్వారా తీసుకొని వచ్చారు. దర్యాప్తుకి అవసరమైన ఎన్నోమార్పులని కూడా ఈ చట్టంలో పొందుపరిచారు. ఈ మార్పులతో బాటు ఎఫ్.ఐ.ఆర్ నమోదుగురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కొన్ని ప్రధానమైనమార్పులని తీసుకొని వచ్చారు. జీరో ఎఫ్.ఐ.ఆర్ గురించి, ఈ-ఎఫ్ఐఆర్ గురించి ఈ క్రొత్త నిబంధనలో మార్పులనితీసుకొనివచ్చారు. జీరో ఎఫ్.ఐ.ఆర్ అన్న భావన గతంలోకూడా ఉంది. అయితే ఇప్పుడు దాన్ని ప్రత్యేకంగా కొత్తనిబంధనలో పొందుపరిచారు.

నేరం జరిగిన ప్రాంతంతో (అధికార పరిధి) సంబంధంలేకుండా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయవచ్చు. జీరో ఎఫ్.ఐ.ఆర్ విడుదల చేసి సంబంధిత పోలీసు స్టేషన్‌కిసంబంధించి పత్రాలను పంపించాల్సి ఉంటుంది. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారి తిరిగి తన పోలీసుస్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్‌ని నమోదుచేసి దర్యాప్తు చేయాల్సిఉంటుంది. తన అధికార పరిధితో సంబంధం లేకుండా ముందుగా వచ్చిన కాగ్నిజబుల్ సమాచారాన్ని నమోదుచేయడం అనేది పోలీసు అధికారుల విధి. ఈ జీరోఎఫ్.ఐ.ఆర్ వల్ల కొన్ని ప్రాక్టికల్ ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇది బాధితులకి ఉపయోగ పడుతుందనడంలో ఎలాంటిసందేహం లేదు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో ఎఫ్.ఐ.ఆర్‌గురించి సెక్షన్ 154 లో చెప్పినారు. ఇప్పుడు బి.ఎన్.ఎస్.ఎస్‌లో సెక్షన్ 173లో చెప్పినారు. ఈ ఎఫ్.ఐ.ఆర్‌గురించి, ప్రాథమిక విచారణ గురించి ఈ నిబంధనలోచెప్పినప్పటికీ, ఇప్పుడు ప్రాథమిక విచారణ గురించి తెలుసుకుందాం.

**ప్రాథమిక విచారణ :** కాగ్నిజబుల్ నేర సమాచారం అందిన వెంటనే పోలీసుఅధికారి ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండా కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించాలి. ప్రాథమికంగా కాగ్నిజబుల్‌సమాచారం ఉందని పోలీసు అధికారి భావించినప్పుడు ఎఫ్.ఐ.ఆర్ తప్పనిసరని లలితకుమారి వర్సెస్ ఉత్తర్‌ప్రదేశ్‌కేసులో సుప్రీంకోర్టు నిర్ద్వందంగా చెప్పింది. కాగ్నిజబుల్ నేరంజరిగిందన్న విషయంలో సందేహం ఉన్నప్పుడు ప్రాథమికవిచారణ జరుపడానికి వీలున్న కేసులని సుప్రీంకోర్టుప్రత్యేకంగా చెప్పింది. ఆ నేరాలు -

- వైవాహిక వివాదాలు / కుటుంబ వివాదాలు
- వాణిజ్య నేరాలు
- వైద్యపరమైన నిర్లక్ష్యం కేసులు
- అవినీతి కేసులు
- క్రిమినల్ ప్రాసిక్యూషన్ ప్రారంభించడంలో అసాధారణమైనజాప్యం ఉన్నప్పుడు.
- పొరపాట్లు ఉన్న కేసులు.

ఇప్పుడు బి.ఎన్.ఎస్.ఎస్‌లో మార్పులు తీసుకొని వచ్చిప్రాథమిక విచారణ జరుపడానికి కొన్ని కేసుల్లో చట్టంవెసులుబాటు కల్పించింది. సెక్షన్ 175 (3) అనేదిబి.ఎన్.ఎస్.ఎస్.లో కొత్తగా ప్రవేశపెట్టబడిన నిబంధన. పోలీసు అధికారి ప్రాథమిక విచారణని నిర్వహించడానికి చట్టం చట్టబద్ధమైన గుర్తింపుని ఇచ్చింది. ఇది గతంలోసుప్రీంకోర్టు లలితాకుమారి కేసులో సుప్రీం కోర్టు రాజ్యాంగధర్మాసనం ఇచ్చిన తీర్పుతో ఈ నిబంధనని ఏవిధంగాసమన్వయం చేసుకోవచ్చోనన్న చర్చ న్యాయవర్గాలలో జరుగుతుంది. ఈ ప్రాథమిక విచారణ ఎఫ్.ఐ.ఆర్ నమోదుచేసిన తరువాత చేయాలా లేదా తర్వాత నిర్వహించాలా అన్నచర్చకి సమాధానాన్ని సుప్రీంకోర్టు ఇమ్రాన్ ప్రతాప్ గారి కేసులోఆసక్తికరమైన సమాధానాలను ఇచ్చింది.

**175 (3) ప్రకారం ...** సెక్షన్ 175 లోని నిబంధనలకు భంగం కలిగించకుండా మూడు సంవత్సరాలు లేదా అంతకు మించి ఏడుసంవత్సరాల కంటే తక్కువ కాలం శిక్ష విధించే అవకాశం ఉన్నకేసుల్లో ప్రాథమిక విచారణ చేయడానికి చట్టబద్ధమైనగుర్తింపును ఇచ్చింది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్‌పోలీసు స్థాయి అధికారి కానీ అంత కంటే పై అధికారి నుంచి ముందస్తు అనుమతితో ప్రాథమిక విచారణని జరుపవచ్చు. పధ్నాలుగురోజుల వ్యవధిలో ఈ ప్రాథమిక విచారణని పూర్తి చేయాల్సిఉంటుంది. అదేవిధంగా ప్రాథమిక కేసు ఉన్నప్పుడు దర్యాప్తుకొనసాగించ వచ్చు. ఈ ప్రాథమిక విచారణ ఉద్దేశంప్రాథమికంగా కేసు ఉందో లేదో నిర్ధారించడం కోసం చేయాల్సిఉంటుంది.

**సెక్షన్ 175 (3) బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ 173 (1)కి విరుద్ధంగాఉందా** ? సెక్షన్ 175 (3) లో ఉన్న వివరణని అదేవిధంగా స్వీకరిస్తే అదిసెక్షన్ 173(1)కి విర్ధుంగా ఉన్నట్టు అన్పిస్తుంది. అదేవిధంగాక్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 154 కి ఇది విరుద్ధంగాఉంది. లలితకుమారి కేసులో సుప్రీంకోర్టు చెప్పిన వివరణకికూడా ఇది విరుద్ధంగానే ఉంది. అయితే ఈ విషయంలో పార్లమెంట్ అధికారం ఎక్కువగా ఉంటుంది. కోర్టులు ఆమార్పులని కొట్టివేయనంత వరకు పార్లమెంట్ అధికారం ఎక్కువగా ఉంటుంది.

ఈ నిబంధనలో మూడు సంవత్సరాల నుంచి ఏడుసంవత్సరాల వరకు శిక్ష విధించే అవకాశం ఉన్న కేసులగురించి మాత్రమే ప్రస్తావించి ప్రాథమిక విచారణ గురించిచెప్పారు. మూడు సంవత్సరాల కన్నా తక్కువ శిక్ష

విధించేకేసుల విషయం గురించి చట్టంలోని ఈ నిబంధన సైలెంట్‌గాఉంది. అంటే ఆ కేసులలో ప్రాథమిక విచారణ అవసరంలేదా? కేసుని నమోదు చేయాల్సి ఉంటుందా? ఈవైరుధ్యానికి కోర్టులు భాష్యం భవిష్యత్తులో చెప్పవచ్చు.

సెక్షన్ 173 (3) లోని పదాలని అదేవిధంగా తీసుకుంటే ఇదిచట్టపరమైన సమస్యలకు దారితీస్తుంది. ఎందుకంటే దీనిఅర్థం సెక్షన్ 173 (1) లో ఉన్న నిబంధనకు విరుద్ధంగా ఉంది. అంతే కాదు లలితకుమారి కేసు వివరణకు విరుద్ధంగా ఉంది. ఈ రెండు నిబంధనలని అదేవిధంగా అర్థం చేసుకుంటే అవిపరస్పర వైరుధ్యంలో ఉన్నట్టు అన్పిస్తాయి. 173(1) ప్రకారంకాగ్నిజబుల్ నేర సమాచారం అందిన వెంటనే పోలీసుఅధికారి విధిగా ఎఫ్.ఐ.ఆర్‌ని విడుదల చేసి కేసుని దర్యాప్తుచేయాల్సి ఉంటుంది. 173 (3) ప్రకారం కాగ్నిజబుల్ నేరసమాచారం పోలీసు స్టేషన్ అధికారికి అందినప్పుడు అది 3 సంవత్సరాలకి పైబడి 7 సంవత్సరాల వరకి శిక్ష విధించేఅవకాశం ఉన్న కేసుల్లో అయితే ఆ పోలీసు అధికారి ప్రాథమికవిచారణని చేయవచ్చు. ఇందుకు పై అధికారుల ముందస్తు అనుమతి అవసరం. ఆ పోలీసు అధికారి డిఎస్పీ స్థాయి కానిఅంతకు మించి కానీ ఉండాలి. ఈ మేరకు 173 (3) అనేదిసెక్షన్ 173 (1)కి విరుద్ధంగా ఉన్నట్టు అన్పిస్తుంది. ఈ రెండిరటిమధ్య సఖ్యత ఉన్నట్టుగా అన్పించదు. అంతేకాదుసుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం లలితకుమారి కేసుకిపూర్తిగా విరుద్ధంగా ఉన్నట్టు అన్పిస్తుంది. ఆ తీర్పు ప్రకారం–పోలీసు అధికారికి అందిన సమాచారంలో కాగ్నిజబుల్ నేరసమాచారం వెల్లడికానప్పుడు మాత్రమే పోలీసు అధికారి దాన్ని నిర్ధారించు కోవడానికి ప్రాథమిక విచారణ చేపట్టవచ్చు. సెక్షన్ 173(3) లో అలాకాదు.

**సెక్షన్ 173 (3) ప్రకారం ...** ఈ నిబంధన ప్రకారం పోలీసు స్టేషన్ ఇంఛార్జి అధికారికిఅందిన సమాచారం కాగ్నిజబుల్ నేర సమాచారంఅయినప్పటికీ దానికి 3 సంవత్సరాల నుంచి 7 సంవత్సరాలవరకు శిక్ష విధించే అవకాశం ఉన్నప్పుడు ప్రాథమికవిచారణని జరుపవచ్చు. ఇది పూర్తిగా లలితకుమారికేసులోని భాష్యానికి విరుద్ధం. ఈ వైరుధ్యాల గురించిసుప్రీంకోర్టు ఏమి చెబుతుంది?

**ఇమ్రాన్ ప్రతాప్ గది కేసులో ...** ఇమ్రాన్ ప్రతాప్ గది కాంగ్రెస్ రాజ్య సభ సభ్యుడు. అతని పై 2024లో ఓ క్రిమినల్ కేసుని పోలీసులునమోదు చేశారు. ఓ సామూహిక వివాహ కార్యక్రమంలోనివీడియోని అతను తన ఇన్‌స్టాగ్రాంలో ప్రచురించారు. ఈవీడియో నేపథ్యంలో ఓ కవితని వినిపించారు. ఆ కవిత వివిధవర్గాలని రెచ్చగొట్టే విధంగా ఉందని, ప్రజల మధ్యశత్రుభావం, ద్వేషాన్ని పెంచే విధంగా ఆ కవిత ఉందని భారతీయ న్యాయ సంహితలోని వివిధ సెక్షన్ల క్రింద అతనిపైకేసుని నమోదు చేశారు. ఈ కేసుని కొట్టివేయాలని అతను గుజరాత్ హైకోర్టులో కేసుని నమోదు చేశారు. దర్యాప్తుప్రాథమిక దశలో ఉందని కోర్టు పేర్కొంటూ కేసుని కొట్టివేసింది. దీనికి వ్యతిరేకంగా ప్రతాప్ గది సుప్రీంకోర్టులో అప్పీలుదాఖలు చేశారు. భారత రాజ్యాంగం అభయం ఇచ్చినప్రాథమిక హక్కులని కాపాడాల్సిన బాధ్యత కోర్టుల మీదఉందని సుప్రీంకోర్టు పేర్కొంటూ అతనిపై ఉన్న కేసునికొట్టివేసింది. ఆ కవిత ప్రజల మధ్యన ద్వేషభావాన్ని కలిగించడం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడిరది. ఈకేసులోని ముఖ్య విషయం ప్రాథమిక విచారణ ఉందా.

సెక్షన్ 173 (3) వల్ల ప్రాథమిక విచారణకు సంబంధించిఏర్పడిన చట్టపరమైన సమస్యకు పరిష్కారాన్ని సుప్రీంకోర్టు ఈకేసులో ఇచ్చింది. 173 (3) అనేది సెక్షన్ 173 (1) కిమినహాయింపు అని సుప్రీంకోర్టు ఈ కేసులో ప్రకటించింది. 173 (3)లో పేర్కొన్న కేసులకి సంబంధించి పోలీసు అధికారిప్రాథమిక విచారణని చేపట్టవచ్చని స్పష్టం చేసింది. పోలీసుఅధికారికి అందిన సమాచారం కాగ్నిజబుల్ సమాచారంఅయినా పోలీసు అధికారి ప్రాథమిక విచారణని చేపట్టవచ్చనిసుప్రీంకోర్టు ఈ కేసులో స్పష్టం చేసింది. ఈవిధంగా సెక్షన్ 173 (3) కి అదేవిధంగా సెక్షన్ 173 (1) కిమధ్య ఉన్న వైరుధ్యాన్ని సుప్రీంకోర్టు పరిష్కరించింది. సెక్షన్154 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో ఉన్న విషయాన్ని ఈ తీర్పుద్వారా ప్రక్కన పెట్టిందని చెప్పవచ్చు.

నేర సమాచారం రాగానే కేసు నమోదు చేయాలని క్రిమినల్‌ప్రొసీజర్ కోడ్ చెబుతుంది. 173 (3)లో పేర్కొన్న నేరాలకిసంబంధించి ప్రాథమిక విచారణ చేయడానికి ఈ సబ్ సెక్షన్‌వెసులుబాటు కల్పిస్తుందని కూడా సుప్రీంకోర్టు ఇమ్రాన్‌ప్రతాప్ గది కేసులో స్పష్టం చేసింది. ఇమ్రాన్ ప్రతాప్ గదికేసులో గుర్తించదగిన నేరమే జరగలేదని, అందుకనివిచారణే అవసరం లేదని కూడా కోర్టు స్పష్టం చేసింది.



(ఇమ్రాన్ ప్రతాప్ గది వర్సెస్ స్టేట్ ఆఫ్ గుజరాత్,
క్రిమినల్‌అప్పీల్ నెం. 1545/2025)

డా. మంగారి రాజేందర్,
పూర్వ డైరెక్టర్,
తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ.

# ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేయాలి : హరీష్ రావు

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసినట్లు ఆరోపిస్తూ, బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు సెప్టెంబర్ 29న సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో 'బాకీ కార్డు'ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "కాంగ్రెస్ ప్రజలపై ఎంత బాకీ పడిందో ప్రతి ఇంటికి తెలియజేసే విధంగా ఈ బాకీ కార్డులను ముద్రించి పంపిణీ చేయబోతున్నాం. గ్రామ శాఖల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఈ కార్డును అందజేయాలి." అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ, మహిళలకు ప్రతినెల రూ. 2,500 ఇవ్వాలని చెప్పినా ఒక్క రూపాయి ఇవ్వలేదని, రైతులకు రైతుబంధు కింద పూర్తి మొత్తాన్ని ఇవ్వలేదని విమర్శించారు. ప్రతి రైతుకు కనీసం రూ. 75,000, ప్రతి ఇంటికి ఉ న్న మహిళలకు రూ. 44,000 మహాలక్ష్మి పథకం కింద బాకీగా ఉందని చెప్పారు. విద్యార్థులకు భరోసా కార్డు, నిరుద్యోగులకు భృతి వంటి హామీలు ఖాళీ మాటలుగానే మిగిలిపోయాయని ఆరోపించారు.



అదే సమయంలో కేసీఆర్ పాలనలో అమలైనపథకాలు మరియు నిష్పత్తి విషయాలను గుర్తు చేస్తూ, ఉచిత బ్రేక్ఫాస్ట్ పథకం, పెన్షన్ పెంపు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి కార్యక్రమాలు ప్రజల కోసం తీసుకువచ్చినవని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక అవన్నీ నిలిచిపోయాయని, విద్యార్థులు, రైతులు, మహిళలు తీవ్రంగా నష్టపోయారన్నారు. కేసీఆర్ పాలనలో పండుగల సమయంలో నిరంతర సదుపాయం ఉండేదని, ఇప్పుడు మాత్రం ప్రజలు కరెంటు కోతలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

"గాంధీల పేరు చెప్పి ప్రజలను మభ్యపెట్టి, సంతకాలు పెట్టించి బాండ్ పేపర్లు పంచిన కాంగ్రెస్ నేతలు ఒక్క హామీ అయినా నెరవేర్చలేకపోయారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి, 700 రోజులు దాటినా ఒక్కటీ అమలు కాలేదు. అందుకే ఈ బాకీ కార్డు ద్వారా ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాం," అని హరీష్ రావు స్పష్టం చేశారు. ఈ బాకీ కార్డు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టి ఎదురుదెబ్బ అవుతుందని, ప్రజలు మళ్లీ మోసపోకుండా ఈ సారిగా చైతన్యంతో ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పర్యాటక సంస్థలో నిధుల దుర్వినియోగం

## ఇద్దరు అధికారుల సస్పెన్షన్

హైదరాబాద్, : పర్యాటక సంస్థలో భారీ ఎత్తున నిధుల దుర్వినియోగం జరుగుతున్నట్టు ఫిర్యాదులు అందడం తో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో సంస్థలో కొంతమంది అధికారులు, ఉద్యోగులు కుమ్మక్కై సుమారు మూడేళ్లుగా రూ. 5కోట్లకు పైగా నిధులను దారిమళ్లించినట్లు ఫిర్యాదులు వచ్చాయి. సంస్థలోని ఫైనాన్స్ విభాగంలో పనిచేస్తున్న అధికారుల సహకారంతో ఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగి తన వ్యక్తిగత ఖాతాకు సుమారు రూ. 1.25 కోట్లకు పైగా సంస్థ నిధులను మళ్లించినట్టు, ఇతర విభాగాల్లో కూడా పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగమైనట్లు అధికారుల ప్రాథమిక విచారణలో స్పష్టమైంది.

దీంతో ఆయా విభాగాల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులపై మరింత లోతుగా విచారణ జరపాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిసింది. నిధుల మళ్లింపు ఘటనకు బాధ్యులుగా ఫైనాన్స్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ స్థాయి అధికారులను సస్పెండ్ చేస్తూ సంస్థ ఎండీ క్రాంతి వల్లూరి ఆదేశాలు జారీ చేశారు. విచారణ అనంతరం మరికొంత మంది అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# డి.జి.పి.జితేందర్ కంటతడి

**ఉద్యోగరీత్యా కుటుంబానికి, బంధువులకు దూరంగా ఉన్నా వారు అర్థం చేసుకున్నారు అని అనుకుంటా ' తల్లిదండ్రులను కోల్పోయాను.**

**వీడ్కోలు సభలో డీజీపీ జితేందర్ భావోద్వేగం తెలంగాణ పోలీస్..**

**దేశంలోనే నెంబర్ వన్ కొన్ని సమస్యలను మానవతా కోణంలో పరిష్కరించాం రాష్ట్రంలో క్రైమ్ రేట్ తగ్గిందని స్పష్టం**




పోలీస్ శాఖలో 33 ఏళ్లు 33 రోజుల్లా గడిచి పోయాయని డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. రాష్ట్ర డీజీపీగా గడిచిన 15 నెలల్లో శాంతిభద్రతలను సమర్థంగా కా పాడినట్టు చెప్పారు. సిబ్బంది అందించిన సహకారంతో పోలీసింగ్లో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపగలిగా సని అన్నారు. పదవీ విరమణ సందర్భంగా తెలంగాణ పోలీస్ అకాడమీలో జితేందరు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంజాబ్లో పుట్టి పెరిగిన తాను పోలీస్ అధికారిగా తెలుగు ప్రజలకు సేవలు అందించే అదృష్టాన్ని పొందానని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణలో పని చెయ్యడం సంతృప్తిగా ఉందని చెప్పారు. 15 నెలలపాటు డీజీపీగా పని చేసినట్టు చెప్పారు. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**15 నెలల్లో ఎన్నో..** రాష్ట్రంలో గత 15 నెలల్లో లా అండ్ ఆర్డర్,సైబర్ క్రైమ్, నేరాలు అదుపులో ఉన్నాయని జితేందర్ చెప్పారు. నక్సలిజం, టెర్రరిజం నుంచి ప్రజలకు రక్షణ కల్పించామని చెప్పారు. వరదలను సమర్థంగా ఎదుర్కొ న్నామని తెలిపారు. గణేశ్ నిమజ్జనం, శ్రీరామ నవమి, బక్రీద్ వంటి పండగల ను చిన్నపాటి అవాంఛనీయ సంఘటన కూడా లేకుండా నిర్వహించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ కేవలం తెలంగాణ ప్రజల కోసమే కాకుండా ఇతర రాష్ట్రాల కోసం కూడా పని చేసిందని వెల్లడించారు. అందుకు సాక్ష్యం బెట్టింగ్ యాప్స్ నిర్వాహ కులు, సైబర్ నేరగాళ్లు, ఆర్థిక నేరగాళ్లను అరెస్ట్ చెయ్యడమే అని చెప్పారు. తెలంగాణ పోలీస్ మీద నమ్మకం ఉంది. శాంతి భద్రతలు కాపాడడంలో ఎప్పుడు ముందుంటారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ నెంబర్ వన్ స్థానంలో ఉంది' అని చెప్పారు. నేరాల నియంత్రణకు టెక్నాలజీ ఎంతగానో ఉప యోగప డుతుందన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్ ప్రస్తుత రోజుల్లో సవాలుగా మారాయని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని కేసులను పరిష్కరించడంలో తెలంగాణ పోలీసులు ముందున్నారని చెప్పారు. శివధర్

రెడ్డి డీజీపీ పదవికి అర్హుడు అని అన్నారు. ఆయనతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఆయనకు ఎన్నో ఏళ్లు పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో పని చేసిన అనుభవం ఉందని, శివధర్ రెడ్డి సేవలు తెలంగాణ ప్రజలకి ఎంతగానో ఉప యోగపడతాయని పేర్కొన్నారు...

**జితేందర్ భావోద్వేగం..** వీడ్కోలు సభలో మాట్లాడుతూ జితేందర్ భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబం గురించి మాట్లాడుతూ కంటతడి పెట్టారు. 'ఇటీవలేనా తల్లి చనిపోయారు. నన్ను అర్థం చేసుకుని నాకు సహకరించిన నా భార్య, పి ల్లలకు కృతజ్ఞతలు. తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయాను. ఉద్యోగ రీత్యా ఫ్యామిలీ, బం ధువులకు దూరంగా ఉండాల్సి వచ్చింది. అర్థం



చేసుకున్నారు అని అనుకుంటా' అంటూ తల్లిని గుర్తు తెచ్చుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

**జితేందర్ ఆదర్శం: శివధర్ రెడ్డి** తెలంగాణ నూతన డీజీపీ శివధర్ రెడ్డి మా ట్లాడుతూ, గత 15 నెలలుగా తెలంగాణ పోలీస్ శాఖకు సేవలు అందించిన జితేందర్ కు అభినందనలు తెలియజేశారు. ఇద్దరం కలిసి గుంటూరు జిల్లాలో కలిసి పని చేశామని గుర్తు చేశారు. జితేందర్ ఐడియాలజీ తనకు ఆదర్శనీయమన్నారు. ఆయన పాలనా దక్షత తమకు మార్గదర్శకం అవ్వాలని భావిస్తున్నట్లు తెలిపారు. డీజీపీగా ఉంటూ కీలక సేవలు అందించారని శివధర్ రెడ్డి వెల్లడించారు. అక్టోబర్ 1న తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

# జీవనశైలిపై ఆధారపడే మన ఆరోగ్యం




కరీంనగర్ : జీవనశైలిపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉందని, మంచి జీవనశైలి, పౌష్టికాహారంతోనే గుండె పదిలంగా ఉంటుందని పోలీసు కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆదివారం నగరంలోని మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో చేపట్టిన 2కే వాక్థాన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే గుండె జబ్బుల బారిన పడడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ను సాధారణ స్థాయిలో ఉంచుకుంటే గుండె జబ్బులు దూరమవుతాయన్నారు. సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ వాక్థాన్కు జనరల్ ఫిజీషియన్స్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్ సర్జన్స్, గైనకాలజిస్టు అసోసియేషన్లు, మాతా ల్యాబ్, పూర్ణిమ ఫెర్టిలిటీ, ఐసిస్, సిస్కో, ఎంజీఆర్ బ్లడ్బ్యాంకు, లాడిలిషియన్, ఆర్జీఏ సంస్థలు సహకారం అందించాయన్నారు. వైద్యులు అనీష్పబ్బ, వాసుదేవరెడ్డి, వినయ్కుమార్, విష్ణువర్ధన్రెడ్డి లోకేష్ బీరకాయల, తాహా, దిలీప్రెడ్డి, వేణుగోపాల్, నాగరాజు, రాజీవ్రెడ్డి, సత్యనారాయణ, పల్లవి, ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, హెచ్ఆర్ మేనేజర్ ఈశ్వర్, ఆపరేషన్స్ మేనేజర్ సాయిచరణ్ పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు షాకిచ్చిన ఆర్బీఐ.. కీలక నిర్ణయం




ఈ రోజు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరింగ్ పాలసీ కమిటి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో సామాన్య ప్రజల కోసం కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉంటాయని వార్తలు వచ్చాయి. కానీ అలాంటిమి జరగలేదు. దీంతో సామాన్య ప్రజలకు షాకిచ్చినట్లయ్యింది. ఈ సమావేశంలో ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది..ప్రజలకు పెద్ద షాక్ ఇస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) తన MPC సమావేశంలో వరుసగా రెండవసారి తన పాలసీ రేటును తగ్గించకూడదని నిర్ణయించింది. ఆరుగురు ఆర్బీఐ సభ్యులలో ఐదుగురు రెపో రేటును తగ్గించడానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ప్రస్తుతం ఆర్బీఐ రెపో రేటు 5.50 శాతంగా ఉంది. గతంలో ఆగస్టులో కూడా తన పాలసీ రేటును మార్చలేదు ఆర్బీఐ. రెపో రేటులో 0.25 శాతం తగ్గింపుతో అందరినీ ఆశ్చర్యపరుస్తుందని చాలా మంది ఆర్థికవేత్తలు ఊహించారు. అయితే, అది జరగలేదు.ద్రవ్యోల్బణం, సుంకాల కారణంగా వృద్ధి తగ్గే అవకాశం ఉండటంతో సహా అనేక కారణాలు RBI ఎదుర్కొంది. ఇది రెపో రేటు కోతకు దారితీసి ఉండవచ్చు. అయితే రెపో రేటును తగ్గించకూడదనే నిర్ణయం వ్యూహాత్మకమైనదని నిపుణులు అంటున్నారు. దీనికి ఒక కారణం ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రేటు కోత వల్ల ఎటువంటి వృద్ధి ప్రయోజనాలు కనిపించడం లేదు. ఆర్బీఐ గవర్నర్ ప్రసంగం డిసెంబర్‌లో రేటు కోతను సూచించింది. RBI MPC ఈ సంవత్సరం ఇప్పటికే రెపో రేటును 1% తగ్గించింది. ఫిబ్రవరి, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్ల తగ్గింపులు చేయగా, జూన్‌లో 50 బేసిస్ పాయింట్ల రేటు కోత జరిగింది.

**రెపో రేటు అంటే ఏమిటి ?** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దేశంలోని వాణిజ్య బ్యాంకులకు రుణాలను అందిస్తుంది. దానిని రెపో రేటు అంటారు. రెపో రేటు పెరిగినప్పుడు ఆర్బీఐ బ్యాంకులకు ఖరీదైన రుణాలను ఇస్తుంది. బ్యాంకులు రుణ భారాన్ని ఖాతాదారులపై మోపుతాయి. గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు పెరుగుతాయి. ద్రవ్యోల్బణ రుణాలను తగ్గించేందుకు ఆర్‌బిఐ మార్కెట్లో లిక్విడిటీని తగ్గిస్తుంది. ఇందుకోసం రెపో రేటును పెంచింది.

రివర్స్ రెపో రేటు : ఆర్బీఐ ఈ రకమైన రివర్స్ రెపో రేటు కింద వాణిజ్య బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటుంది. అంటే ఈ బ్యాంకులు ఆర్బీఐ వద్ద డబ్బును డిపాజిట్ చేస్తాయి. ఆర్‌బీఐ దానిపై వడ్డీ చెల్లిస్తుంది. గత కొద్ది రోజులుగా రివర్స్ రెపో రేటులో ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం ఈ రేటు 3.35 శాతంగా ఉంది.

# తెలంగాణపై కేంద్రం కక్ష కట్టింది

## పరిశ్రమలను ఇతర రాష్ట్రాలకు పంపుతోంది: దుద్దిళ్ల

హైదరాబాద్, : తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతినిచ్చే విషయంలో కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రాకుండా వివక్ష చూపుతోందని ఆరోపించారు. తెలంగాణ ఐటీ అసోసియేషన్ (టీటా) ఆధ్వర్యంలో హైటెక్ సిటీలో నిర్వహించిన 'పిచ్ టు ప్రెస్'లో ఆయన పాల్గొన్నారు. వినూత్న ఆవిష్కరణలతో ఆకట్టుకున్న స్టార్టప్ కంపెనీలకు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. " ఇటీవలే ఓ ప్రముఖ సెమీ కండక్టర్ల కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధమైంది. వారు కోరిన విధంగా భూముల కేటాయింపునకూ ప్రభుత్వం అనుమతించింది. ఇలా అన్ని అర్హతలున్న రాష్ట్రాన్ని విస్మరించి.. ఆ కంపెనీని బీజేపీ పాలిత ప్రాంతం అసోంలో పెట్టేలా కేంద్రం ప్రోత్సహించింది. ఇలాగే, మరో చిప్ కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధమైతే.. కేంద్రంలో బీజేపీకి మద్దతుగా ఉన్నందున ఏపీకీ ఆ ప్రాజెక్టు కేటాయించింది"అని అన్నారు.

# ఇక్కడ ఓన్లీ ఖాకీ బుక్.. అందులో అన్ని భారత చట్టాలు ఉంటాయి

- **వాటి ప్రకారమే పోలీసులు పనిచేస్తారు**
- **కొత్త డీజీపీ బత్తుల శివధర్ రెడ్డి వెల్లడి,**
- **గవర్నర్, సీఎంతో మర్యాదపూర్వక భేటీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం**

**సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డీజీపీ శివధర్ రెడ్డి**



హైదరాబాద్: తెలంగాలు పోలీసులకు పింక్ వెడ్ వైట్ .. ఇలా ఏ బుక్కు ఉండదు. ఉండేది ఒక్కటే కాకి బుక్ అందులో అన్ని భారత చట్టాలు, నిబంధనలు ఉంటాయి. వాటి ప్రకారమే పని చేస్తాం అని కొత్త డీజీపీ ఒత్తుల శివథర్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ఆరో డీజీపీగా ఆయన అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ , ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) మధ్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఖనంతరం డీజీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

**స్థానిక ఎన్నికలకే ఇప్పుడు ప్రాధాన్యం :**

ప్రస్తుతం స్థానిక సంస్థల స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియతంగా నిర్వహించడం ముందున్న బాధ్యత అని డీజీపీ శివర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరడానికి, తెలంగాణ అభివృద్ధికి అవసరమైన స్థాయిలో పని చేస్తా ప్రస్తుతం మా ముందు నిర్వహణ వీటిని పూర్తి శాంతియుత వారావరణంలో సజావుగా నిర్వహించడానికి కసరత్తుచేస్తున్నాం. ఇప్పటికే అన్ని స్థాయిల అదికారులు అందుకు సన్నద్ధమయ్యారు. త్వరలోనే బందోబస్తు భద్రత ఏర్పాట్లపై తుది నిర్ణయం తీసుకుంటాము, పోలీస్ విధుల్లో పెట్రోలింగ్ ప్రధమ భాగం అని అన్నారు.

**మావోయిస్టులు ఆయుధాలు వదలాలి నిర్ణయాలు**

మావోయిస్టులు ఉద్యమాన్ని వదిలి లొంగి పోవాలి అని డిజిపి తెలిపారు. మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ ఆగస్టు 15వ విడుదల చేసిన ప్రకటనలో అనేక విషయాలు స్పష్టంగా ఉన్నాయి. తాము యుద్ధం అవటానికి బయటకు రావడానికిసిద్ధంగా ఉన్నామని లందులో పేర్కొన్నారు.




ఇది ఆ పార్టీ సెంట్రల్ కమిటీ తీర్మానంగా భాదిస్తున్నాం. తమ సిద్ధాంతం విఫలమైందని వారికి తెలిసిందనేది మా ఉద్దేశం. మావోయిస్టులు ఆయుదాలు వదిలి జన జీవన స్రవంతిలోకి రావాలని కోరుతున్నాం. అలా లొంగిపోయిన వారికి పోలీసుల నుంచి ఎలాంటే. ఏలాంటి వేధింపులు ఉండవు. వారికి సహాయం అంది స్తాం ఇటీవల అనారోగ్య కారణాలతో లొంగిపోయిన సుజాతకుడు వైద్యం చేయించడంలో మా వంతు సహకారం అందిస్తున్నాం పేర్కొన్నారు.

